



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు






సంపుటి : 11 | సంచిక : 42 | పేజీలు : 8+8 | ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి | బుధవారం 16 అక్టోబర్ 2024


Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda


## రేవంత్ రెడ్డి ఊసరవెల్లిలా మారారు

- కానిస్టేబుళ్ల లీవ్ మాన్యువల్ ను మార్చారని హరీశ్ విమర్శ
- టీఏను 7 రోజులకు కుదించారని మండిపాటు
- పోలీస్ స్టేషన్ల నిర్వహణకు నిధులు విడుదల చేయడంలేదన్న హరీశ్



హైదరాబాద్ పెన్ పవర్:అధికారంలోకి వచ్చిన తర్వాత రేవంత్ రెడ్డి ఊసరవెల్లిలా మారారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పోలీస్ కానిస్టేబుళ్లకు జరుగుతున్న శ్రమ దోపిడీపై అసెంబ్లీలో రేవంత్ మాట్లాడారని... ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత మరోలా వ్యవహరిస్తున్నారని చెప్పారు.
తెలంగాణ స్పెషల్ పోలీస్ కానిస్టేబుళ్లకు 15 రోజులకు వివరాలు 2లో..



# దేశాభివృద్ధిలో తెలంగాణ కీలకం

## పార్టీలు వేరైనా దేశప్రగతే ముఖ్యం

- ఇక్కడి ప్రజలు కష్టపడి పని చేస్తారు
- దేశభద్రతలో వీఎల్ఎఫ్ ది ముఖ్యపాత్ర
- అత్యాధునిక పరికరాలతో రక్షణ రంగాన్ని బలోపేతం చేస్తం
- వీఎల్ఎఫ్ఏ ఎలాంటి ముప్పు కలుగదు స్థానికులకు ఉద్యోగావకాశాలు వస్తాయి
- దేశ రక్షణకు అందరం ఒక్కటవుదాం
- దివంగత మాజీ రాష్ట్రపతి కలాం జయంతి రోజు శంకుస్థాపన చేయడం ఆనందంగా ఉంది
- కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్

వివరాలు 2లో..



### ఆ విషయంలో రాజకీయాలు చేయం... చేయనివ్వం.. కేంద్రం వెంటే ఉంటాం:

**రాజ్‌నాథ్‌కు రేవంత్ రెడ్డి హామీ**

- వికారాబాద్ జిల్లాలో రాడార్ శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి
- కొంతమంది లేనిపోని ఆరోపణలు చేస్తూ వివాదాలకు తెరలేపుతున్నారని ఆగ్రహం
- దేశభద్రత విషయంలో రాజకీయాలు సరికాదని సూచన
- పార్టీలు, సిద్ధాంతాలు వేరైనా భద్రత, రక్షణ విషయంలో కేంద్రంతో కలిసే ఉంటామన్న సీఎం

హైదరాబాద్ పెన్ పవర్: దేశ రక్షణ విషయంలో మేం రాజకీయాలు చేయం... చేయనివ్వమని... తమ ప్రభుత్వం కేంద్రం వెంటే ఉంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## ఈవీఎంల ట్యాంపరింగ్ అసాధ్యం..

### ఎగ్జిట్‌పోల్స్‌కు శాస్త్రీయత లేదు: సీఈసీ రాజీవ్ కుమార్ కీలక వ్యాఖ్యలు




- ఎగ్జిట్ పోల్స్‌కు ఎలాంటి శాస్త్రీయత లేదన్న సీఈసీ
- అంచనాలతో ప్రజల్లో గందరగోళం ఏర్పడుతోందన్న ఎన్నికల సంఘం
- ఎగ్జిట్ పోల్స్ విషయమై ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచన
- ఈవీఎం ట్యాంపరింగ్‌ను తోసిపుచ్చిన సీఈసీ

వివరాలు 2లో..

## ఐఏఎస్ లకు చుక్కెదురు...

### డీవోపీటీ ఇచ్చిన ఆదేశాలు పాటించాలన్న క్యాట్



- ఇటీవల సొంత రాష్ట్రాల క్యాడర్ లకు పలువురు ఐఏఎస్ ల బదిలీ
- క్యాట్ ను ఆశ్రయించిన ఆమ్రపాలి, వాకాటి కరుణ, వాణీ ప్రసాద్, సృజన
- ఐఏఎస్ ల పిటిషన్లను విచారించిన క్యాట్
- డీవోపీటీ ఉత్తర్వులపై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరణ

వివరాలు 2లో..

## భేషజాలు వద్దు.. అందరిని కలుపుకోని పోవాలె

- క్రమశిక్షణ ఉల్లంఘిస్తే ఊరుకునేది లేదు
- ఇంచార్జిలు అందరిని కలుపుకోని పోవాలె
- ఉమ్మడి మెదక్‌జిల్లా నాయకులకు టీపీసీసీ చీఫ్‌వార్నింగ్




హైదరాబాద్ పెన్ పవర్:నియోజకవర్గ ఇంచార్జిలు భేషజాలకు పోకుండా సమన్వయంతో పనిచేయాలని టీపీసీసీ చీఫ్‌మహేశ్‌కుమార్‌గౌడ్ సూచించారు. ఇవాళ గాంధీభవన్‌లో మెదక్ ఉమ్మడి జిల్లా నాయకుల సమావేశంలో పీసీసీ చీఫ్ మాట్లాడారు. పార్టీలో క్రమశిక్షణ అనేది చాలా కీలకమని, దీనిని ఉల్లంఘిస్తే ఊరుకునేది లేదని వివరాలు 2లో..

## బడులకు తాళాలు వేస్తారా..? క్రిమినల్ కేసులు పెట్టండి



హైదరాబాద్ పెన్ పవర్:గురుకుల పాఠశాలల గేట్లకు తాళాలు వేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలో 70 శాతం గురుకులాలు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయని, గత ప్రభుత్వం కొన్నేండ్లుగా కిరాయిలు కట్టలేదని, ఇవి తాము అధికారంలోకి వచ్చిన తర్వాత బకాయిపడ్డ కిరాయిలు కాదని అన్నారు. ప్రభుత్వం వాటిని తప్పకుండా చెల్లిస్తుందని చెబుతున్నప్పటికీ, పిల్లలను బయట ఉంచి తాళాలు వేయడం కరెక్ట్ కాదన్నారు. అద్దె బకాయిలకు సంబంధించిన వివరాలు తెప్పించుకొని వాటిని విడుదల చేసేందుకు సమాయత్తమవుతున్న తరుణంలో ఎవరో చెప్పిన మాటలు విని పాఠశాల భవనాలకు తాళాలు వేయడం కరెక్ట్ కాదని మంత్రి అన్నారు. వివరాలు 2లో..

## మహారాష్ట్ర, ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ఇదే... నవంబర్ 23న ఫలితాలు

- మహారాష్ట్రలో ఒకే దశలో అసెంబ్లీ ఎన్నికలు
- అక్టోబర్ 22న నోటిఫికేషన్, 29 వరకు నామినేషన్ల స్వీకరణ
- ఝార్ఖండ్‌లో రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు



హైదరాబాద్ పెన్ పవర్:మహారాష్ట్ర, ఝార్ఖండ్ రాష్ట్రాల ఎన్నికల నగారా మోగింది. ఈ రెండు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం నేడు ప్రకటించింది. మహారాష్ట్రలో ఒకే దశలో, ఝార్ఖండ్‌లో రెండు దశల్లో పోలింగ్ నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల ప్రధాన వివరాలు 2లో..

## వయనాడ్ లోక్ సభ స్థానం అభ్యర్థిగా ప్రియాంకగాంధీ... కాంగ్రెస్ అధికారిక ప్రకటన

- కేరళలో వయనాడ్‌తో పాటు రెండు అసెంబ్లీ స్థానాలకు ఉపఎన్నికలు
- రాహుల్ గాంధీ రాజీనామాతో వయనాడ్‌కు ఉపఎన్నిక
- నవంబర్ 13న ఉపఎన్నిక



హైదరాబాద్ పెన్ పవర్: కేరళలో లోక్ సభ, రెండు అసెంబ్లీ స్థానాలకు జరగనున్న ఉపఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించింది. వయనాడ్ లోక్ సభ స్థానం నుంచి గాంధీ కుటుంబానికి చెందిన ప్రియాంకగాంధీ వాద్రా పేరును ప్రకటించింది. వయనాడ్‌తో పాటు పాలక్కడ్, చెలక్కర (ఎస్సీ) అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 13న ఉపఎన్నికలు నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల వివరాలు 2లో..

## మూసీ ప్రాజెక్టుపై తీవ్ర ఆరోపణలు... కేటీఆర్‌పై కేసు నమోదు

- మూసీ ప్రాజెక్టుపై కేటీఆర్ ఆరోపణలు
- ఢిల్లీకి రూ.25 వేల కోట్లు పంపిస్తున్నారని కేటీఆర్ ఆరోపణ
- ఉట్నూరు పోలీసులకు ఫిర్యాదు చేసిన ఆత్రం సుగుణ



హైదరాబాద్ పెన్ పవర్:బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఉట్నూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదయింది. మూసీ ప్రాజెక్టుపై కేటీఆర్ విమర్శల నేపథ్యంలో కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వంపై కేటీఆర్ అసత్య ఆరోపణలు చేస్తూ బద్నాం చేసే ప్రయత్నాలు చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.ఖానాపూర్ వివరాలు 2లో..

## మహారాష్ట్ర, ఝార్ఖండ్ ఎన్నికలు.. భట్టి, ఉత్తమ్, సీతక్కకు ఏఐసీసీ కీలక బాధ్యతలు

- మహా అసెంబ్లీ ఎన్నికల్లో సీనియర్ అబ్జర్వర్లుగా నియమించిన ఏఐసీసీ
- ఝార్ఖండ్‌లో పరిశీలకుడిగా డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క
- ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన ఏఐసీసీ



హైదరాబాద్ పెన్ పవర్: తెలంగాణ మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్కలకు ఏఐసీసీ కీలక బాధ్యతలను అప్పగించింది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో సీనియర్ అబ్జర్వర్లుగా వారిని నియమించింది. మహారాష్ట్ర, ఝార్ఖండ్ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ పరిశీలకులను నియమించింది. ఈ మేరకు ఏఐసీసీ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ జాబితాలో తెలంగాణ నుంచి ముగ్గురికి చోటు దక్కింది.
మహారాష్ట్రలోని ఐదు డివిజన్లకు 11 మందిని నియమించగా... ఇందులో ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క ఉన్నారు. ఇక, ఝార ండ్‌కు తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కతో పాటు ఆ పార్టీ సీనియర్ నేతలు తారిక్ అన్వర్, అధిర్ రంజన్ చౌదరిని పరిశీలకులుగా నియమించారు.

## ఉచితాలపై సుప్రీంకోర్టులో విచారణ... కేంద్రం, ఎన్నికల కమిషన్‌లకు నోటీసులు

- ఉచిత హామీలను లంచాలుగా పరిగణించాలంటూ బెంగళూరు న్యాయవాది సుప్రీంకోర్టులో పిటిషన్
- ఈ పిటిషన్‌పై సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ
- ఇదే అంశంపై పెండింగ్‌లో ఉన్న పలు కేసులను కూడా విచారించాలని న్యాయస్థానం నిర్ణయం



హైదరాబాద్ పెన్ పవర్:ఎన్నికల సమయంలో చిన్న పెద్ద అనే తేడా లేకుండా పార్టీలన్నీ వరుసగా ఉచిత హామీలు గుప్పించడం సర్వసాధారణం అయిపోయింది. ఇదే విషయమై అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో ఇవాళ విచారణ జరిగింది. విచారణ అనంతరం కోర్టు... ఎన్నికల కమిషన్‌తో పాటు కేంద్రానికి నోటీసులు ఇచ్చింది. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ఇచ్చే ఉచిత హామీలను లంచాలుగా పరిగణించాలని కోరుతూ బెంగళూరుకు వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# జమ్మూకు రాష్ట్ర హోదా సాధ్యమేనా...

పది సంవత్సరాల సుదీర్ఘ ఎదురు చూపుల తర్వాత జమ్మూ కశ్మీర్‌లో ఎన్నికలు ఎట్టకేలకు ముగిశాయి. ప్రజలంతా పెద్ద ఎత్తున ఓటింగ్‌లో పాల్గొని, తమ నిర్ణయాన్ని వెల్లడించారు. గతంతో పోలిస్తే పెద్దగా మార్పుల్లేని ఫలితాల్లో జమ్మూ కాశ్మీర్‌లో కాంగ్రెస్ పొత్తుతో నేషనల్ కాన్ఫిరెన్స్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది. ఇక, బీజేపీ కాస్త ఎక్కువ ఆశించినప్పటికీ అనుకున్నట్లే జమ్మూలో ఉనికి చాటుకుంది. అయితే, ఎన్నికలకు ముందు ఈ రెండు పార్టీలూ ఇచ్చిన హామీ ఒక్కటే? ఎన్నికల తర్వాత జమ్మూ కశ్మీర్‌కు తిరిగి రాష్ట్ర హోదా ఇస్తామూ అని! మరి, ఈ హామీ నెరవేరుతుందా? జమ్ముకాశ్మీర్‌కు ఇప్పట్లో రాష్ట్ర హోదా సాధ్యమా?బీజేపీ రాజకీయాల్లో జమ్మూ కాశ్మీర్‌కు ఒక ప్రత్యేక స్థానం ఎప్పుడూ ఉంటుంది. పదేళ్లు భారతదేశాన్ని పాలించి, మూడో సారి కూడా కేంద్రంలో పవర్ సాధించిన బీజేపీ ప్రభుత్వం ఇప్పటికీ కాశ్మీర్‌పై ప్రత్యేక దృష్టి సారిస్తుంది. ఇలా ఎందుకు అనే ప్రశ్నకు అనేక వాదనలు ఉన్నాయి. అయితే, బీజేపీ చెప్పేది మాత్రం ఆ ప్రాంతంపై పాకిస్థాన్ హస్తం పడకుండా చేయడం కోసమేననీ, అక్కడి తీవ్రవాదాన్ని అంతం చేయడానికే అని చెబుతోంది. అందుకే ఆర్టికల్ 370 రద్దు చేసినట్లు వెల్లడించింది.కాశ్మీర్ రీఆర్గనైజేషన్ చట్టాలు అన్నీ అందులో భాగంగానే చెబుతారు. మొత్తానికి ఎన్నికల ముందే కేంద్ర ప్రభుత్వం అన్ని సర్దుబాట్లూ చేసింది. జమ్మూ కాశ్మీర్‌లో అసెంబ్లీ సీట్ల కేటాయింపులు, లెఫ్టినెంట్ గవర్నర్లకు పెంచిన అధికారాలతో బీజేపీ వ్యూహం పకడ్బందీగా ఉంది. సుప్రీం కోర్టు ప్రమేయంతో జరిగిన ఎన్నికల్లో గెలుపు తమదంటే, తమదంటూ సవాళ్లు విసురుకున్న పార్టీలకు ఓటర్లు తమ తీర్పును చెప్పారు. ఇప్పుడున్న ప్రశ్నల్లా? జమ్మూ కశ్మీర్‌కు మళ్లీ రాష్ట్ర హోదా దక్కుతుందా..? లేదంటే, కేంద్ర పాలిత ప్రాంతంగానే కొనసాగుతుందా? అని.ఎప్పటిలాగే ఫలితాల్లో పెద్దగా మార్పు కనిపించలేదు. జమ్మూలో బీజేపీ తన ఉనికిని చూపించగా? కాశ్మీర్ వ్యాలీలో నేషనల్ కాన్ఫిరెన్స్ ప్రభావం కొనసాగింది. గతంలో బీజేపీతో పొత్తు పెట్టుకున్న మరో ప్రాంతీయ పార్టీ పీడీపీకి చుక్కెదురయ్యింది. ఎగ్జిట్ పోల్స్‌లో చెప్పినట్లు హంగ్ ప్రభుత్వం ఏర్పాటుకు అవకాశమే లేదు. కాంగ్రెస్‌తో కలిసిన నేషనల్ కాన్ఫిరెన్స్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది. ఒమర్ అబ్దుల్లా ముఖ్యమంత్రిగా అయ్యే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి.అయితే, ఎన్నికలకు ముందు అటు ఒమర్? ఇటు, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇద్దరి హామీల్లో కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇవ్వడం ప్రధానాంశంగా ఉంది. బీజేపీ అయితే ఎన్నికల ప్రచారంలో ఇంకాస్త ముందుకెళ్లి, బీజేపీ గెలిస్తే పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను కూడా భారత్ తిరిగి సొంతం చేసుకుంటుందని ప్రకటించారు. ఇప్పుడు, ఆ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేదు. ఈ సంగతి పక్కన పెడితే? బీజేపీ చెప్పినట్లు జమ్ము కాశ్మీర్‌కు మళ్లీ రాష్ట్ర హోదా ఇస్తారా లేదా అన్నదే ఇక్కడ ప్రశ్న.ఒమర్ అబ్దుల్లా కూడా, ఎన్నికల గెలుపు తర్వాత మాట్లాడుతూ? రాష్ట్ర హోదా ఇవ్వాలనే తీర్మానాన్ని ప్రధాని నరేంద్ర మోడీకి సమర్పిస్తామని అన్నారు. ఇందులో భాగంగానే నియోజవర్గాల పునర్విభజన, ఎన్నికలు, రాష్ట్ర హోదా వరుసుగా జరుగుతాయని అన్నారు. అయితే, ఎన్నికల మూడ్‌లో ఉన్నప్పుడు కొందరు నేతలు జమ్మూ కశ్మీర్‌ను భారత రాజధాని ఢిల్లీతో పోల్చుతూ వ్యాఖ్యలు చేశారు. దీనిపై, ఒమర్ అబ్దుల్లా ఘాటుగా స్పందించారు.కాశ్మీర్‌ను ఢిల్లీతో పోల్చవద్దనీ? బీజేపీ పెద్దలే ఎన్నికల తర్వాత కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇస్తామని చెప్పినట్లు గుర్తు చేశారు. ఇక, 2019 వరకూ కాశ్మీర్ రాష్ట్రంగానే ఉందనీ? ఈ ప్రాంత ప్రజలకు తిరిగి రాష్ట్రాన్ని ఇవ్వడం కేంద్రం బాధ్యత అని అన్నారు. 2019లో జమ్మూ కశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేస్తూ మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో అక్కడ రాష్ట్ర హోదా రద్దయ్యింది. జమ్మూ కశ్మీర్‌ను రెండుగా చీల్చి, లద్ధాక్, జమ్మూ కశ్మీర్‌లను రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా మార్చారు. అప్పటి నుండీ కాశ్మీర్ ఎన్నికలపై కాలయాపన జరుగుతూనే ఉంది.ఇప్పుడు, ఎన్నికలు జరిగాయి. అయితే, ఈ ఎన్నికల ప్రచారంలో పలుసార్లు కేంద్ర మంత్రి అమిత్ షా.. ఎన్నికల తర్వాత జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇస్తామని అన్నారు. హోం మంత్రి అమిత్ షా చెప్పినట్లు జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇస్తామని చెప్పినప్పటికీ? ఎప్పుడు ఇస్తామన్నది మాత్రం స్పష్టంగా చెప్పలేదు. సమయం వచ్చినప్పుడు యూటీ నుండి రాష్ట్రంగా చేస్తామని అన్నారు. నిజానికి, 2019లో కశ్మీర్ రాష్ట్ర హోదాని రద్దు చేసి, కేంద్ర పాలిత ప్రాంతంగా చేసినప్పుడు ఒమర్ అబ్దుల్లా ఒక శపథం చేశారు. కాశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతంగా ఉన్నంత వరకూ జమ్మూ కశ్మీర్ అసెంబ్లీలో అడుగుపెట్టనని అన్నారు.తాజా ఎన్నికల్లో రెండు నియోజకవర్గాల నుండి పోటీ చేసి, రెంటిలోనూ విజయం సాధించారు. ఇక, ఇప్పుడు ప్రభుత్వాన్ని కూడా ఆయనే ఏర్పాటు చేయనున్నారు. మరి, రాష్ట్ర హోదా వచ్చినప్పుడే అసెంబ్లీలో అడుగుపెడతానన్న అబ్దుల్లా? కేంద్రం కశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇచ్చేవరకూ పరిపాలన కొనసాగించరా అంటే కాకపోవచ్చు. ఆయన మాటలను ప్రజలు మరో విధంగా అర్థం చేసుకోవాలి. గెలిస్తే త్వరగా తీసుకొస్తామనే ఆలోచనలో అబ్దుల్లా ఆ శపథం చేసుండాలి. ఏది ఏమైనా, అమిత్ షా మాట మీద నిలబడతారా లేదా అన్నదే ఇప్పుడు తేలాల్సి ఉంది.ఒకవేళ జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇస్తే? గతంలో ఉన్నట్లే అది లద్ధాక్‌తో కలిసి ఉంటుందా..? కాదు, ఉండదు. ఇది స్పష్టంగానే ఉంది. లద్ధాక్ ఇకపైన కూడా కేంద్ర పాలితంగా ఉంటుందన్నది స్పష్టం. ఎందుకంటే, ఆర్టికల్ 370తో ప్రత్యేక ప్రతిపత్తి గల జమ్మూ కశ్మీర్‌లో ఉన్న లద్ధాక్ మళ్లీ అందులో కలవడానికి ఆర్టికల్ 370 లాంటి పరిస్థితులు రానే రావు. ఇది కూడా అమిత్ షా గతంలోనే స్పష్టం చేశారు.అమిత్ షా వ్యాఖ్యలను బట్టి, జమ్మూ కశ్మీర్‌లో ఆర్టికల్ 370 అంశమనేది చరిత్రలో కలిసిపోయింది. ఎందుకంటే, దాని వల్లనే కశ్మీర్‌లో తీవ్రవాదం వేళ్లూనుకుంది. అందుకే, దాన్ని రద్దు చేసి, కాశ్మీర్‌ని శాంతికి, అభివృద్ధికి దగ్గర చేశాము అన్నది అమిత్ షా వ్యాఖ్యలకు అర్థం. అయితే, కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇచ్చి, తాజాగా గెలిచిన ఒమర్ అబ్దుల్లా చేతికి పగ్గాలు ఇస్తే? మళ్లీ పాత పరిస్థితులే వస్తాయనే వాదన భవిష్యత్తులో బీజేపీ నేతలు తీసుకువస్తారా లేదా అన్నది చూడాలి. ఎందుకంటే, రాష్ట్ర హోదా ఇచ్చేది మోడీ మాత్రమే అని చెప్పిన అమిత్ షా? దీన్ని ఒమర్ అబ్దుల్లా ఖాతాలోకి చేరనిస్తారా అనేది సందేహం. అది అవ్వదమ్మా అంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తుందో చూడాలి.

# ఈవీఎంల ట్యాంపరింగ్ అసాధ్యం..

**పెన్ పవర్ డెస్క్:**ఎగ్జిట్ పోల్స్‌పై కేంద్ర ఎన్నికల సంఘం కీలక వ్యాఖ్యలు చేసింది. మహారాష్ట్ర, ఝార ఌడ్ ఎన్నికల షెడ్యూల్ విడుదల సందర్భంగా కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ... ఎగ్జిట్ పోల్స్‌కు ఎలాంటి శాస్త్రీయత లేనప్పటికీ భారీ అంచనాలను సృష్టిస్తున్నాయన్నారు. ఇలాంటి అంచనాలతో ప్రజల్లో గందరగోళం ఏర్పడుతోందన్నారు. ఎగ్జిట్ పోల్స్ విషయంలో మీడియా సహా అందరూ ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. ముఖ్యంగా, మీడియా సంస్థలకు స్వీయ నియంత్రణ అవసరమని స్పష్టం చేశారు. ఎగ్జిట్ పోల్స్‌తో తమకు సంబంధం ఉండదని స్పష్టం చేశారు. అయితే శాంపిల్ సైజ్ (సర్వే పరిధి) ఏమిటి? ఎక్కడ చేశారు? ఫలితాలు అందుకు అనుగుణంగా రాకుంటే బాధ్యత ఎవరిది? అనే విషయమై భాగస్వామ్య పక్షాలు ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. అంచనాలు, వాస్తవ ఫలితాల మధ్య అంతరం నిరాశకు దారి తీస్తుందన్నారు.

**ఈవీఎం ట్యాంపరింగ్‌ను తోసిపుచ్చిన రాజీవ్ కుమార్**

ఈవీఎం ట్యాంపరింగ్ ఆరోపణలను రాజీవ్ కుమార్ తోసిపుచ్చారు. ఓటింగ్‌లో పాల్గొనడం ద్వారా ప్రజలే ఈ ప్రశ్నలకు సమాధానాలిస్తారన్నారు. ఈవీఎంలు 100 శాతం ఫుల్ ప్రూఫ్‌గా ఉన్నాయని తెలిపారు. ఈవీఎంల ట్యాంపరింగ్ ఆరోపణలు నిరాధారమైనవన్నారు.

# దేశాభివృద్ధిలో తెలంగాణ కీలకం

**హైదరాబాద్ పెన్ పవర్:**రాజకీయాలు వేరు దేశ భద్రత వేరని.. దేశ భద్రత విషయంలో రాజకీయాలు చేయడం సరికాదని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు. దామగుండంలో నిర్మించనున్న నేవీ రాడార్ స్టేషన్ ఏర్పాటులో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కృషి అభినందనీయమని కొనియాడారు. వికారాబాద్ జిల్లా పూడూరు మండలం దామగుండంలో ఏర్పాటు చేయనున్నవెరీ లో ఫ్రీక్వెన్సీ నేవీ రాడార్ స్టేషన్‌కు శంకు స్థాపన కార్యక్రమానికి రాజ్ నాథ్ సింగ్ చీఫ్ గెస్ట్ గా హాజరయ్యారు. నేవీ రాడార్ స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రక్షణ రంగ పరికరాల తయారీలో హైదరాబాద్ కు మంచి పేరు ఉందని.. దేశాభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం కీలకంగా మారిందని అన్నారు. కమ్యూనికేషన్ విషయంలో దామగుండం రాడార్ స్టేషన్ ప్రముఖ పాత్ర పోషిస్తోందని తెలిపారు. దేశ రక్షణలో వీఎల్ఎఫ్ స్టేషన్ తో అనేక విధాలుగా ప్రయోజనం ఉంటుందని చెప్పారు. కమ్యూనికేషన్ విషయంలో భవిష్యత్ దిశగా అడుగులు వేయాలని.. సాంకేతిక యుగంలో కమ్యూనికేషన్ అనేక రకాలుగా ఉపయోగపడుతోందని పేర్కొన్నారు. మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా అబ్దుల్ కలాం జయంతి నాడు నేవీ రాడార్ స్టేషన్ కు హైదరాబాద్‌లో భూమి పూజ చేయడం సంతోషంగా ఉందన్నారు. దేశ కమ్యూనికేషన్ వ్యవస్థ పటిష్టంగా ఉందని.. దానిని మరింత స్ట్రాంగ్‌గా చేసుకోవడం అనివార్యమన్నారు. త్రివిధ దళాల్లో అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగిస్తున్నామని తెలిపారు. గత పదేళ్లలో ఇండో ఫసిఫిక్ బెల్టులో సవాళ్లు పెరిగాయని.. సముద్ర ఖనిజ సంపదపై అన్ని దేశాలు దృష్టి పెట్టాయన్నారు. సముద్రాలపై ఆధిపత్యం సాధిస్తేనే దేశం వేగంగా అభివృద్ధి చెందుతోందన్న రాజ్ నాథ్ సింగ్. సముద్రాలపై ఆధిపత్యం ఆంగ్లేయుల విస్తరణకు ఎంతగానో ఉపయోగపడిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రులు దుద్దిల శ్రీధర్ బాబు, కొండా సురేఖ, స్పీకర్ గడ్డం ప్రసాద్, స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే, అధికారులు

# ఐఏఎస్ లకు చుక్కెదురు...

## డీవోపీటీ ఇచ్చిన ఆదేశాలు పాటించాలన్న క్యాట్

**పెన్ పవర్ డెస్క్:**తాము ప్రస్తుతం విధులు నిర్వర్తించే చోటే కొనసాగించేలా ఉత్తర్వులు ఇవ్వాలంటూ కేంద్ర పరిపాలన ట్రైబ్యునల్ (క్యాట్)ను ఆశ్రయించిన తెలంగాణ, ఏపీ ఐఏఎస్ అధికారులకు చుక్కెదురైంది. వారి పిటిషన్లపై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు క్యాట్ నిరాకరించింది. గతంలో ఏపీకి కేటాయించినా ఇంకా తెలంగాణలోనే విధులు నిర్వర్తిస్తున్న ఆమ్రపాలి, వాణీప్రసాద్, వాకాటి కరుణ... తెలంగాణకు కేటాయించినా ఏపీలో విధులు నిర్వర్తిస్తున్న సృజనను తమ సొంత క్యాడర్ రాష్ట్రాలకు వెళ్లాల్సిందిగా ఇటీవల డీవోపీటీ ఆదేశాలు ఇచ్చింది. అయితే, డీవోపీటీ ఆదేశాలను సవాల్ చేస్తూ పై నలుగురు ఐఏఎస్ లు క్యాట్ లో పిటిషన్లు దాఖలు చేశారు. డీవోపీటీ ఆదేశాలపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని క్యాట్ ను కోరారు. ఈ పిటిషన్లపై క్యాట్ నేడు విచారణ చేపట్టింది. ఐఏఎస్ అధికారుల తరఫున న్యాయవాదులు వాదనలు వినిపించారు. డీవోపీటీ ఉత్తర్వులు రద్దు చేయాలని కోరుతున్నామని వారు క్యాట్ కు విన్నవించారు. ఈ నెల 16న రిలీవ్ కావాలని డీవోపీటీ ఆదేశాలు ఇచ్చిందని, అయితే, హైకోర్టు ఆదేశాల మేరకు ఐఏఎస్ ల అభ్యర్థనను డీవోపీటీ పరిశీలించాలని న్యాయవాదులు కోరారు. డీవోపీటీ నేరుగా నిర్ణయం తీసుకోకుండా, ఏక సభ్య కమిటీని నియమించిందని, కానీ, ఐఏఎస్ ల కేటాయింపుపై నిర్ణయాధికారం డీవోపీటీకే ఉంటుందని వారు స్పష్టం చేశారు. అలాంటప్పుడు ఏక సభ్య కమిటీ సిఫారసును డీవోపీటీ ఎలా అమలు చేస్తుందని న్యాయవాదులు ప్రశ్నించారు.

ఏక సభ్య కమిటీ డీవోపీటీకి ఇచ్చిన నివేదికను ఐఏఎస్ లకు ఇవ్వలేదని వారు క్యాట్ దృష్టికి తీసుకెళ్లారు. కమిటీ నివేదికను ఐఏఎస్ అధికారులకు ఇవ్వకుండానే డీవోపీటీ ఉత్తర్వులు ఇచ్చిందని ఆరోపించారు.

ఈ వాదనలు విన్న క్యాట్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. వరదల కారణంగా ఏపీలో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, అలాంటప్పుడు ఏపీకి వెళ్లి వరద ప్రాంతాల్లో ప్రజలకు సేవ చేయాలని లేదా? అని సూటిగా ప్రశ్నించింది. డీవోపీటీ ఏక సభ్య కమిటీని నియమించినప్పుడే ఐఏఎస్ లు ఎందుకు స్పందించలేదని నిలదీసింది. ఎందుకు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేయలేదని క్యాట్ ప్రశ్నించింది. ఇలాంటి పరిస్థితుల్లో డీవోపీటీ ఆదేశాలపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని స్పష్టం చేసింది.

# ఉచితాలపై సుప్రీంకోర్టులో విచారణ...

## కేంద్రం, ఎన్నికల కమిషన్‌లకు నోటీసులు

- మొదటి పేజీ తరువాయి

చెందిన న్యాయవాది సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీలు ఎన్నికల ముందు ఉచితాలు ఇస్తామని హామీ ఇవ్వకుండా నిరోధించాల్సిందిగా పోల్ ప్యానెల్‌ను ఆదేశించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఉచితాల వల్ల ప్రభుత్వానికి అధిక భారంగా పరిణమిస్తుందని తెలిపారు. ఈ పిటిషన్‌పై సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. అనంతరం కేంద్రంతో పాటు ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసింది. అలాగే ఇదే అంశంపై పెండింగ్‌లో

ఉన్న పలు కేసులను కూడా ఈ పిటిషన్‌తో కలిపి విచారించాలని న్యాయస్థానం నిర్ణయించింది. ఇక ఎన్నికల సమయంలో ఇచ్చే ఉచిత వాగ్దానాలు ఓటర్లపై తీవ్ర ప్రభావం చూపుతున్నట్లు పిటిషనర్ తరఫు న్యాయవాది పేర్కొన్నారు. ఉచిత హామీలు ఎన్నికల ప్రక్రియను కూడా దెబ్బతీస్తున్నాయని తెలిపారు.

# మహారాష్ట్ర, ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ఇదే... నవంబర్ 23న ఫలితాలు

- మొదటి పేజీ తరువాయి

కమిషనర్ రాజీవ్ కుమార్ వెల్లడించారు. మహారాష్ట్రలో నవంబర్ 20న, ఝార్ఖండ్‌లో నవంబర్ 13, 20 తేదీల్లో ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. ఈ రెండు రాష్ట్రాల ఎన్నికల ఓట్ల లెక్కింపు నవంబర్ 23న చేపట్టనున్నట్లు తెలిపారు.మహారాష్ట్ర ఎన్నికల షెడ్యూల్అక్టోబర్ 22న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు నోటిఫికేషన్అక్టోబర్ 29 వరకు నామినేషన్ల స్వీకరణనవంబర్ 4 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువునవంబర్ 20న పోలింగ్‌నవంబర్ 23న ఓట్ల లెక్కింపు ఝార్ఖండ్ ఎన్నికల షెడ్యూల్అక్టోబర్ 18న మొదటి దశ, అక్టోబర్ 22న రెండో దశ అసెంబ్లీ ఎన్నికలకు నోటిఫికేషన్అక్టోబర్ 25 వరకు మొదటి దశ, అక్టోబర్ 29 వరకు రెండో దశ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణఅక్టోబర్ 30 వరకు మొదటి దశ, నవంబర్ 1 వరకు రెండో దశ నామినేషన్ల ఉపసంహరణకు గడువునవంబర్ 13న మొదటి దశ, నవంబర్ 20న రెండో దశ పోలింగ్‌నవంబర్ 23న ఓట్ల లెక్కింపుమహారాష్ట్రలో 288 నియోజకవర్గాలు

ఉన్నాయి. 9.63 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. 20.93 లక్షలమంది తొలిసారి ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికల కోసం 1,00,186 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఝార్ఖండ్‌లో 81 నియోజకవర్గాలు ఉండగా, 2.6 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. 11.84 లక్షల మంది తొలిసారి ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

## రేవంత్ రెడ్డి ఊసరవెల్లిలా మారారు

- మొదటి పేజీ తరువాయి

ఒకసారి బదులు... నెలకు ఒకసారి ఇంటికి వెళ్లేలా లీవ్ మాన్యువల్ ను మార్చారని విమర్శించారు. కుటుంబాలకు వారాల పాటు దూరం చేయడమే పోలీసులకు మీరు ఇచ్చిన దసరా, దీపావళి గిఫ్ట్ అని ప్రశ్నించారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏఆర్, సివిల్, ఇతర విభాగాల పోలీసులకు 15 రోజుల టీఏ ఇచ్చేదని... కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత దాన్ని 7 రోజులకు కుదించిందని హరీశ్ విమర్శించారు. సివిల్ పోలీసులు ఉపయోగించే వాహనాల డీజిల్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పోలీస్ స్టేషన్ల నిర్వహణకు నిధులు విడుదల చేయడం లేదని మండిపడ్డారు. ఈ నిధుల కోసం సీఐలు ప్రభుత్వం వద్ద పైరవీలు చేసే దుస్థితి వచ్చిందని అన్నారు.

## వయనాడ్ లోక్ సభ స్థానం అభ్యర్థిగా ప్రియాంకగాంధీ... కాంగ్రెస్ అధికారిక ప్రకటన

- మొదటి పేజీ తరువాయి

సంఘం ప్రకటించింది.

ఈ నేపథ్యంలో వయనాడ్ నుంచి ప్రియాంక గాంధీ, పాలక్కడ్ నుంచి రాహుల్ మామ్‌కుటథిల్, చెళక్కర (ఎస్సీ) నుంచి రమ్య హరిదాస్ పేర్లను కాంగ్రెస్ ప్రకటించింది. గత లోక్ సభ ఎన్నికల్లో రాహుల్ గాంధీ వయనాడ్‌తో పాటు రాయ్‌బరేలి నుంచి పోటీ చేసి... రెండుచోట్లా గెలిచారు. వయనాడ్ స్థానాన్ని వదులుకోవడంతో ఉపఎన్నిక అనివార్యమైంది.

## మూసీ ప్రాజెక్టుపై తీవ్ర ఆరోపణలు... కేటీఆర్‌పై కేసు నమోదు

- మొదటి పేజీ తరువాయి

నియోజకవర్గంలోని ఉట్నూరు పోలీస్ స్టేషన్‌లో ఈ కేసు నమోదయింది. మూసీ ప్రాజెక్టు లక్షన్నర కోట్ల రూపాయల కుంభకోణమని, అందులో రూ.25 వేల కోట్లు ఢిల్లీకి పంపుతున్నారని కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలపై ఆమె ఫిర్యాదు చేశారు.ఆత్రం సుగుణ 2024 లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి బీజేపీ అభ్యర్థి గోడం నగేశ్ చేతిలో 90 వేల పైచిలుకు ఓట్ల మెజార్టీతో ఓడిపోయారు.

## భేషజాలు వద్దు.. అందరిని కలుపుకోని పోవాలె

- మొదటి పేజీ తరువాయి

వార్నింగ్‌ఇచ్చారు. స్థానిక సంస్థల, ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోని, కష్టపడి పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ స్కీంలను జనాల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో గ్రౌండ్‌లెవల్‌లో పార్టీ కోసం నాయకులంతా మరింత గట్టిగా పనిచేయాలన్నారు. నియోజకవర్గ ఇంచార్జిలు అందరినీ కలుపుకొని పోవాలన్నారు. రాబోయే ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించాలన్నారు.

**పార్టీకి మెదక్ కీలకం**

కాంగ్రెస్ పార్టీకి మెదక్‌తో అత్యంత ప్రాముఖ్యత ఉందని, ఇక్కడ గతంలో ఇందిరాగాంధీ ఎంపీగా పనిచేశారని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఇంచార్జి దీపాదాస్‌మున్షీ అన్నారు. ఉమ్మడి మెదక్‌జిల్లా నాయకులతో జరిగిన సమీక్షలో ఆమె మాట్లాడారు.. మెదక్‌లో కేసీఆర్, హరీశ్‌రావు లాంటి బీఆర్ఎస్ నాయకులు ఉన్నాయని ఈ క్రమంలో పార్టీకి పూర్వవైభవం తీసుకురావాలన్నారు. రాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో మంచి ఫలితాలు తీసుకువచ్చేలా పనిచేయాలని సూచించారు. మొన్నటి ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓట్లు బీజేపీకి వెళ్లాయన్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌లు కలిసి పనిచేస్తున్నాయని తెలిపారు. నాయకులు పట్టుదల, సమన్వయంతో పనిచేస్తే మంచి రిజల్ట్స్ వస్తాయన్నారు.

## బడులకు తాళాలు వేస్తారా..? క్రిమినల్ కేసులు పెట్టండి

- మొదటి పేజీ తరువాయి

తాను సంక్షేమ శాఖ మంత్రిగా భవన యజమానులకు విజ్ఞప్తి చేస్తున్నానని, వెంటనే తాళాలు తీయాలని, లేని పక్షంలో ప్రభుత్వ పరంగా చర్యలుంటాయని హెచ్చరించారు. పాత బకాయిలు ఇప్పించే బాధ్యత తాము తీసుకుంటామని భరోసా ఇచ్చారు. విద్యా బోధనకు ఆటంకం కలిగిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని అన్నారు. గురుకులాల ప్రిన్సిపాల్స్, ఆర్సీవోలు ఎక్కడైనా యజమానులు ఇబ్బంది పెట్టనట్లయితే సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని అన్నారు. తాళాలు వేసిన వారి భవనాలను ఖాళీ చేసి వేరే చోటకు మార్చేందుకు ప్రత్యామ్నాయాలను పరిశీలించాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు.

## ఆ విషయంలో రాజకీయాలు చేయం... చేయనివ్వం.. కేంద్రం వెంటే ఉంటాం:

- మొదటి పేజీ తరువాయి

కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు హామీ ఇచ్చారు. వికారాబాద్ జిల్లా దామగుండం రిజర్వ్ ఫారెస్ట్‌లో రాడార్ శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ... ఈ రాడార్ కేంద్రం ద్వారా దేశ రక్షణ రంగం విషయంలో కేంద్రం మరో అడుగు ముందుకు వేసిందన్నారు.దేశ రక్షణ పరికరాల తయారీలో హైదరాబాద్‌కు మంచి పేరు ఉందని వెల్లడించారు. వీఎల్ఎఫ్ ఏర్పాటుకు వికారాబాద్ జిల్లా అత్యంత వ్యూహాత్మక ప్రాంతమన్నారు. కానీ కొంతమంది లేనిపోని ఆరోపణలు చేస్తూ వివాదాలకు తెరలేపుతున్నారని మండిపడ్డారు. దేశ భద్రత, రక్షణ విషయంలో రాజీపడే ప్రసక్తి లేదన్నారు. అలాగే దేశ భద్రత విషయంలో రాజకీయాలు ఏమాత్రం సరికాదన్నారు.ఈ ప్రాజెక్టుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వమే అనుమతులు ఇచ్చిందని ముఖ్యమంత్రి వెల్లడించారు. దేశ భద్రత విషయంలో రాజీపడకూడదనే ఈ ప్రాజెక్టును కొనసాగించేందుకు తామూ ముందుకు వచ్చామన్నారు. దేశ భద్రతకు హైదరాబాద్ చాలా కీలకమైన ప్రాంతమన్నారు. ఈ విషయంలో తాము ఎప్పుడూ కేంద్రం వెంటే ఉంటామని స్పష్టం చేశారు.

# నేడు ప్రపంచ ఆహార దినోత్సవం

ప్రపంచ ఆహార దినోత్సవంను ప్రతి సంవత్సరం ప్రపంచం మొత్తం అక్టోబరు 16 తేదిన జరుపుకుంటారు. దీనికి కారణం 1945 సంవత్సరం అక్టోబరు 16వ తేదిన ఐక్యరాజ్యసమితి యొక్క ఆహార మరియు వ్యవసాయక సంస్థ స్థాపించబడింది. ఈ సంస్థను ఆంగ్లంలో ఎఫ్ఏఓ ఎఫ్ఏఓ అంటారు. ఎఫ్ఏఓ అనగా ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్. ఈ సంస్థ గౌరవార్థం ఈ సంస్థ ఏర్పడిన అక్టోబరు 16 తేదిని ప్రపంచ ఆహార దినోత్సవంగా నిర్ణయించారు. ఈ దినోత్సవాన్ని ప్రపంచ ఆహార కార్యక్రమంతో సహా ఆహార భద్రతకు సంబంధించిన అనేక ఇతర సంస్థలు విస్తృతంగా జరుపుకుంటున్నాయి. ఈ ప్రపంచ ఆహార దినోత్సవ కార్యక్రమాన్ని మొదటిసారి 1981 లో జరుపుకున్నారు. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం ఈ దినోత్సవం రోజున ఆహార భద్రతకు సంబంధించిన ఒక్కో సందేశాన్నిస్తున్నారు.మనిషి ప్రాథమిక అవసరాల్లో అతిముఖ్యమైనది ఆహారము . రుచులు , రకాల్ని పక్కనపెడితె తిండిలేనిదే మనుగడ అనేది ఉండదు . ఆహారలేమితో అనేక రకాల జబ్బులు తప్పవు.ఐరాస ఆహర-వ్యవసాయక సంస్థ (ఎఫ్ఎఓ) వ్యవస్థాపక దినమైన 1945 అక్టోబరు 16 వతేదీని ప్రతి యేటా ప్రపంచ ఆహార దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించినది . దీనిని మొదటి సారి 1981 లో జరుపుకున్నారు. ప్రపంచ ఆహార దినోత్సవం నవంబర్ 1979లో జరిగిన సంస్థ యొక్క 20వ జనరల్ కాన్ఫరెన్స్‌లో ఎఫ్ఏఓ యొక్క సభ్య దేశాలచే స్థాపించబడింది. మాజీ హంగేరియన్ వ్యవసాయం మరియు ఆహార మంత్రి డాక్టర్ పాల్ రోమానీ నేతృత్వంలోని హంగేరియన్ ప్రతినిధి బృందం 20వ సెషన్‌లో క్రియాశీల పాత్ర పోషించింది. ఎఫ్ఏఓ కాన్ఫరెన్స్ మరియు డబ్ల్యూఎఫ్డి ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ఆలోచనను సూచించింది. పేదరికం మరియు ఆకలి వెనుక ఉన్న సమస్యలపై అవగాహన పెంచడం ద్వారా 150 కంటే ఎక్కువ దేశాలలో ఇది ప్రతి సంవత్సరం గమనించబడింది. 1981 నుండి, ప్రపంచ ఆహార దినోత్సవం చర్యకు అవసరమైన ప్రాంతాలను హైలైట్ చేయడానికి మరియు సాధారణ దృష్టిని అందించడానికి ప్రతి సంవత్సరం విభిన్న థీమ్‌ను స్వీకరించింది. ఎఫ్ఏఓ వార్షికోత్సవాన్ని స్మరించుకోవడానికి మరియు ప్రచారం చేయడానికి ప్రతి సంవత్సరం ప్రపంచ ఆహార దినోత్సవ పతకాలను జారీ చేసింది.చాలా ఇతివృత్తాలు వ్యవసాయం చుట్టూ తిరుగుతాయి ఎందుకంటే వ్యవసాయంలో పెట్టుబడి మాత్రమే - విద్య మరియు ఆరోగ్యానికి మద్దతుతో - ఈ పరిస్థితిని మలుపు తిప్పుతుంది. ఆ పెట్టుబడిలో ఎక్కువ భాగం ప్రైవేట్ రంగం నుండి రావాలి , ప్రభుత్వ పెట్టుబడి కీలక పాత్ర పోషిస్తుంది, ప్రత్యేకించి ప్రైవేట్ పెట్టుబడిపై దాని సులభతరం మరియు ఉత్తేజపరిచే ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని.అనేక అభివృద్ధి చెందుతున్న దేశాల ఆర్థిక వ్యవస్థలలో చోదక శక్తిగా వ్యవసాయానికి



ప్రాముఖ్యత ఉన్నప్పటికీ, ఈ కీలక రంగం పెట్టుబడికి తరచుగా కొరతగా ఉంది. ప్రత్యేకించి, వ్యవసాయానికి విదేశీ సహాయం గత 20 సంవత్సరాలలో గణనీయమైన క్షీణతను చూపించింది. 1981: ఆహారానికి మొదటి స్థానం1982: ఆహారం మొదట వస్తుంది,1983: ఆహార భద్రత,1984: వ్యవసాయంలో మహిళలు,1985: గ్రామీణ పేదరికం,1986: మత్స్యకారులు మరియు మత్స్యకార సంఘాలు,1987: చిన్న రైతులు,1988: గ్రామీణ యువత,1989: ఆహారం మరియు పర్యావరణం,1990: భవిష్యత్తు కోసం ఆహారం,1991: జీవితానికి చెట్లు,1992: ఆహారం మరియు పోషణ,1993: ప్రకృతి వైవిధ్యాన్ని పెంపొందించడం,1994: జీవానికి నీరు,1995: అందరికీ ఆహారం,1996: ఆకలి మరియు పోషకాహార లోపంతో పోరాటం,1997: ఆహార భద్రతలో పెట్టుబడి,1998: మహిళలు ప్రపంచాన్ని పోషించారు, 1999: ఆకలికి వ్యతిరేకంగా యువత, 2000: ఆకలి నుండి విముక్తి పొందిన సహస్రాబ్ది, 2001: పేదరికాన్ని తగ్గించడానికి ఆకలితో పోరాడండి, 2002: నీరు: ఆహార భద్రతకు మూలం, 2003: ఆకలికి వ్యతిరేకంగా అంతర్జాతీయ కూటమి కోసం కలిసి పని చేయడం, 2004: ఆహార భద్రత కోసం జీవవైవిధ్యం, 2005: వ్యవసాయం మరియు సాంస్కృతిక సంభాషణ, 2006: ఆహార భద్రత కోసం వ్యవసాయంలో పెట్టుబడి, 2007: ఆహార హక్కు, 2008: ప్రపంచ ఆహార భద్రత: వాతావరణ మార్పు మరియు బయోఎనర్జీ యొక్క సవాళ్లు, 2009: సంక్షోభ సమయాల్లో ఆహార భద్రతను సాధించడం, 2010: ఆకలికి వ్యతిరేకంగా యునైటెడ్, 2011: ఆహార ధరలు - సంక్షోభం నుండి స్థిరత్వం వరకు, 2012: వ్యవసాయ సహకార సంఘాలు - ప్రపంచానికి ఆహారం అందించడంలో కీలకం, 2013: ఆహార భద్రత మరియు పోషణ కోసం సస్టైనబుల్ ఫుడ్ సిస్టమ్స్, 2014: కుటుంబ వ్యవసాయం : "ప్రపంచానికి ఆహారం ఇవ్వడం, భూమిని చూసుకోవడం,2015: "సామాజిక రక్షణ మరియు వ్యవసాయం: గ్రామీణ పేదరికం యొక్క చక్రాన్ని విచ్ఛిన్నం చేయడం ", 2016: వాతావరణ మార్పు : "వాతావరణం మారుతోంది. ఆహారం మరియు వ్యవసాయం కూడా తప్పనిసరి", 2017: వలసల భవిష్యత్తును మార్చండి . ఆహార భద్రత మరియు గ్రామీణాభివృద్ధిలో పెట్టుబడి పెట్టండి, 2018: "మన చర్యలు మన భవిష్యత్తు, 2030 నాటికి ప్రపంచ ఆకలిని అంతం చేయడం సాధ్యం", 2019: "మా చర్యలు మా భవిష్యత్తు, జీరో హంగర్ వరల్డ్ కోసం ఆరోగ్యకరమైన ఆహారం", 2020: "ఎదుగు, పోషణ, నిలకడ. కలిసి", 2021: "ఆరోగ్యకరమైన రేపటి కోసం ఇప్పుడు సురక్షితమైన ఆహారం", 2022: "ఎవరినీ వదిలిపెట్టవద్దు", 2023: "నీరు ప్రాణం, నీరు ఆహారం",2024 "మెరుగైన జీవితం మరియు భవిష్యత్తు కోసం ఆహార హక్కు",

అప్పటి నుంచి క్రమం తప్ప కుండా ప్రతి సంవత్సరం ఒక్కో సందేశాన్ని ఇది ముందుకు తెస్తుంది.150కి పైగా దేశాల్లో, ఈవెంట్‌లు ప్రపంచ ఆహార దినోత్సవాన్ని సూచిస్తాయి. ఇటీవలి సంవత్సరాలలో ప్రపంచవ్యాప్తంగా జరిగిన ఈవెంట్‌ల ఉదాహరణలు జాబితా చేయబడ్డాయి.1945లో ఐక్యరాజ్యసమితి యొక్క ఎఫ్ఏఓ స్థాపించబడిన తేదీని పురస్కరించుకుని ప్రపంచ ఆహార దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఇది భారతదేశంలో కూడా అనుసరించబడుతుంది.

# గులాబీలో నెంబర్ 2 రచ్చ... చర్చ...



**మెదక్, హైదరాబాద్, అక్టోబరు 15, పెన్ పవర్:**

పదేళ్లు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించింది బీఆర్ఎస్ పార్టీ. ఇన్నేళ్లలో అటు ఆర్థికంగా, ఇటు రాజకీయంగా చాలా బలపడింది. కానీ, రాను రాను కేసీఆర్ గ్రాఫ్ దిగజారిపోవడం, ప్రభుత్వంపై వ్యతిరేకత పెరగడంతో 2023 ఎన్నికల్లో ఓటమిపాలైంది. అధికారంలో ఉన్న రోజుల్లోనే పార్టీలో తీవ్ర చర్చనీయాంశమైంది నెంబర్ 2 పొజిషన్. కేసీఆర్ తర్వాత ఎవరు అనే చర్చ వచ్చిన సందర్భంలో, అటు కేటీఆర్, ఇటు హరీష్ రావు వర్గీయుల మధ్య కోల్డ్ వార్ నడిచింది. కొన్ని సందర్భాల్లో అప్పటి ఎమ్మెల్యేలు, మంత్రులు కొందరు బహిరంగంగానే కేటీఆర్ సీఎం అవుతారని ప్రకటనలు చేశారు. అయితే, హరీష్ రావు మాత్రం ఎప్పుడు ఛాన్స్ వచ్చినా వదలకుండా తన కర్తవ్యాలను నిర్వర్తిస్తూ వస్తున్నారు. సైలెంట్‌గా క్యాడర్‌లో, జనంలో బలం పెంచుకుంటున్నారు. కానీ, అధికారం కోల్పోయిన దగ్గర నుంచి నెంబర్ 2 వార్ పీక్స్‌కు చేరిందనే అనుమానాలున్నాయి. దీనిపై గ్రామస్థాయిలో జోరుగా చర్చలు జరుగుతున్నాయిజపదేళ్లు సీఎంగా కొనసాగిన కేసీఆర్, మూడోసారి జరిగిన ఎన్నికల్లో ఓటమితో సైలెంట్ అయిపోయారు. ఆరోగ్య కారణాలతో కొన్నాళ్లు ఎవరికీ కనిపించలేదు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో కొద్ది రోజులు బయటకు వచ్చారు. తర్వాత మళ్లీ మామూలే. ఫాంహౌస్‌కే పరిమితం అయ్యారు. ఆఖరికి అసెంబ్లీలో మౌనముని అవతారం ఎత్తారు. బడ్జెట్ సమావేశాల్లో ఒక్క రోజు మాత్రమే హాజరై, అటు తిరిగి చూసింది లేదు. వరదల సమయంలో జనం అల్లాడిపోతున్నా కేసీఆర్ బయటకొచ్చింది లేదు. సరిగ్గా ఇదే సమయాన్ని బాగా క్యాష్ చేసుకున్నారు హరీష్ రావు. పార్టీ అధినేత సైలెంట్‌గా ఉండడంతో కేటీఆర్ కంటే ముందే అన్ని విషయాల్లో రియాక్ట్ అవుతూ, ప్రతిపక్ష నేత పాత్ర పోషించే ప్రయత్నాలు మొదలుపెట్టారు.కురిసిన భారీ వర్షాలు, వరదలతో ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల్లో తీవ్ర నష్టం వాటిల్లింది. ప్రభుత్వ చర్యలను తప్పుబడుతూ కేటీఆర్ కన్నా హరీష్ రావు దూకుడుగా వ్యవహరించారు. పార్టీ నేతలను వెంటబెట్టుకుని ఫీల్డ్ విజిట్‌కు వెళ్లారు. బాధితులను పరామర్శించారు. తానున్నాననే భరోసాను కల్పించే ప్రయత్నం చేశారు. అంతేకాదు, నిత్యావసర సరుకులను సిద్దిపేట నుంచి లారీలలో తరలించారు. ఆ సమయంలో వరద ప్రభావిత ప్రాంతాల నేతలతో నిత్యం టచ్‌లో ఉంటూ ముందుకు సాగారు. ఇక్కడే కేటీఆర్ కన్నా హరీష్ రావుకు ఎక్కువ మార్కులు పడ్డాయి. తర్వాత పాడి కౌశిక్ రెడ్డి, అరెకపూడి గాంధీ వ్యవహారం తెరపైకి వచ్చింది. కౌశిక్ రెడ్డి వెనుక ఉండి అంతా నడిపించారు హరీష్ రావు. ఎమ్మెల్యేతో కలిసి ధర్నా కూడా చేశారు. క్యాడర్‌లో జోష్ నింపేందుకు ప్రయత్నించారు.బీఆర్ఎస్ హయాంలో ఎంతో ఆర్భాటంగా మూసీ ప్రక్షాళన ప్రకటించారు కేసీఆర్. కానీ, జరిగింది ఏం లేదు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో అదే ప్రాజెక్టును చేపట్టి, పనులు వేగంగా జరిగేలా రేవంత్ సర్కార్ వ్యవహరిస్తోంది. నిర్వాసితులకు డబుల్ బెడ్రూం ఇళ్లను మంజూరు చేస్తోంది. అయితే, దీని చుట్టూ కూడా హరీష్ రావు వర్సెస్ కేటీఆర్ అనేలా కోల్డ్ వార్ కొనసాగుతోంది. నిర్వాసితుల పలకరింపులోనూ ఇద్దరు నేతలు పోటీపడి మరీ వెళ్లారు. ఎప్పటిలాగా ముందుగానే రియాక్ట్ అయిన హరీష్ రావు, బాధితులకు అండగా ఉంటామని భరోసానిచ్చే ప్రయత్నం చేశారు. అయితే, కేటీఆర్ తానేమన్నా తక్కువా అన్నట్టు ఒకటికి రెండు సార్లు పర్యటనలు చేసి హీట్ పెంచారు. ఇలా ఒకటా రెండా, చాలా విషయాల్లో హరీష్ రావు, కేటీఆర్ మధ్య సైలెంట్ వార్ నడుస్తోంది. మొన్న మండలిలో ప్రతిపక్ష నేతగా మధుసూదనాచారి బాధ్యతలు చేపట్టిన సందర్భంలో కేటీఆర్, హరీష్ వెళ్లారు. కానీ, కలిసి కనిపించింది లేదు. వేర్వేరుగా వెళ్లి బొకేలు ఇచ్చి వచ్చేశారు. ఇవన్నీ గమనిస్తున్న కిందిస్థాయి క్యాడర్ కన్ఫ్యూజన్‌లో పడిపోయింది.బీఆర్ఎస్ రెండోసారి గెలిచి అధికారం చేపట్టాక హరీష్ రావును దూరం పెట్టారు కేసీఆర్. దీనిపై అనేక చర్చలు జరిగాయి. నెంబర్ 2 పొజిషన్ కేటీఆర్‌కు ఫిక్స్ చేయాలనే లక్ష్యంతోనే హరీష్‌కు కేసీఆర్ పదవి ఇవ్వలేదని అంతా అనుకున్నారు. అయితే, తమ నాయకుడికి పదవి రాలేదని అనుచరులు కాస్త ఓవర్‌గా రియాక్ట్ అయ్యారు. ఇదంతా హరీష్ కనుసన్నల్లోనే జరుగుతోందన్న కబురు కేసీఆర్‌కు చేరింది. అంతకుముందు పాస్ పోర్టు కేసులో కాంగ్రెస్ నేత జగ్గారెడ్డిని అరెస్ట్ చేశారు. దీనిని బూచిగా చూపిస్తూ హరీష్ రావును కూడా బెదిరించారనే ప్రచారం సాగింది. గతంలో హరీష్ రావు భార్య, కూతురు పేర్ల మీద దొంగ పాస్ పోర్టులతో గుజరాత్ మహిళలను అమెరికా పంపినట్లు ఆరోపణలు ఉన్నాయి. అయితే, ఇప్పుడు బీఆర్ఎస్ అధికారంలో లేదు. కేసీఆర్ అంత యాక్టివ్‌గా లేరు. ఈ నేపథ్యంలో హరీష్ రావు దూకుడుగా వ్యవహరిస్తున్నట్టు గ్రామస్థాయిలో చర్చ జరుగుతోంది. దీంతో ఎప్పుడేం జరుగుతుందో అనే టెన్షన్ వారి మాటల్లో వినిపిస్తోంది. త్వరలోనే కేసీఆర్ బయటకు వస్తారని అంటున్నారు. మరి, ఆయనొస్తే ఏమైనా మార్పు ఉంటుందేమో అనే ఆశలో ఉన్నారు. అయితే, అప్పుడు కేసీఆర్ పవర్‌లో ఉన్నారని సైలెంట్ అయిన హరీష్ రావు, ఇప్పుడు చెప్పిన మాట వినకపోవచ్చు కానీ, పాత కేసు సీబీసీఐడీ చేతిలో ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫోకస్ పెడితే పరిస్థితి ఏంటనే చర్చ కూడా జరుగుతోంది.

# 16 నుంచి మద్యం అమ్మకాలు

## రెండు నెలల లోపు ఉచిత ఇసుక అమలు

ఏపీఎండిసీ కార్యాలయంలో మంత్రి కొల్లు రవీంద్ర మీడియాతో మాట్లాడారు. మంత్రి మాట్లాడుతూ ఏ రాష్ట్రం లో లేని విధం గా గవర్నమెంట్ తీసుకు అన్ని మొత్తం భ్రష్టుపట్టించారు. చాలా పక్కడబందిగా చాలా ట్రాన్సపరెంట్ గా చేసాము. 89882 మంది అప్లై చెయ్యడం ఇది ఫస్ట్ టైం. ఒక్కో షాప్ కు సగటున 25 మంది వేశారు. ప్రభుత్వానికి 1798 కోట్లు ఆదాయం వచ్చింది .మోనోపోలి కి రాజకీయాలుకి ఎలాంటి అవకాశం ఇవ్వలేదు. 16 నుండి సేల్స్ స్టార్ట్ చెయ్యడం జరుగుతుంది. అప్లై చేసిన వారు కూడా అందరు పద్ధతిగా వ్యవహరించారు. సహకరించిన అన్ని శాఖ ల అధికారులకు ధన్యవాదాలని అన్నారు. సబ్ కమిటీ ఇచ్చిన సలహాలు కూడా చాలా విలువైనవి. ఎమ్ ఆర్ పి కి మించి అమ్మడానికి లేదు. నిబంధనలకు విరుద్ధం గా వ్యవహరిస్తే చర్యలు తప్పవు. మహిళలు వ్యాపార రంగం లో ముందుకు వెళ్ళాలి వాళ్ళు పాల్గొనడం సంతోషం. మార్నింగ్ 10 నుండి సాయంత్రం 10 వరకూ సేల్స్ జరుగుతాయి.

ఎన్ఫోర్స్మెంట్ ను స్ట్రిక్ట్ చేసాము . కొత్త బ్రాండ్స్ కు టెండర్ కమిటీ ద్వారా ఫైనల్ చేసి తీసుకుంటాము. జగన్ మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వాళ్ళించ్చినట్టు వున్నాయి. గతం లో విచ్చలవిడిగా ఇసుక ని సొమ్ము చేసుకుంది జగన్ సర్కార్. ఎన్ జి టి నామ్స్ పాటించకుండా ఉండడం వల్ల అనేక కేసులు అయ్యాయి. అసలు జగన్ సర్కార్ లో ఎంత ఇసుక తీశారు విక్రయలు తదితర లెక్కలే అసలు లేవని అన్నారు. వైసీపీ చేసిన ఈ వ్యతిరేక పనుల వల్ల ప్రజలకు భారం పడింది. 108 రీచ్ లను గుర్తించాం. ఈ నెల 16 న 40 రీచ్ లను ఓపెన్ చెయ్యడానికి సిద్ధం గా వున్నాం. రాబోయే 2 నెలల లోపే ఫ్రీ సాండ్ అందుబాటులోకి వస్తుంది. అక్రమం గా తరలించే 40 వెహికల్స్ సీజ్ చేసాం. ప్రైవేట్ రెచ్చేస్ ని గుర్తించి త్వరలో వాటి పైన క్యాబినెట్ లో నిర్ణయం తీసుకుంటామని అన్నారు.



# శ్రీ కోదండ రామాలయ కార్యవర్గ సభ్యుల ఏకగ్రీవ ఎన్నిక

**మెట్ పల్లి పెన్ పవర్:** ఎస్సారెస్పీ శ్రీ కోదండ రామాలయ మెట్ పల్లి, నూతన కార్యవర్గ సభ్యులను సోమవారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. . 28 మందితో కూడిన నూతన కమిటీ కాలపరిమితి మూడు సంవత్సరాలు ఉంటుందని ఆలయ కమిటీ తెలిపారు. దీనికి నూతన కమిటీ గౌరవ అధ్యక్షులు గా ఎంపీ ధర్మపురి అరవింద్, ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్, ఎస్సారెస్పీ ఇంజనీర్ ఎగ్జిక్యూటివ్ మరియు ఎస్సారెస్పీ క్యాంపు కార్యాలయం వారు బాధ్యతలు వహిస్తారు. నూతన అధ్యక్షులుగా జువ్వాడి నర్సింగారావు, ఉపాధ్యక్షులుగా జెట్టి లింగం, చెట్లపెల్లి సుఖేందర్ గౌడ్, ఎర్రోళ్ల హనుమాన్ యాదవ్, యామ రాజయ్య, మాన్కాల గంగాధర్ మరియు ప్రధాన కార్యదర్శిగా బల్గు కాశీ రావు , జెట్టి లక్ష్మణ్, సహాయ కార్యదర్శులుగా నేమూరి లక్ష్మణ్, ఇల్లెందుల శ్రీనివాస్, సలహాదారులుగా నేరెళ్ల దేవేందర్ , ఎల్ముల రాంబాబు, క్యాషియర్ గా పబ్బ లింబాద్రి మరియు కమిటీ కార్యవర్గ సభ్యులుగా బోయిని ప్రవీణ్, గుర్రాల ప్రకాష్, సుతారి బాలరాజు, సుతారి లింగారెడ్డి, బొడ్ల ఆనంద్ , బొడ్ల శ్రీనివాసు, ఎదులాపూర్ కుమారస్వామి, చేని రమేష్ , నేరెళ్ల నారాయణ, బొడ్ల రమేష్, తోట ప్రవీణు, చింతల శ్రీకర్ గౌడ్ , సుంకేటి విజయ్, చాడ చందు , ఆర్మూర్ లక్ష్మీనారాయణ , కల్లెడ నారాయణ, ర్యాగల అశోక్ , తోపారం నాగయ్య, ఖమ్మం నాగరాజు, మనోజు, గుండ్ల హరీష్, కొండ అరుణ్, పుల్లూరి వెంకటేశ్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. అనంతరం ఏకగ్రీవ ఎన్నికలకు సహకరించిన కార్యవర్గ సభ్యుల అందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఎన్నికైన వారు తెలిపారు. ఇట్టి నూతన కార్యవర్గ సభ్యులను పలువురు అభినందించారు.

## యూనియన్ అధ్యక్షునికి ఘన సన్మానం.

**కమాన్ పూర్ పెన్ పవర్:** పాలకుర్తి మండలంలోని బసంత్ నగర్ సిమెంట్ ఫ్యాక్టరీ పర్మనెంట్ కార్మికుల అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డిని పలువురు సోమ ఘనంగా సన్మానించారు. కేశోరం సిమెంట్ కర్మాగారంలో పర్మనెంట్ కార్మికునిగా పదోన్నతి పొందిన కట్కూరి సాయి కిరణ్ దీనికి పూర్తి సహాయసహకారాలు అందించిన పర్మినెంట్ యూనియన్ అధ్యక్షులు భయ్యపు మనోహర్ రెడ్డి ని ఘనంగా సన్మానించి వారికీ కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. వారి వెంట క్లబ్ సెక్రటరీ మరియు జాయింట్ సెక్రటరీ పోతుల ప్రసాద్ ఉన్నారు.

## అంగన్వాడి భవనానికి నిధులు విడుదల చేయండి.



**కమాన్ పూర్ పెన్ పవర్:** రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని వకీల్ పల్లె ప్లాట్ లలో అంగన్వాడి కేంద్రానికి నిధులు విడుదల చేయాలని కాంగ్రెస్ నాయకులు జిల్లా కలెక్టర్కు వినతిపత్రం సమర్పించారు.

రామగిరి మండలం సెంట్రనేరి కాలనీ వకీల్ పల్లె ప్లాట్స్ నూతన ఆర్ అండ్ ఆర్ కాలనీ ఇప్పటివరకు అంగన్వాడి అదే భవనం లో పాఠశాల నిర్వహణ చేస్తున్నారని గ్రామము సింగరేణి ప్రభావిత ప్రాంతమని గతంలో వీరికి అంగన్వాడి కేంద్రం నిర్మాణం కొరకు ఆర్ అండ్ ఆర్ నిధులు మంజూరు అయినప్పటికీ భవన నిర్మాణం చెయ్యలేదు. కనీసం భూమి పూజ కూడా నోచుకోని ఆర్ అండ్ ఆర్ గ్రామ ప్రజలు అద్దె భవనంలో పిల్లలకు ఇబ్బంది అవుతుందని ఐటి మంత్రి దుద్దుల శ్రీధర్ బాబు కి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ప్రజలు స్కూల్ భవనం లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వీరికి సొంత అంగన్ బడి నిర్మాణ కేంద్రం కావాల్సిన నిధులు ఇప్పించగలరని పెద్దపల్లి కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ జల్లారం మాజీ ఎంపిటిసి బానోత్ చందు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కమాన్ పూర్ పెన్ పవర్:** ఎంత ఎత్తుకు ఎదిగినా, ఏ స్థాయిలో ఉన్నా మాతృభూమిని, చిన్ననాటి స్నేహితులను మరువకూడదని వందన హైస్కూల్ కరస్పాండెంట్ ముదుసు లక్ష్మణ్ అన్నారు. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం లద్నాపూర్ గ్రామంలోని వందన హైస్కూల్ 2007-08 పదో తరగతి బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సెంటినరికాలనీలోని సింగరేణి ఫంక్షన్‌హాల్‌లో సోమవారం జరిగిన ఈ కార్యక్రామంలో ఆయన మాట్లాడుతూ.. సుమారు16 సంవత్సరాల తర్వాత విద్యార్థులందరినీ ఓ చోట చూడడం సంతోషంగా ఉందన్నారు. తన వద్ద చదువుకున్న విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉండడం గర్వంగా ఉందన్నారు. ఏ హోదాలో ఉన్నా ఒకరికొకరు అండగా ఉండాలని సూచించారు. సుమారు 50 మంది పూర్వ విద్యార్థులు, నాటి ఉపాధ్యాయులు పాల్గొన్నారు. స్కూల్ డేస్ మెమరీస్‌ను నెమరు వేసుకున్నారు. ప్రస్తుతం వారి వృత్తి, వ్యక్తిగత జీవిత విశేషాలను పంచుకున్నారు. గురువులను సన్మానించి, వారి ఆశిర్వాదం తీసుకున్నారు. ఎక్కడెక్కడో ఉద్యోగాలు చేస్తూ వివిధ హోదాల్లో స్థిరపడిన వారంతా ఆనందంగా గడిపారు.

## ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టడం హర్షణీయం.

## ఎండపల్లి తహసిల్దార్ల రవికాంత్.

**కమాన్ పూర్/ఎండపల్లి పెన్ పవర్:** ప్రజలకు సేవ చేసే ప్రజాహిత కార్యక్రమాలు చేయడం హర్షనీయమని ఎండపల్లి తహసిల్దార్ కడార్ల రవికాంత్ అన్నారు. మంగళవారం ఎండపల్లి మండలంలోని గుల్లకోటలో కమాన్ పూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరానికి భారీ ఎత్తున స్పందన లభించింధి. ఈ సందర్భంగా తహసిల్దార్ రవికాంత్ మాట్లాడుతూ పుట్టిన గ్రామాన్ని మరువకుండా సానా రామకృష్ణారెడ్డి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం హర్షణీయ మని అన్నారు. తాను పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలో స్థిరపడ్డ తన గ్రామానికి సేవ చేయాలనే దృక్పథంతో ఇక్కడ ప్రజాహిత కార్యక్రమమైన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే గుండ్లకోటలో సాన వారి కుటుంబ సభ్యులు ఇప్పటికే గ్రామ కమాన్ ను అలాగే వేణుగోపాలస్వామి ఆలయం వద్ద ఆలయం వద్ద హాల్ నిర్మించడం జరిగింది. అలాగే బస్టాండ్ ను కట్టించడం జరిగిందని అన్నారు. అలాగే గ్రామంలో మరిన్ని ప్రజలకు ఉపయోగ పడే పనులు చేయాలని కోరుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి లయన్ నల్లవెల్లి శంకర్ సభ్యులు లయన్ జబ్బర్ ఖాన్ లయన్ చంద్రమౌళి స్థానికులు సాన జయకర్, మారుతి, మాజీ సైనికులు ముదిగంటి వెంకట రమణారెడ్డి, జావా మహిపాల్ రెడ్డి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రాజిరెడ్డి, సింహాచలం జగన్, సాన ప్రభాకర్, పాదం తిరుపతి బీసగొని సత్యం, భూసారపు రమేష్, పొన్నం తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు అరెస్ట్

**వికారాబాద్ పెన్ పవర్:** పూడూరు మండలం దామగుండంలో ఈరోజు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నేవి రాడార్ స్టేషన్ శంకుస్థాపన అడ్డుకోవద్దని ముందస్తుగ దామ గుండం అడవి పరిరక్షణ ఐకాస చైర్మన్ దేవినోని గూడెం వెంకటన్న, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, జేఏసీ నాయకులు రవికుమార్ జేఏసీ కోఆర్డినేటర్స్ రామన్న మాదిగ, సునంద బుగన్న యాదవ్, ఎరన్ పల్లి శ్రీనివాస్, టీజాక్ చైర్మన్ ముకుంద నాగేశ్వర్, న్యూ డెమోక్రసీ మల్లేష్లను అరెస్టు చేసి పరిగి పోలీస్ స్టేషన్కు తరలించిన పరిగి ఎస్ఐ మరియు వారి సిబ్బంది.

# ఢిల్లీలో ధర్నాకు బీఆర్ఎస్ ప్లాన్



హైదరాబాద్, అక్టోబరు 15, పెన్ పవర్: తెలంగాణలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయించేలా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు బీఆర్ఎస్ పార్టీ ఫోకస్ పెట్టింది. హామీల అమలుపై ఢిల్లీ కేంద్రంగా భారీ ఆందోళన చేసేందుకు బీఆర్ఎస్ పార్టీ రెడీ అవుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరికి నిరసనగా ఢిల్లీలో అగ్రనేత రాహుల్ గాంధీ నివాసం ముందు భారీ ధర్నా చేయాలని గులాబీ పార్టీ నిర్ణయించింది. గత బీఆర్ఎస్ సర్కార్ అమలు చేస్తున్న పథకాలకు తోడు భారీగా సంక్షేమ పథకాలను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీలు ఇచ్చింది. కీలకంగా 6 గ్యారెంటీలు, 11 హామీలు అంటూనే.. మొత్తం 420 వరకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చింది. కాంగ్రెస్ మ్యానిఫెస్టోతో తెలంగాణలో రాజకీయాలు పూర్తిగా మారిపోయాయి. కాంగ్రెస్ పార్టీకి ప్రజలు మద్దతు తెలపడంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు స్కీమ్ ను యుద్ధ ప్రాతిపదికన అమలు చేసింది రేవంత్ సర్కార్. మిగిలిన కీలక హామీలను అమలు చేయడంలో విఫలమైందని గులాబీ పార్టీ ఆరోపిస్తోంది. కర్ణాటకలో కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా చేతులెత్తేసిందని, తెలంగాణలో కూడా కాంగ్రెస్ పార్టీ హామీల అమలును గాలికి వదిలేసిందని బీఆర్ఎస్ పార్టీ విమర్శలు గుప్పిస్తోంది. తాజాగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను కాంగ్రెస్ హైకమాండ్ కు వినిపించేందుకు బీఆర్ఎస్ ప్రణాళికలు వేస్తోంది. రాష్ట్రంలో అధికారం కోల్పోయినప్పటి నుంచి కేసీఆర్ ప్రజాక్షేత్రంలో పెద్దగా కనిపించలేదు. ఆ తరువాత వచ్చిన పార్లమెంట్ ఎన్నికల వేళ ప్రచారం చేశారు. అభ్యర్థుల తరఫున నిర్వహించిన బహిరంగ సభల్లో పాల్గొన్నారు. ఒకప్పటి కేసీఆర్‌ను తలపించేలా ప్రసంగాలు చేశారు. కానీ.. ఆ ఎన్నికల్లోనూ పెద్దగా ఫలితాలు రాలేదు. బీఆర్ఎస్ పార్టీకి కనీసం ఒక్కటంటే ఒక్క సీటు కూడా రాలేదు. ఒక్క అభ్యర్థి కూడా ఎంపీగా గెలవలేకపోయారు. ఇక అప్పటి నుంచి కేసీఆర్ పూర్తిగా ఫాంహౌజ్‌కే పరిమితం అయ్యారు. ఇప్పటివరకు ప్రభుత్వ వైఫల్యాలపై కానీ.. ప్రజాసమస్యలపై కానీ ఒక్క స్టేట్‌మెంట్ కూడా కేసీఆర్ నుంచి రాలేదు. అటు వరదలు వచ్చి ప్రజలు ఇబ్బందులు పడ్డా నోరు మెదపలేదు. దీంతో రాష్ట్ర రాజకీయాల్లో ఆయన వైఖరి చర్చకు దారితీసింది. ప్రజల్లోనూ కేసీఆర్‌కు ఏమైంది అన్నట్లుగా చర్చ నడిచింది. కాంగ్రెస్, బీజేపీ నేతలు కూడా కేసీఆర్ కనిపించడం లేదంటూ పోస్టర్లు వేశారు. రకరకాల కామెంట్లు చేస్తూ వచ్చారు. అటు సీఎం రేవంత్ కూడా చాలా సందర్భాల్లో కేసీఆర్ ఓ అప్పీల్ కూడా చేశారు. సీనియర్ నేతగా తమకు సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు. పాలనాపరంగా సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. కానీ.. కేసీఆర్ మాత్రం ఒక్కసారి కూడా బయటకు రాలేదు. కేవలం బడ్జెట్ సమావేశాల వేళ మాత్రం ఒక్కరోజు అసెంబ్లీ సమావేశాలకు హాజరై వెళ్లిపోయారు. ఇక ఆ తరువాత కనిపించలేదు. వీటన్నింటికీ చెక్ పెట్టేందుకు కేసీఆర్ సంచలన నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది. సుదీర్ఘ విరామం తరువాత కేసీఆర్ రాష్ట్ర రాజకీయాల్లో మళ్లీ యాక్టివ్ కాబోతున్నట్లుగా తెలుస్తోంది. వచ్చే డిసెంబరు నుంచే ఆయన తిరిగి ప్రజాక్షేత్రంలోకి అడుగుపెట్టబోతున్నారని ప్రచారం జరుగుతోంది. ఈ మేరకు వ్యూహాలు సిద్ధం చేసినట్లుగా సమాచారం. డిసెంబరు నాటికి కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి ఏడాది పూర్తికానుంది. దాంతో ఏడాది పాలనపై కేసీఆర్ ప్రశ్నించబోతున్నారని తెలుస్తోంది. ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజా సమస్యలను ఎజెండాగా మార్చుకొని రాజకీయాల్లో పుంజుకునేందుకు వ్యూహాలు రచించారని సమాచారం. సంక్రాంతి తరువాత రాష్ట్రంలో జరిగే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని.. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసే దిశగా అడుగులు వేయబోతున్నారు. కొత్త ప్రభుత్వానికి కొంత సమయం ఇవ్వాలని కేసీఆర్ ముందు నుంచీ అనుకున్నారు. ఎట్టకేలకు ఏడాది పూర్తి కావస్తుండడంతో ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయం తీసుకున్నారట. దీనిపై ఇప్పటికే పార్టీ నేతలతో చర్చించారు. నిత్యం కేసీఆర్‌తో భేటీ అవుతున్న నేతలకు కూడా ప్రజా సమస్యలపై పోరాడాలంటూ సూచిస్తూ వస్తున్నారు. పార్టీ కార్యక్రమాలను కూడా వేగంగా నడిపించాలని కార్యకర్తలకు చెబుతూ వచ్చారు. ముఖ్యంగా పార్టీలోకి యువ రక్తం వచ్చేలా ప్లాన్ చేయాలని సూచించారు. ఇప్పుడు ప్రజల్లోకి వచ్చాక వీటన్నింటికీ కార్యాచరణ ప్రారంభించేందుకు బీఆర్ఎస్ సిద్ధమవుతోంది. అయితే, త్వరలో మహారాష్ట్ర సహా మరిన్ని రాష్ట్రాల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో ఢిల్లీలో ధర్నా నిర్వహిస్తే బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే అనే తప్పుడు సంకేతాలు వెళ్లే ప్రమాదం ఉందని కొందరు బీఆర్ఎస్ నేతలు అంటున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాది సందర్భంగా ధర్నా నిర్వహిస్తే బాగుంటుందనే అభిప్రాయం మరికొందరు గులాబీ నేతలు వ్యక్తం చేస్తున్నారు. కాగా, దసరా పండుగ పూర్తి కావడంతో పార్టీ అధినేత కేసీఆర్ ఢిల్లీలో ధర్నాపై నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. హస్తినలో బీఆర్ఎస్ ధర్నాపై కేసీఆర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారోనని పార్టీ నేతల్లో చర్చ మొదలైంది.

## ఈ సారి చలి ఎక్కువే



హైదరాబాద్, అక్టోబరు 15, పెన్ పవర్: ఈ చలికాలంలో హైదరాబాద్ సహా తెలంగాణ ప్రజలు అధిక చలిని ఎదుర్కోవాల్సి ఉంటుంది. అక్టోబరు, నవంబరు మధ్య కాలంలో లా నినా కారణంగా ఈ చలికాలంలో తెలంగాణ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు బాగా పడిపోతాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. భూమధ్యరేఖకు సమీపంలో సముద్ర ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తగ్గితే దాన్ని లా నినా అంటారు. సాధారణం కంటే కనీసం 0.5 డిగ్రీలు పడిపోతే లా నినా ఎఫెక్ట్ అంటారు. పసిఫిక్ మహాసముద్రం పెరూ తీరంలో ఈ ఉష్ణోగ్రతల్లో మార్పులు జరుగుతాయి. లా నినా తరచుగా తెలంగాణతో పాటు మన దేశంలోని కొన్ని ప్రాంతాల్లో చల్లని వాతావరణానికి దారి తీస్తుంది. ఐఎండీ చెప్పిన వివరాల ప్రకారం.. ఈ ఏడాది చలికాలంలో ప్రజలు వణికిపోవాల్సిందే. ఉదయాన్నే పొగమంచు ఎక్కువగా ఉంటుందని ఐఎండీ తెలిపింది. మామూలుగా హైదరాబాద్‌లో ప్రతి శీతాకాలం చలి సాధారణం కంటే అధికంగా ఉండదు. తెలంగాణ స్టేట్ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ ప్రకారం.. లా నినా ప్రభావంతో తెలంగాణలో గతంలోనూ ఇటువంటి వాతావరణ పరిస్థితి నెలకొంది. చివరిసారిగా 2022లో లా నినా ప్రభావంతో అతి చల్లని వాతావరణాన్ని తెలంగాణ ప్రజలు ఎదుర్కొన్నారు. ఆ సంవత్సరంలో రాజేంద్రనగర్, పటాన్ చెరు వంటి ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు దాదాపు 8 డిగ్రీల వరకు పడిపోయాయి. ఇక ఆదిలాబాద్‌లో 4 డిగ్రీలకు కూడా పడిపోయింది. లి నినా ప్రభావంతో గతంలో హైదరాబాద్‌లోనూ సాధారణం కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ప్రస్తుతం లి నినా పరిస్థితుల వల్ల త్వరలోనే సాధారణం కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని, వాటిని ఎదుర్కొనేందుకు ప్రజలు సంసిద్ధంగా ఉండాలని ఐఎండీ సూచించింది

## నియోజకవర్గాల్లో రోడ్లకు మహర్దశ



హైదరాబాద్, అక్టోబరు 15, పెన్ పవర్: తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని గ్రామీణ రోడ్ల అభివృద్ధికి ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 92 నియోజకవర్గాల్లో 641 పనులకు ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది. గ్రామీణ ప్రాంతాల్లో 1323.86 కిలోమీటర్ల మేర నూతన రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. మొత్తం రూ.1377.66 కోట్ల నిధులను విడుదల చేసింది. ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నా గ్రామీణ రోడ్ల అభివృద్ధి కోసం పట్టుబట్టి నిధులు సాధించారు పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క. దివ్యాంగులు ఇకపై అధికారుల చుట్టూ తిరగనక్కర్లేదని సీతక్క అన్నారు. సోమవారం సచివాలయంలో తెలంగాణ దివ్యాంగుల జాబ్ పోర్టల్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ, ఉపాధి రంగాల్లో దివ్యాంగులకు అవకాశాలు తక్కువగా ఉన్నాయని, ఇతర వర్గాల వారిలా ఫైట్ చేయాలంటే ఎన్నో అవరోధాలు ఎదురవుతున్నాయని, శారీరకంగా వచ్చే లోపం మన చేతిలో లేదని అన్నారు. పోషకాహార లోపం, ప్రమాదం వల్ల వికలాంగులుగా మారే ప్రమాదం వుందన్నారు. అందుకే వాళ్లకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఆన్‌లైన్ జాబ్ పోర్టల్‌ను ప్రారంభించామని తెలిపారు. ప్రైవేట్ ఉద్యోగాల్లో వికలాంగులకు రిజర్వేషన్లు పాటించాలని, దివ్యాంగులు కంపెనీల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని, ఆన్‌లైన్ జాబ్ పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకుంటే చాలని అన్నారు. వారి అర్హతను బట్టి ఉద్యోగాలు వస్తాయని, అందుకోసమే ఈ పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చామని సీతక్క స్పష్టం చేశారు. సంక్షేమ నిధుల నుంచి ఐదు శాతం దివ్యాంగులకు కేటాయిస్తున్నామని, ప్రైవేట్ ఉద్యోగాల్లో నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రయత్నిస్తున్నామని అన్నారు మంత్రి. గతంలో ఒక శాతం ఉంటే దాన్ని నాలుగు శాతానికి పెంచేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు వంటి సంక్షేమ పథకాల్లో దివ్యాంగులకు రిజర్వేషన్లు పాటిస్తామని చెప్పారు. సంక్షేమం, విద్యా, ఉద్యోగ రంగంలో దివ్యాంగులకు చేయూతనిచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి వుందని స్పష్టం చేశారు. దివ్యాంగుల పరికరాల కోసం ఈ ఏడాది బడ్జెట్లో రూ.50 కోట్లు వెచ్చిస్తున్నామన్నారు. దివ్యాంగులు అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదన్నారు. నేరుగా తమకే వారి సమస్యలను షేర్ చేయొచ్చునని, మెసేజ్ పాస్ చేస్తే చాలని వారి సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. బ్యాక్ లాగ్ పోస్టులను త్వరలో భర్తీ చేస్తామని, చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న వీటి భర్తీ ప్రక్రియ మొదలుపెట్టామని సీతక్క తెలిపారు. దివ్యాంగుల స్వయం ఉపాధి కోసం చేయూతనిస్తామని చెప్పారు.

# వివాదస్పదమౌతున్న పోలీసుల ప్రవర్తన




కరీంనగర్, అక్టోబరు 15, పెన్ పవర్: ఫ్రెండ్లీ పోలీసింగ్ అని ప్రభుత్వాలు గొప్పలు చెప్పుకుంటూ వస్తున్నాయి. కానీ ఎన్ని ప్రభుత్వాలు మారినా కొంతమంది పోలీసు అధికారుల దురుసు ప్రవర్తన మాత్రం మారడం లేదు. నిత్యం సామాన్య ప్రజల రక్షణ ధ్యేయంగా ఉండాల్సిన ఖాకీలు సామాన్య ప్రజలపై వీధి రౌడీలలా ప్రవర్తిస్తున్న ఘటనలు కొన్ని చోట్ల చూస్తూనే ఉన్నాం. కొంతమంది పోలీసులు సామాన్య ప్రజలకు అన్యాయం జరిగితే వారికి న్యాయం చేసే పనిలో ఉంటే, మరికొందరేమో అవినీతికి పాల్పడుతున్నారు. కొంతమంది పోలీసు అధికారులు ఒంటిపై యూనిఫామ్ ఉంటే చాలు ఇక సామాన్య ప్రజలపై మాదే అధికారం అనే విధంగా జులుం ప్రదర్శిస్తున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పోలీసుల అత్యుత్సాహం రోజురోజుకి పెరుగుతున్నాయని చెప్పుకోవచ్చు.

ఇటీవల కాలంలో కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఆరోగ్యం మండలంలోని ప్రజలను భూ వివాదాల విషయంలో వేధించడంతో బాధితులంతా కరీంనగర్ పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేయడంతో విచారణ జరుగుతున్న విషయం విధితమే ఇదిలా ఉండగా జగిత్యాల జిల్లా కేంద్రంలో ఓ భార్యాభర్తల కుటుంబ సమస్యలతో మహిళ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కౌన్సిలింగ్ పేరుతో ఓ మహిళ ఎస్సై ఆ వ్యక్తిపై చేయి చేసుకోగా ఆవేదనకు గురైన వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆపై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయాడు. ఈ విషయంలో ఎస్ఐ శ్వేతపై శాఖపరమైన చర్యలు తీసుకున్నారు.

1) కరీంనగర్ జిల్లా మానకొండూర్ పోలీస్ స్టేషన్లో గతంలో విధులు నిర్వహించిన ఇంద్రసేనారెడ్డి ఓ కాంట్రాక్టర్ పుట్టినరోజు వేడుకలు పోలీస్ స్టేషన్లో జరిపిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఉన్నత అధికారులు శాఖపరమైన చర్యలు చేపట్టారు.

2.) గతంలో గోదావరిఖని ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా విధులు నిర్వహించే సమయంలో ఓ దళిత యువకుడిని నడిరోడ్డు పై చితక బాదారు. పెద్ద ఎత్తున దళిత సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎస్సైకి వ్యతిరేకంగా రోడ్లపైకి వచ్చి నిరసన కార్యక్రమాలు ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు.

3) గతంలో స్వప్న అనే మహిళ పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటుండగా కొంతమంది వారిపై దాడి చేశారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయగా నిర్లక్ష్యం వహించారు. దాంతో మానవ హక్కుల సంఘాన్ని ఆశ్రయించడంతో సదరు వ్యక్తులపై కేసు నమోదు చేశారు.

4) సారంగం అనే వ్యక్తి కుటుంబ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వెళ్లగా అటుగా వెళుతున్న ఇంద్రసేనారెడ్డి తనను పిలిచి చెంపపై కొట్టి దురుసుగా ప్రవర్తించారని ఆరోపించాడు. ఈ విషయంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

సీఐ ఇంద్రాసేనారెడ్డి వచ్చే సమయంలో షాపు మూసివేయలేదని బూతుపురాణం మొదలు పెట్టి ఏకంగా కొబ్బరికాయలు అమ్ముకునే నిర్వాహకుడిపై చేయి చేసుకున్నాడు. అయితే రాత్రి 10 గంటలైనా షాపు మూసి వేయలేదని సీఐ తన ప్రతాపాన్ని చూపించాడు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో రాత్రి 1:00 గంటల వరకు ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లు, పాన్ షాపులు నడిచిన కనిపించడం లేదా అని ఎందుకు వారిపై చర్యలు తీసుకోవడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఫాస్ట్ ఫుడ్ సెంటర్, బిర్యాని సెంటర్లు నడిస్తే కానీ దేవుడి పూజ సామాగ్రి అమ్ముకునే షాపు నడిస్తే తప్పా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సమాజంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టే పనిలో పడి నిద్ర లేమి సమస్య ఉంటుంది. దాంతోపాటు ఉన్నతాధికారుల ఒత్తిడితో పోలీసులు లాంటి శాఖల్లోని వారికి బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే అవకాశాలు ఎక్కువ ఉంటాయని అన్నారు. బ్లడ్ ప్రెషర్ పెరిగి ఫ్రస్ట్రేషన్ వల్ల వచ్చే కోపంతో కొందరు పోలీసులు ఎవరితో ఎప్పుడు ఎలా ప్రవర్తిస్తారోనని.. ఒక వేళ ఒత్తిడి అనిపిస్తే మానసిక వైద్యులను కలిసి పరిష్కారం తెలుసుకోవాలని నిపుణులు సూచించారు.

# సీఎంకు కామన్ మ్యాన్ నుంచి ప్రశంసలు



హైదరాబాద్, అక్టోబరు 15, పెన్ పవర్: కొందరు చేపట్టే పనులు కొందరికి అనర్థాలు అయితే.. మరికొందరికి మంచి చేస్తుంటాయి. సరిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయంలో కూడా ఇదే జరిగింది. భవిష్యత్ అవసరాల దృష్ట్యా రేవంత్ హైడ్రాను తీసుకొచ్చారు. ముఖ్యంగా హైదరాబాద్ మహానగరాన్ని వరదల బారి నుంచి సంరక్షించాలని ఈ నిర్ణయం తీసుకున్నారు. అందులో భాగంగా చెరువులు, కుంటలు, నాలాలు ఆక్రమించి నిర్మించిన కట్టడాలను నేలమట్టం చేస్తూ వస్తున్నారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో ఉన్న కట్టడాలను నిర్దాక్షిణ్యంగా కూలుస్తున్నారుఅయితే.. హైడ్రా చర్యలతో కొంతమంది ఇబ్బంది పడుతున్నా చాలా మందికి మాత్రం పెద్ద గుణపాఠం నేర్పింది. అందులోనూ ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో ఆస్తులు కొనుగోలు చేయాలనుకునే వారికి మాత్రం కళ్లు తెరిపించారని చెప్పాలి. అక్రమార్కుల వలలో పడకుండా.. ఎలాంటి ఆస్తులను కొనాలి.. ఎలాంటి జాగ్రత్తలు పాటించాలని హైడ్రా ఒకవిధంగా గుర్తుచేసింది. హైదరాబాద్‌లో వృత్తిరీత్యా, వ్యాపారం నిమిత్తం చాలా మంది గ్రామాల నుంచి వలస వచ్చి బతుకుతున్నారు. దాంతో ఇక్కడ సొంతింటి కలను సాకారం చేసుకునేందుకు ప్లాన్ చేస్తున్నారు. అయితే కొంత మంది రియల్టర్ల మోసాలకు బలవుతున్నారు. చాలా మంది రియల్టర్లు ఎఫ్టీఎల్, బఫర్ జోన్ల పరిధిలో అధికారులను మచ్చిక చేసుకొని నామమాత్రంగా పర్మిషన్లు తీసుకొని కట్టడాలు చేపట్టారు. అయితే.. అలా చాలా మంది వేలాదిగా ఇళ్లను ప్రజలు కొనుగోలు చేశారు. అన్ని అనుమతులు ఉన్నాయనుకున్న వీరు కొన్నారు. ఇప్పుడు హైడ్రా వాటన్నింటినీ నేలమట్టం చేస్తూ వస్తుండడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ కూల్చివేతల్లో పెద్ద పెద్ద అపార్టుమెంట్లు సైతం ఉన్నాయి. కోట్ల విలువ చేసే విల్లాలు సైతం ఉన్నాయి. హైడ్రా వేటిని కూడా వదలకుండా అన్నింటినీ కూల్చివేస్తూ వచ్చింది. పెద్ద చిన్న అనే తేడా లేకుండా అందరికీ ఒకటే న్యాయం అన్నట్లుగా ప్రభుత్వం సూచనలు పాటిస్తూ ముందుకు సాగుతోంది. ఎఫ్టీఎల్, బఫర్ జోన్ల పరిధిలో నిర్మాణాలు కొనుగోలు చేయకుండా హైడ్రా పలు జాగ్రత్తలు సూచించింది. అయితే.. ఏ కట్టడం ఎఫ్టీఎల్ పరిధిలో ఉన్నదో.. ఏది బఫర్ జోన్లో ఉందో కూడా ప్రజలకు కనిపెట్టడం కష్టం. ఇప్పుడు ఈ సమస్య లేకుండా హెచ్ఎండీఏ కొత్త వెబ్ సైట్ ను అందుబాటులోకి తీసుకొచ్చింది. హైదరాబాద్ పరిధిలోని చెరువులను గుర్తించి, వాటి బఫర్ జోన్‌ను నిర్ణయించింది. దీని ద్వారా బఫర్ జోన్ ను ఈజీగా తెలుసుకునే వెసులుబాటు కల్పించింది. శ్రీజీనివబ.ఫ్ర్వఎటజీ.ఱనీల.తిని అనే వెబ్ సైట్‌లో పూర్తి వివరాలు పొందుపరిచింది. ఇందులో జిల్లా, మండలం, గ్రామం పేరుతో మీ స్థలం బఫర్ జోన్ లేదా ఎఫ్టీఎల్ పరిధిలో ఉన్నదా లేదా అని తెలుసుకోవచ్చు. బఫర్ జోన్ పరిధిలో వ్యవసాయం లేదంటే ఇతర వ్యవసాయ ఆధారిత పనులు చేసుకునే వెసులుబాటు ఉంది. కానీ.. శాశ్వత నిర్మాణాలు చేపట్టవద్దనే నిబంధనలు ఉన్నాయి. కొత్త వెబ్ సైట్ తీసుకురావడంతో ఇప్పుడు అందరూ కూడా కాస్త రిలాక్స్ అయ్యారు. కొనుగోలు చేసే కట్టడం ఏమైనా ఇబ్బందుల్లో ఉన్నదా అనే తెలుసుకునే అవకాశం ఉండడంతో రేవంత్ రెడ్డిని ఓ వైపు మెచ్చుకుంటున్నారు

# మలక్ పేట సేఫ్ పిల్లల హాస్పిటల్ లో దారుణం

### వైద్యుల నిర్లక్ష్యంతో 3నెలల బాబు మృతి చెందాడని తల్లిదండ్రుల ఆరోపణ

### తల్లిదండ్రులకు తెలియకుండా పోలీసుల సహాయం తో బాబు బాడీ ఉస్మానియా మార్చురికి తరలింపు

హైదరాబాద్ పెన్ పవర్: మలక్ పేట సేఫ్ పిల్లల హాస్పిటల్ లో దారుణం జరిగింది. వైద్యుల నిర్లక్ష్యంతోనే తమ 3నెలల బాబు మృతి చెందాడని తల్లిదండ్రుల ఆరోపించారు. మహబూబ్ నగర్ జిల్లా అక్కారం గ్రామం కు చెందిన కేతావత్ హనుమంత్ తమ 3నెలల బాబు నిమోనియా తో అస్వస్థతకు గురి కావడంతో అక్టోబర్ 9వ తేదీ మలక్ పేట లోని సేఫ్ చిల్డర్న్ హాస్పిటల్ కు తీసుకువచ్చి చికిత్స అందిస్తున్నారు. మూడు రోజుల నుంచి ఐసియూ లో ఉంచిన సేఫ్ హాస్పిటల్ వైద్యులు బాబు ఆరోగ్యం మెరుగైందని నిన్నటి రోజు జనరల్ వార్డుకు మార్చరని, ఈ రోజు సాయంత్రం డిశ్చార్జ్ చేస్తామని వైద్యులు చెప్పారని, ఇంతలోనే మధ్యాహ్నం నర్స్ వచ్చి ఇంజెక్షన్ వేసిన 10 నిమిషాలకే బాబు మృతి చెందాడని తండ్రి హనుమంత్ ఆరోపించారు. బాబు చనిపోయిన కొద్ది సేపటిలోనే పోలీసులు చేరుకుని బాబు బాడీ ఉస్మానియా మార్చురీకి తరలించడం జరిగిందని, తమ బాబును తమకు ఇవ్వాలని హాస్పిటల్ ముందు బైఠాయించి ఆందోళన వ్యక్తం చేస్తున్న కుటుంబ సభ్యులు, బంధువులు. హాస్పిటల్ సీజ్ చేసి, వైద్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్.

## గ్రిల్ హౌస్ మరోసారి ఫుడ్ పాయిజన్

పెన్ పవర్: అల్వాల్ అల్వాల్ లోని గ్రిల్ హౌస్ రెస్టారెంట్ ల షవర్మా తిని ఆ8 మంది కస్టమర్లు అసుపత్రి పాలయ్యారు. షవర్మ లో వాడే మైనీస్ విషపూరితంగా మారడంతో రెండోసారి సంఘటన జరిగింది. గతంలో కూడా ఇదే రెస్టారెంట్ కి సంబంధించి షవర్మా తిని పలువురు ఆసుపత్రి పాలవడంతో అల్వాల్ మున్సిపల్ కార్పొరేషన్ ఫుడ్ ఇన్స్పెక్టర్ లక్ష్మీకాంత్ హోటల్ ను సీజ్ చేశారు. హోటల్ యాజమాన్యం మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వివరిస్తున్నారు

## సాహితీ లక్ష్మీనారాయణకు బిగిస్తున్న ఉచ్చు

హైదరాబాద్, అక్టోబరు 15, పెన్ పవర్: సాహితీ ఇన్‌ఫ్రా కేసులో ఈడీ విచారణ మొదలైంది. ఐదు రోజులపాటు లక్ష్మి నారాయణను ఈడీ ప్రశ్నించనుంది. మొదటిరోజు పలు ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేసింది. సాహితీ ఇన్‌ఫ్రా పేరు మీద వేల మంది దగ్గరి కోట్లాది రూపాయలు వసూలు చేశాడు లక్ష్మినారాయణ. చాలా డబ్బును సొంతానికి వాడేసుకున్నాడు. చెప్పిన టైమ్‌కు కస్టమర్లకు ఇళ్లు అందించలేదు. దీంతో వారంతా సీసీఎస్ పోలీసులను ఆశ్రయించగా కేసు నమోదైంది. అధికారులతో కుమ్మక్కై, తప్పించుకునే ప్రయత్నం చేశాడు. కానీ, ఈడీ ఎంట్రీతో కేసు కీలక మలుపు తిరిగింది. రూ. వేల కోట్ల స్కామ్ కావడంతో తర్వాత ఈడీ ఎంటర్ అయింది. కేసు నమోదు చేసి పీఎంఎల్ఏ యాక్ట్ కింద సెప్టెంబర్ 29న లక్ష్మినారాయణను అరెస్ట్ చేసింది. అతడ్ని కస్టడీకి ఇవ్వాలని కోర్టును కోరగా, గ్రీన్ సిగ్నల్ వచ్చింది. సాహితీ ఇన్‌ఫ్రా స్కామ్‌లో ఇంకా ఎవరెవరి పాత్ర వుందన్న దానిపై ఐదు రోజులపాటు లక్ష్మినారాయణను ప్రశ్నిస్తోంది. ప్రీ లాంచ్ ఆఫర్లతో దాదాపు 1600 మంది కస్టమర్ల నుంచి 2 వేల కోట్ల రూపాయలు వసూలు చేసినట్టు ప్రాథమికంగా గుర్తించారు విచారణ అధికారులు. సాహితీ ఇన్‌ఫ్రా, లక్ష్మినారాయణ లావాదేవీల వివరాలను, ఇష్టారాజ్యంగా జరిగిన క్యాష్ పంపకాలను జనం ముందు ఉంచింది. ఇదే క్రమంలో ఈడీ దూకుడుగా వ్యవహరిస్తుండడంతో సాహితీతో లింక్స్ ఉన్నవారిలో భయం మొదలైంది. అయితే, అధికారులు అంతవరకు వెళ్తారా? అనేది ప్రస్తుతానికి సస్పెన్స్. విచారణలో మాత్రం అన్ని విషయాలను రాబట్టే ప్రయత్నం చేస్తున్నారు అధికారులు.

## నలుగురు దౌత్యవేత్తలను బహిష్కరించిన కెనడా

**న్యూఢిల్లీ, అక్టోబరు 15, పెన్ పవర్:** నిజ్జర్ హత్య కేసు వ్యవహారం భారత్– కెనడాల మధ్య ప్రకంపనలు రేపుతున్నాయి. ట్రూడో సర్కార్ రాజకీయ లబ్ది కోసం కయ్యానికి కాలు దువ్వినట్టే కనిపిస్తోంది.ట్రూడో సర్కార్ దుష్ట చేష్టలకు బదులుగా మోదీ సర్కార్ కూడా అదే రేంజ్‌లో రియాక్ట్ అయ్యింది. ఈ నేపథ్యంలో ఆరుగురు కెనడా దౌత్యవేత్తలను బహిష్కరించింది భారత్. మరో నాలుగు రోజుల్లో కెనడా దౌత్య వేత్తలు ఇండియా వదిలి పోవాలని ఆదేశించింది. దీంతో ఇరుదేశాల మధ్య నిజ్జర్ కేసు ముదిరిపాకాన పడింది.కెనడా ఓటు బ్యాంకు రాజకీయాలు మొదలుపెట్టేసిందా? నిజ్జర్ కేసులో భారత్‌ను దోషిగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తోందా? ఎందుకు ట్రూడో సర్కార్ అలా చేసింది? కేవలం రాజకీయ లబ్ది కోసమే ట్రూడో సర్కార్ ఈ విధంగా వ్యవహరిస్తోందా? ఖలిస్తానీలకు ట్రూడో సర్కార్ అండగా నిలుస్తోందా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి.సిక్కుల అతివాద నేత హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్య కేసు కొత్త మలుపు తిరిగింది. ఈ కేసులో ఏకంగా భారత్ హైకమిషనర్ సంజయ్‌కుమార్ వర్మను చేర్చడానికి ప్రయత్నం చేసింది ట్రూడో సర్కార్. దీనిపై భారత్ ప్రభుత్వం తీవ్రంగా మండిపడింది.ఓటుబ్యాంకు రాజకీయాల కోసం జస్టిన్ ట్రూడో నేతృత్వంలోని కెనడా ప్రభుత్వం భారత్‌ను దోషిగా చిత్రీకరించే ప్రయత్నాన్ని భారత్ తిప్పికొట్టే ప్రయత్నం చేసింది. ఈ నేపథ్యంలో కెనడా డిప్యూటీ హైకమిషనర్‌తో సహా ఆరుగురు దౌత్యవేత్తలను దేశం విడిచి వెళ్లాల్సిందిగా భారత్ ఆదేశించింది. అక్టోబరు 19 అర్ధరాత్రి 12 గంటలలోపు భారతదేశం విడిచి వెళ్లాలన్నది అందులోని ప్రధాన పాయింట్.మరోవైపు కెనడాలో ఉన్న భారత దౌత్యవేత్తలు వెనక్కి రావాల్సిందిగా ఇప్పటికే ఆదేశించింది. 1988 ఐఎఫ్ఎస్ బ్యాచ్‌కు చెందిన సంజయ్‌కుమార్ వర్మ గడిచిన రెండేళ్ల నుంచి కెనడా భారత్ హైకమిషనర్‌గా పని చేస్తున్నారు. గడిచిన మూడున్నర దశాబ్దాలుగా ఆయన వివిధ దేశాల్లో దౌత్యవేత్తగా పని చేస్తున్నారు.భారత్–కెనడా మధ్య వ్యవహారం ఆరేళ్ల నుంచి నలుగుతూనే ఉంది. భారత్ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకునేలా ట్రూడో సర్కార్ కీలక వ్యాఖ్యలు చేసింది. ఆ తర్వాత ట్రూడో మంత్రివర్గంలో కొందరు ఖలిస్తాన్ వేర్పాటు వాదులు మద్దతు పలికారు.ఈలోగా కెనడా పౌరుడైన నిజ్జర్ హత్య కేసు వెలుగులోకి వచ్చింది. ఇందులో భారత్ ఏజెంట్ల పాత్ర ఉందని ప్రపంచ దేశాలను నమ్మబలికే ప్రయత్నం చేసింది కెనడా. ఎలాంటి ఆధారాలు చూపించ లేకపోయింది. కేవలం ఆరోపణలకే పరిమితమైంది. నిజ్జర్ కేసులో కెనడాలో ఉన్న భారత్ హైకమిషనర్ పేరు చేర్చడానికి తీవ్ర ప్రయత్నాలు చేసింది.. చేస్తోంది కూడా. రానున్న రోజులు ఇరుదేశాల మధ్య ఈ వ్యవహారం ఇంకెన్ని మలుపులు తిరుగుతుందో చూడాలి.

## ఢిల్లీలో దీపావళి క్రాకర్స్ బ్యాన్



**న్యూఢిల్లీ, అక్టోబరు 15, పెన్ పవర్:** ఏటా అక్టోబర్– నవంబర్ వస్తే చాలు. దేశమంతటా వాతావరణం ఒకలా ఉంటుంది. దేశ రాజధాని ఢిల్లీలో మాత్రం మరోలా ఉంటుంది. జాతీయ స్థాయిలోనే అత్యధిక స్థాయిలో పొల్యూషన్ ఉండే ఢిల్లీలో ఈసారి పండక్కి ముందే ప్రభుత్వం కఠిన ఆంక్షలు విధించింది.దసరా పండుగ అయిపోయింది. ఇప్పుడు చిన్నా పెద్దా సహా అందరి దృష్టి దీపావళిపైనే ఉంది. మరో రెండు, మూడు రోజుల్లో టపాసుల షాపులు జోరుగా అమ్మకాలు ప్రారంభించనున్నాయి.అయితే ఊహించని రీతిలో ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు ప్రారంభించింది. దీపావళికి టపాసులు ఎవరూ కాల్చొద్దని సర్కార్ ఆదేశాలు జారీ చేసింది. అసలు టసాసుల షాపులు సైతం పెట్టొకూదంటూ ఆర్డర్స్ పాస్ చేసింది.ఫలితంగా ఈ దీపావళిని కొవ్వొత్తులతో జరుపుకోవాలని ఢిల్లీ ప్రభుత్వం సూచించింది. ఇదా ఎందుకు చేస్తుందని అనుకుంటున్నారా. నానాటికీ పెరిగిపోతున్న వాయు కాలుష్యాన్ని కాస్త తగ్గించేందుకు ఢిల్లీ సర్కార్ కదిలింది.సహజంగా దీపావళికి వారం రోజుల ముందు ఢిల్లీలో ఉండే వాతావరణ పరిస్థితులు ఈసారి 15 రోజుల ముందే కనిపిస్తున్నాయి. రెండు రోజులుగా క్రమంగా పెరుగుతూ వస్తోంది. ఢిల్లీలో వాయి కాలుష్యం అక్టోబర్ 14 నాటికే విజృంభిస్తోంది.ఇలాంటి సమయంలో దీపావళికి టపాసులు కాల్చితే అసలు ఢిల్లీ మహానగరం వ్యాప్తంగా పీల్చుకునేందుకు గాలే ఉండదు. అందుకే ఈసారి టపాకాయలు ఎవరూ కాల్చొద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.2025, జనవరి ఒకటో తేదీ వరకు ఢిల్లీలో టపాసులు తయారు చేయటం, నిల్వ చేయటం, అమ్మటంపై నిషేధం విధించింది. ఎవరైనా నిబంధనలు ఉల్లఘిస్తే తీవ్రమైన చర్యలు తీసుకుంటామని ఢిల్లీ పర్యావరణ మంత్రి గోపాల్ రాయ్ హెచ్చరించారు. వాళ్లకు భారీ జరిమానా సైతం విధిస్తామని హెచ్చరించారు.

## జనవరిలో లోకల్ బాడీ ఎలక్షన్స్

**హైదరాబాద, అక్టోబరు 15, పెన్ పవర్:** తెలంగాణలో బీసీల కులగణనకు ప్రభుత్వం ఇటీవలే గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ద్వారా ఉత్తర్వులు సైతం జారీ అయ్యాయి.తాజాగా బీసీలతో పాటే ఎస్సీ, ఎస్టీల కులగణన సర్వే సైతం చేపట్టేందుకు సర్కార్ ఒకే చెప్పేసింది. దీంతో స్థానిక సంస్థల ఎన్నికలకు మార్గం సుగమమైంది. ఇక స్థానిక సంస్థల్లో పోటీ చేయాలనుకుంటున్న అభ్యర్థులు ఇప్పట్నుంచే ఎన్నికలకు సన్నద్ధం అవడం ప్రారంభించారు.దసరా పండుగకు ఒక్కరోజు ముందే సర్కారు కులగణన సర్వేకు సంబంధించిన జీఓ 18ను జారీ చేసింది. ఫలితంగా లోకల్ బాడీస్ అభ్యర్థుల్లో సంతోషం నెలకొంది. ఇదే అవకాశమని భావించి, దసరా పండుగ రోజున తమ ఉనికిని చాటేందుకు పెద్ద ఎత్తున తమ ఫొటోలతో కూడిన ఫ్లెక్సీలను సైతం ఏర్పాటు చేశారు.మరోవైపు బీసీ కులగణన లేకుండా గ్రామ పంచాయతీకి ఎన్నికలను నిర్వహించొద్దని ఓవైపు బీఆర్ఎస్, ఇంకోవైపు బీజేపీలు పట్టుబట్టాయి. ఇక బీసీ సంఘాలు అయితే రిజర్వేషన్లు తేలకుండా ఎన్నికల ప్రస్తావన తీసుకురాకూడదని అల్టిమేటం జారీ చేశాయి.ఒకదశలో బీసీ సంఘాలు హైకోర్టును సైతం ఆశ్రయించాయి. పిటిషన్లను విచారించిన ఉన్నత న్యాయస్థానం, బీసీ కులగణన చేశాకే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. న్యాయస్థానం సూచనల మేరకు ప్రభుత్వం స్పందించింది. ఈ క్రమంలోనే కులగణన పూర్తైన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. అసలు లోకల్ బాడీస్ అంటేనే గ్రామ పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికలు. పల్లెల్లో కీలకమైన ఈ ఎన్నికలపై ఈసారి బీసీలు గంపెడు ఆశలు పెట్టుకున్నారు.ఈ ఏడాది ఫిబ్రవరి 4న జరిగిన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో బీసీ కులగణనపై రాష్ట్ర ప్రభుత్వం తీర్మానాన్ని సైతం ప్రవేశపెట్టింది. ఇదే సమయంలో బీసీ కులగణనపై పలు రాష్ట్రాల్లోని స్థితిగతులను తెలుసుకునేందుకు ప్రభుత్వం అధికారులను పంపించింది. ఈ సందర్భంగా అధ్యయనం వివరాలు ప్రభుత్వానికి అందడంతో కులగణనకు సర్కారు పచ్చజెండా ఇచ్చేసిందికులగణన బాధ్యతను ప్రభుత్వం ప్రణాళిక శాఖ భూజంపై మోపింది. కులగణన పూర్తయ్యే వరకు ప్రణాళికా శాఖనే నోడల్ ఏజెన్సీగా బాధ్యతలు నిర్వర్తించనుంది. బీసీ కులగణనకు అధనంగా ఎస్సీ, ఎస్టీ, ఇతర వెనుకబడిన వర్గాల కులాల సర్వేని చేపట్టాలని జీఓలో ప్రభుత్వం స్పష్టంగా వివరించింది. ఇక సామాజిక, ఆర్థికపరమైన స్థితిగతులే కాకుండా విద్య, ఉద్యోగ, రాజకీయ అంశాలపైనా సర్వే చేయాలని ఆదేశించింది.ఈ మొత్తం ప్రక్రియను కేవలం 60 రోజుల్లోనే పూర్తి చేయాలని సదరు జీఓ ద్వారా చెప్పింది. సర్వేకు సంబంధించిన మార్గదర్శకాల కోసం అంతా ఎదురుచూస్తున్నారు. క్షేత్రస్థాయిలో పంచాయతీరాజ్ శాఖ, రెవెన్యూ శాఖల సమన్వయంతోనే సర్వే చేపట్టాల్సి ఉంటుంది. ఇందుకు సంబంధించిన పూర్తి మార్గదర్శకాలు ఒకటి, రెండు రోజులోనే వెలువడే అవకాశాలున్నాయని ప్రణాళిక సంఘం అధికారులు అంటున్నారుఇదే సంవత్సరం ఫిబ్రవరి 2న గ్రామ పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం పూర్తయిపోయింది. అయితే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకున్న ప్రభుత్వం, స్థానిక సంస్థల ఎన్నికల వైపు మొగ్గు చూపించలేదు. దీంతో గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్ల పాలన ప్రారంభమైంది.కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు రెడీగా ఉన్నా బీసీ కులగణన కారణంగా ఎన్నికలు సకాలంలో నిర్వహించలేకపోయింది. ఎన్నికల సంఘం మాత్రం తమపని తాము చేసుకునిపోయింది.అసెంబ్లీ ఓటర్ల జాబితాలను అనుసరించి గ్రామ పంచాయతీలు, వార్డుల లెక్కన గతనెల 29నాటికే ఫైనల్ జాబితాను సంసిద్ధం చేసింది. ఓటర్ జాబితాలను సైతం రెడీగా పెట్టారు. కుల గణన సర్వే వల్ల ఆ ప్రక్రియ నిలిచిపోయింది.స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లను ఖరారు చేశాకే ఎన్నికలను నిర్వహించనుంది ప్రభుత్వం. డిసెంబర్ నెలాఖరు వరకు ఈ సర్వే ప్రక్రియ పూర్తికానుంది. ఈలోగా బీసీ, ఎస్సీ, ఎస్టీ కులాల స్థితిగతులపై ప్రభుత్వానికి ఓ అంచనా వస్తుంది. మొత్తం కులగణన సర్వే తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలకు రిజర్వేషన్లను ఖరారు అవుతుందని సమాచారం.

# ఏపీకి వరదల ముప్పు...

**విశాఖపట్టణం, అక్టోబరు 15, పెన్ పవర్:** బంగాళాఖాతంలో అక్టోబర్ ? నవంబర్ మధ్యకాలంలో తుఫాన్లు ఏర్పడుతుంటాయి. ఈ సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వర్షాల ముప్పు పొంచి ఉంటుంది. సాధారణంగా ప్రతి ఏడాది అక్టోబర్ నెలలో నైరుతి రుతుపవనాలు నిస్తేజంగా మారతాయి. ఆ తర్వాత ఈశాన్య రుతుపవనాలు ఎంట్రీ ఇస్తాయి. ఈశాన్య రుతుపవనాలు ప్రవేశించే కాలంలో సముద్ర ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉంటాయి. ఇవి బంగాళాఖాతంలో అల్పపీడనాలు ఏర్పడేందుకు అనుకూలంగా ఉంటాయి. అవిక్రమంగా వాయుగుండాలుగా రూపాంతరం చెందుతాయి. అప్పుడప్పుడు పెను తుఫాన్లుగా మారతాయి. ప్రస్తుతం బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. అది తీవ్ర వాయుగుండం గా మారి.. ఆ తర్వాత తుఫాన్ గా రూపాంతరం చెంది అవకాశముందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. గత పది సంవత్సరాల కాలంలో అక్టోబర్ ? డిసెంబర్ మధ్యకాలంలో 11 తుఫాన్లు చోటుచేసుకున్నాయి. అందులో ఆరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే తీరం దాటడం విశేషం.బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కాస్త అల్పపీడనంగా మారింది. అది నెలకొన్న చెన్నై తీరం వరకు బంగాళాఖాతం ఉపరితల ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్నాయి. ఈ ఉష్ణోగ్రతల ప్రభావం వల్ల వర్షాలు అధికంగా కురిసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే అరేబియా సముద్రంలో అల్పపీడనం తీవ్ర రూపు దాల్చింది. ఇది తీవ్రవాయుగుండం గా మారుతోందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. అది అక్కడి నుంచి బంగాళాఖాతంలో ఉన్న అల్ప పీడనం వరకు ఆవరించి ఉందని తెలుస్తోంది. గత సెప్టెంబర్ నెలలో ఇదే తీరుగా బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడింది. అదే సమయంలో అరేబియా సముద్రం పై తుఫాన్ ఆవరించి ఉంది.. అప్పుడు రుతుపవనాలు చురుకుగా కదులుతున్నాయి..ఫలితంగా ఏపీలోని విజయ వాడలో విపరీతంగా



వర్షాలు కురిసాయి. ఈసారి కూడా అదే స్థాయిలో భారీగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు.

గత 10 సంవత్సరాలలో ఇలా..

2014 సంవత్సరంలో హుద్ హుద్ తుఫాన్ ఏర్పడింది.. ఆ తుఫాన్ వల్ల విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి..ఆ తుఫాన్ విశాఖపట్నంలో తీరం దాటింది.

2016 లో డిసెంబర్ నెలలో వార్దా తుఫాన్ కాకవికలం సృష్టించింది. తుఫాన్ వల్ల నెల్లూరు, చిత్తూరు, అనంతపురం, కడప జిల్లాలో తీవ్రంగా ప్రభావితం అయ్యాయి. వార్దా తుఫాను నెల్లూరులో తీరం దాటింది.

2018 అక్టోబర్ నెలలో తిత్లీ తుఫాన్ ఏర్పడింది.. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలు ఈ తుఫాన్ వల్ల నష్టపోయాయి.. శ్రీకాకుళంలో ఈ తుఫాన్ తీరం దాటింది.

2018 డిసెంబర్లో పెథాయ్ తుఫాన్ ఏర్పడింది. కృష్ణా, తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలో తీవ్రంగా నష్టపోయాయి.. ఈ తుఫాన్ కాకినాడ సమీపంలో తీరం దాటింది.

2021 సెప్టెంబర్ నెలలో గులాబ్ తుఫాన్ ఏర్పడింది. కళింగపట్నం వద్ద తీరం దాటింది. విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలో ఈ తుఫాన్ వల్ల నష్టపోయాయి.

2022 డిసెంబర్ నెలలో మాండౌస్ తుఫాన్ ఏర్పడింది. మహాబలిపురం వద్ద తీరం దాటింది. చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం, కడప జిల్లాలో తీవ్రంగా ప్రభావితమయ్యాయి.

2023 డిసెంబర్ నెలలో మిచౌంగ్ తుఫాన్ ఏర్పడింది. బాపట్లలో తీరం దాటింది.. చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి.

# ఈ వారంలోనే మహారాష్ట్ర, జార్ఖండ్ నోటిఫికేషన్



**న్యూఢిల్లీ, అక్టోబరు 15, పెన్ పవర్:** భారతదేశంలో మరో మినీ ఎన్నికల సమరానికి వేళ అయ్యింది. దేశంలోనే జీఎస్డీపీ, జీడీపీలో నెంబర్ వన్ గా ఉన్న మహారాష్ట్రతో పాటు ఝార్ఖండ్ రాష్ట్రానికి అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. దీంతో ఆయా రాష్ట్రాల్లో ఎన్నికల సందడి నెలకొంది. రాజకీయ ప్రసంగాలు, నేతల ప్రచారాలు, కౌంటర్లు, ప్రతి కౌంటర్లతో వేడి వాతావరణం సంతరించుకోనుంది.ఈ మేరకు భారత ఎన్నికల సంఘం (సీఈసీ) ఈ వారం ఎన్నికల నోటిఫికేషన్ ను ప్రకటించే అవకాశం ఉందని అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఇక వచ్చే నెలలో అంటే నవంబర్ రెండో వారం కానీ మూడో వారంలో కానీ ఎన్నికలు నిర్వహించనుంది కేంద్ర ఎన్నికల సంఘం. ఈ క్రమంలోనే షెడ్యూల్ ఖరారు చేసేందుకు కసరత్తులు చేస్తున్నట్లు తెలుస్తోంది.ఉత్తర్‌ప్రదేశ్‌లోని రాయబరేలీ పాటు వయనాడ్ సీట్ గెలిచిన రాహుల్ గాంధీ, వయనాడ్ స్థానాన్ని వదులుకున్నారు. దీంతో ఆ స్థానం ఖాళీగా మారింది. అయితే ఇది దక్షిణ భారతంలోని కేరళలో ఉంది. ఈ స్థానాన్ని ఈసారి కూడా కాంగ్రెస్ పార్టీ దక్కించుకునేందుకు తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నట్టు సమాచారం.

తాజాగా హరియాణా, జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు ముగియడంతో పాటు ఫలితాలు సైతం వెల్లడయ్యాయి. ఇక ప్రభుత్వాలు కొలువుదీరడం తరువాయిగా నిలుస్తోంది. ఆర్టికల్ 370 రద్దు తర్వాతే జమ్ముకశ్మీర్‌లో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించింది భారత ఎన్నికల సంఘం. ఇప్పుడు దేశ ఆర్థిక రాజధాని, సూపర్ మెట్రో సిటీ ముంబయి ఉన్న మహారాష్ట్ర, కోల్ స్టేట్ ఝార్ఖండ్ రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికలను సైతం నిర్వహించేందుకు ఈసీ ప్రక్రియను వేగవంతం చేసింది.త్వరలోనే ఈ రెండు రాష్ట్రాలకు శాసనసభ ఎన్నికల నోటిఫికేషన్‌ను విడుదల చేయనుంది.అక్టోబర్ 29 నుంచి నవంబర్ 3 మధ్యలో దీపావళి, ఛత్ పూజ వంటి పెద్ద పండుగలున్నాయి. దీంతో ఎన్నికలను నవంబర్ రెండు లేదా మూడో వారంలో నిర్వహిస్తే బాగుంటుందన్న అభిప్రాయంలో ఈసీ ఉన్నట్లు సమాచారం.ఈ రెండు ముఖ్యమైన పండుగల సమయంలో మహారాష్ట్రలోని బిహారీ ఓటర్లు తమ సొంత రాష్ట్రానికి, స్వస్థలాలకు వెళ్తారు. ఓటింగ్ శాతం పెంచేందుకు కృషి చేస్తున్న ఈసీ, ఎన్నికలను నవంబర్ తొలివారం తర్వాతే ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు సమాచారం.

**45 సీట్లలో బైపోల్?**

మహారాష్ట్ర, ఝార్ఖండ్ రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా అధిక స్థానాల్లో సీఈసీ బైపోల్స్ నిర్వహించనుందని అధికార వర్గాలు అంటున్నాయి.పలు రాష్ట్రాల్లోని దాదాపు 45 అసెంబ్లీ నియోజకవర్గాలకు, రెండు లోక్ సభ స్థానాలకు బైపోల్స్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నాయి. ఇక పశ్చిమ బంగాల్లోని బసిర్‌హట్ ఎంపీ, తృణమూల్ కాంగ్రెస్ నేత షేక్ నూరల్ ఇస్లాం మృతి చెందడంతో బైపోల్ జరగాల్సిన అనివార్య పరిస్థితి నెలకొంది. దీంతో దేశవ్యాప్తంగా మరో మినీ సార్వత్రిక ఎన్నికల సమరం మొదలుకానుంది. కేంద్రంలోని అధికార బీజేపీ, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీలు రాష్ట్రాలకు చెందిన స్థానిక రాజకీయ పార్టీలతో తలపడనున్నాయి. మహారాష్ట్రతో పాటు ఝార్ఖండ్ రాష్ట్రాల్లో అధికార పార్టీ తన ప్రభుత్వాన్ని నిలబెట్టుకుంటుందా లేక ప్రతిపక్షంలోకి మారిపోతుందా అన్నది త్వరలోనే తేలిపోనుంది.

# అందుబాటులోకి రాజమార్గ్ యాత్ర... యాప్




**న్యూఢిల్లీ, అక్టోబరు 15, పెన్ పవర్:** సాధారణంగా మనం ఏదైనా తెలియని ప్రాంతానికి వెళ్లేటప్పుడు.. రూట్ కోసం గూగుల్ మ్యాప్ ఉపయోగిస్తుంటాం. అయితే.. ఒక్కోసారి అది కూడా సరైన దారి చూపకపోవచ్చు. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతుంటారు. ఈ సమస్యను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం సరికొత్త యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఆ యాప్ ఏమిటి? ఫీచర్లు ఏమిటి? అనే వివరాలను ఈ కథనంలో తెలుసుకుందాం. హైవే యాత్ర యాప్ అనేది నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఔఊంఎ) చే అభివృద్ధి చేయబడిన ఒక ఇంటిగ్రేటెడ్ మొబైల్ అప్లికేషన్. ఈ యాప్ జాతీయ రహదారులపై ప్రయాణించే వ్యక్తుల కోసం ఉద్దేశించబడింది. నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఔఊంఎ) జాతీయ రహదారులపై ప్రయాణించే వారికి మెరుగైన సేవలను అందించాలనే లక్ష్యంతో "రాజ్‌మార్గ్ యాత్ర" పేరుతో ఈ యాప్‌ను ప్రారంభించింది. 'సిటిజన్–సెంట్రిక్ యూనిఫైడ్ మొబైల్ అప్లికేషన్'ని రూపొందించే ప్రయత్నంలో భాగంగా దీనిని తీసుకొచ్చినట్లు నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా తెలిపింది. ఈ యాప్ ద్వారా వాహనదారులు రోడ్లకు సంబంధించిన సమాచారాన్ని చాలా సులభంగా పొందవచ్చు. నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియాలకు సంబంధించిన సమస్యలపై కూడా ఫిర్యాదులు చేయవచ్చు. ప్రస్తుతం ఈ యాప్ హిందీ, ఇంగ్లీష్ భాషల్లో అందుబాటులో ఉంది. ఆండ్రాయిడ్, ఐఓఎస్ వినియోగదారులు ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.ఈ యాప్ వినియోగదారులకు వారి ప్రయాణ మార్గంలో జాతీయ రహదారులు, టోల్ ప్లాజాలు, పెట్రోల్ పంపులు, ఆసుపత్రులు, హోటళ్లు, ఇతర ముఖ్యమైన సౌకర్యాల గురించి సమాచారాన్ని అందిస్తుంది. ఈ సమాచారం వినియోగదారులు వారి ప్రయాణాన్ని ప్లాన్ చేసుకోవడంలో.. ఏవైనా అవాంతరాలు ఎదురైతే వాటిని సిద్ధం చేయడంలో సహాయపడుతుంది. ఉదాహరణకు, ఢిల్లీ నుండి ముంబైకి ప్రయాణించే వినియోగదారు యాప్‌ని ఉపయోగించి తన ప్రయాణ మార్గంలోని అన్ని జాతీయ రహదారులు, టోల్ ప్లాజాలు, పెట్రోల్ పంపుల జాబితాను చూడవచ్చు. యాప్‌ని ఉపయోగించి సమీపంలోని ఆసుపత్రులు, హోటళ్ల గురించిన సమాచారాన్ని కూడా పొందవచ్చు.యాప్ వినియోగదారులకు వారి ప్రయాణ మార్గంలో వాతావరణ పరిస్థితుల గురించి తాజా సమాచారాన్ని అందిస్తుంది. ఏదైనా సాధ్యమయ్యే వాతావరణ పరిస్థితుల కోసం సిద్ధంగా ఉండటానికి ఈ సమాచారం వినియోగదారులకు సహాయపడుతుంది. ఉదాహరణకు, ఉత్తర భారతదేశంలో శీతాకాలంలో ప్రయాణించే వినియోగదారు యాప్‌ని ఉపయోగించి తన ప్రయాణ మార్గంలో మంచు కురిసే పరిస్థితులను చెక్ చేయవచ్చు.యాప్ అతివేగం గురించి వినియోగదారులను హెచ్చరిస్తుంది. ఇది ప్రమాదాలను నివారించడంలో సహాయపడుతుంది. యాప్ వినియోగదారులకు వారి ప్రస్తుత వాహన వేగం, వారి ప్రయాణ మార్గంలో స్పీడ్ లిమిట్ మధ్య వ్యత్యాసాన్ని చూపుతుంది. ఉదాహరణకు, పోస్ట్ చేయబడిన వేగ పరిమితి గంటకు 80 కిలోమీటర్లతో హైవేపై ప్రయాణిస్తున్న వినియోగదారు గంటకు 80 కిలోమీటర్ల కంటే ఎక్కువ వేగంతో డ్రైవింగ్ చేస్తే యాప్ తెలియజేస్తుంది.జాతీయ రహదారులకు సంబంధించిన ఏవైనా సమస్యలను నివేదించే సదుపాయాన్ని యాప్ వినియోగదారులకు అందిస్తుంది. వినియోగదారులు యాప్‌ని ఉపయోగించి ఫోటోలు, వీడియోలను అప్‌లోడ్ చేయవచ్చు. వారి ఫిర్యాదుల కోసం వారు ట్రాకింగ్ నంబర్‌ను పొందవచ్చు. ఉదాహరణకు, విరిగిన టోల్ ప్లాజా గురించి నివేదించాలనుకునే వినియోగదారు యాప్‌ని ఉపయోగించి అలా చేయవచ్చు. వినియోగదారు ఫోటోలు, వీడియోలను అప్‌లోడ్ చేయవచ్చు. తన ఫిర్యాదు కోసం ట్రాకింగ్ నంబర్‌ను పొందవచ్చు.యాప్ వినియోగదారులు వారి ఫాస్టాగ్‌ని రీఛార్జ్ చేయడానికి, నెలవారీ పాస్‌లను కొనుగోలు చేయడానికి, ఇతర సంబంధిత బ్యాంకింగ్ సేవలను యాక్సెస్ చేయడానికి ఉపయోగపడుతుంది. ఇది వినియోగదారులకు నగదు రహిత ప్రయాణాన్ని సులభతరం చేస్తుంది. ఉదాహరణకు, తన ఫాస్టాగ్‌ని రీఛార్జ్ చేయాలనుకునే వినియోగదారు యాప్‌ని ఉపయోగించి అలా చేయవచ్చు. వినియోగదారు తన బ్యాంక్ ఖాతాను యాప్‌కి లింక్ చేయాలి. దీంతో ఫాస్టాగ్‌ని తక్షణమే రీఛార్జ్ చేయవచ్చు



# ఆస్తమా ఎందుకొస్తుంది.. లక్షణాలు ఏంటీ.. ఎట్లా తగ్గుతుంది.. రాకుండా ఏం చేయాలి..?

ఆస్తమా... ఊపిరాడక ఉక్కిరి బిక్కిరి అయ్యే పరిస్థితి, చాలా మందిని వేధిస్తున్న సమస్య. తిండి, అలవాట్లు, జీన్స్ వల్ల.... ఇలా ఎన్నో కారణాలతో వచ్చే ఆస్తమాను అవగాహనతో దూరంగా పెట్టొచ్చు. వచ్చినా దానిని తెలివిగా తగ్గించుకోవచ్చు అంటున్నారు వైద్య నిపుణులు. ఆస్తమాతో బాధపడేవాళ్లు పల్లెటూళ్లలో కంటే పట్టణాల్లోనే ఎక్కువ. పేదల కంటే మధ్య తరగతికి చెందిన వాళ్లు, ధనికులే ఎక్కువగా ఆస్తమాతో బాధపడుతున్నారు. ఇలా ఎందుకు బాధ పడుతున్నారో తెలుసుకోండి.

ధుమ్ము, ధూళి, వాసనలు, వాయువులు మరేదైనా పదార్థం ఎక్స్ పోజ్ అయినప్పుడు శరీరం ఓవర్ గా రియాక్ట్ అయితే దానిని అలర్జీ (హైపర్ సెన్సిటివిటీ) అంటారు. శరీర భాగాల్లో అలర్జీ ఎక్కడైనా రావొచ్చు. శరీరం ఓవర్ గా రియాక్ట్ అయ్యే గుణం కొందరిలో పుట్టుకతోనే ఉంటుంది. అలర్జీ వయసు పెరుగుతున్న కొద్దీ తగ్గుతూ పోవచ్చు. లేదా అలాగే ఉండిపోవచ్చు.


ఆస్తమా ఎందుకొస్తుంది?

వాతావరణం చల్లగా ఉన్నప్పుడు, గాలిలో ధుమ్ము, ధూళి, గాలిలోని కలుషిత వాయువులు, కొన్నిరకాల వాసనలు, బ్యాక్టీరియా, వైరస్‌లకు కొందరి ఊపిరితిత్తులు అతిగా స్పందిస్తాయి. దీనినే ఆస్తమా అంటారు కిచెన్లో పోపుల వాసన, మస్కిటో కాయిల్స్, అగరబత్తీలు, సెంట్స్, డియోడరెంట్స్, పౌడర్లు,స్ప్రేలు స్మోక్, ఘాటైన రసాయనాల వాసనలు, ఎయిర్ ఫ్రెషనర్స్ పడకపోతే ఆస్తమా వస్తుంది. పక్కవాకు పొగతాగినా ఆస్తమా వస్తుంది.

ఆస్తమాకు ప్రధానమైన కారణం పొల్యూషన్.. డస్ట్ పార్టికల్స్ ఎక్కువగా ఉన్న గాలి పీల్చితే ఆధూళి కణాలు ఊపిరితిత్తుల్లో ఇరిటేషన్ కలిగిస్తాయి. గాలిలో ఉండే కాలుష్య సంబంధ వాయువులు కార్బన్ మోనాక్సైడ్, కార్బన్–డై– ఆక్సైడ్ ఊపిరితిత్తుల్లో ఇరిటేషన్ కలిగిస్తాయి. బయటి కాలుష్యమే కాదు ఇండోర్ అంటే ఇంటి కాలుష్యం కూడా ఆస్తమాకి కారణమువుతుంది. ఏసీలు, ఫ్రిజ్లో నుంచి విడుదలయ్యే వాయువుల ప్రబావం వల్ల కూడా ఆస్తమా సమస్య వస్తుంది.

**అస్తమా లక్షణాలేమిటి?**

ఆస్తమాకు కారణం ఏదైనా సరే లక్షణాలు మాత్రం ఒకే తీరుగా ఉంటాయి. దగ్గు, పిల్లికూతలు , ఆయాసం, ఛాతీ టైట్ గా ఉండటం ఆస్తమా లక్షణాలు . ఆస్తమా వల్ల లంగ్స్ కు ఉండే వాయు నాళాలు కుంచించుకుపోతాయి. ఆస్తమా పెరుగుతున్న కొద్దీ టిష్యూస్ లో వాపు వస్తుంది. కఫం తయారవుతుంది. దానిని బయటికి నెట్టడం కోసం దగ్గు వస్తుంది. ఆస్తమాతో బాధపడేవాళ్లు సమస్యను నిర్లక్ష్యం చేయకూడదు. సమస్య ముదిరితే వాయు నాళాలకు ఆక్సిజన్ సరిగా అందదు. ఒక్కోసారి ప్రాణంపోయే ప్రమాదముంది



**ఎట్లా తగ్గుతుంది?**

ఆస్తమా జీన్స్‌కు సంబంధించినది చిన్నప్పుడే. (రెండేళ్లలోనే) బయటపడుతుంది. శరీరంలో సహజ మార్పుల వల్ల స్కూల్ ఏజ్ లోనే ఎక్కువ మందిలో తగ్గుతుంది. బాడీ రియాక్ట్ కావడం నెమ్మదిగా తగ్గుతుంది. కొందరిలో వయసు పెరిగినా అస్తమా పోరు ఆస్తమాను మందులతో కంట్రోల్ చేయొచ్చు. కానీ పూర్తిగా తగ్గించలేము.. ఆస్తమాతో బాధపడేవాళ్లలో ఇన్ హేలర్స్ ... మూసుకుపోయిన వాయునాళాలను తెరుచుకునేలా చేస్తాయి.

మూసుకుపోయినట్లుగా మారిన వాయు నాళాన్ని మందులతో మళ్లీ పూర్తిగా తెరుచుకునేలా చేయొచ్చు. ఆస్తమా ప్రాథమిక దశలో ఉన్నప్పుడు స్టెరాయిడ్స్ వాడితే మామూలు స్థితికి వస్తుంది. చాలా ఏళ్లుగా ఆస్తమాతో బాధపడుతున్న వాళ్లలో వాయునాళం పూర్తిగా పూర్వ స్థితికి రాకపోవచ్చు కానీ, కొంత మేరకు తెరుచుకునేలా చేస్తారు.

**సీఓపీడీ ఆస్తమా తగ్గుతుందా?**

ఇది చాలా కాలంగా స్మోకింగ్ చేసేవాళ్లకు వస్తుంది. పక్కన ఉండేవాళ్లు స్మోకింగ్ చేసినప్పుడు ఆ పొగ పీల్చే వాళ్లకూ వస్తుంది. ఇది కూడా సాధారణ ఆస్తమాలో వాయు వాళాలు కుంచించుకు పోయినట్లే అవుతుంది. దగ్గు, ఆయాసం వస్తుంది. సాధారణ ఆస్తమా వల్ల మూసుకుపోయిన వాయునాళాలను పూర్వ స్థితికి తీసుకురావచ్చు. కానీ సీఓపీడీ ఆస్తమా బాధితుల్లో వాయు నాళాలను పూర్వ స్థితికి తీసుకురావడం సాధ్యం కాదు. సాధారణంగా వైరస్, బ్యాక్టీరియా, ఫంగస్ వాయు నాళాల్లోకి ప్రవేశిస్తే ఆస్తమా వస్తుంది. వ్యాధినిరోధక శక్తి తక్కువగా ఉన్నప్పుడు అవి ఒక రోజు కంటే ఎక్కువ కాలం ఉంటాయి. ఆ సమయంలో అవి ఊపిరితిత్తుల కణాల్లోకి చొచ్చుకొని పోతాయో అప్పుడు ఇన్ఫెక్షన్ వస్తుంది. వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉండే పిల్లలు, వృద్ధులు, కిడ్నీ, హార్ట్, ఆస్తమా, డయాబెటిస్ బాధితులు ఎక్కువగా ఇన్ఫెక్షన్ కు గురవుతుంటారు. ఈ ఇన్ఫెక్షన్లు ప్రమాదకరమైనవి.

వ్యవసాయ పనుల్లో ఉన్న ఆరోగ్యవంతుల ఊపిరితిత్తులకు కూడాఅలర్జీ వస్తుంది. పొలంలో ఎరువులు చల్లుతున్నపుడు,పురుగు మందులు పిచికారీ చేస్తున్నప్పుడు అవి ఊపిరితిత్తుల్లోకి ప్రవేశిస్తాయి. పత్తి చేలల్లో పనిచేస్తున్నప్పుడు దూది రేణువులు గాలిలో కలుస్తుంది. దానిని పిల్చితే ఊపిరితిత్తుల్లోఇరిటేషన్ ఏర్పడుతుంది.

## ఊపిరితిత్తులకు అలర్జీ రాకుండా ఉండాలంటే.

- అలర్జీకి కారణం ఏమిటో ముందుగా గుర్తించాలి. దానిని ఎప్పుడూ ఎవయిడ్ చేయాలి.
- కొన్ని రకాల అలర్జీలను డీ సెన్సిటైజ్ చేయొచ్చు. అలా చేయాలంటే మందులు వాడుతూ డాక్టర్లు చెప్పినవి తింటూ వాళ్లు చెప్పిన జాగ్రత్తలు పాటించాలి.
- ఇమ్యూనిటీని ఇంప్రూవ్ చేసుకోవాలి.
- వయసు, ఎత్తుకు తగిన బరువు ఉండాలి.
- హెల్దీగా ఉండేందుకు బ్యాలెన్స్ డైట్ తీసుకోవాలి బరువు పెరగకుండా ఉండే తిండి తినాలి.
- ఒబెసిటి ఉంటే ఇతర సమస్యలు ఉంటాయి
- వ్యాయామం చేస్తూ ఆహారంలో మార్పులు చేసుకోవాలి
- వ్యాయామం చేస్తూ శారీరక శ్రమ ఉండే పనులు చేస్తూ శరీరాన్ని దృఢంగా ఉండేలా చూసుకోవాలి.
- కొన్ని రకాల ఊపిరితిత్తుల సమస్యలకు వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయి. వృద్ధులు. పిల్లలకు అవి అవసరాన్ని బట్టి ఇవ్వొచ్చు.
- టీబీ, న్యుమోనియా, ఫ్లూకి వ్యాక్సిన్లు తీసుకోవాలి.
- ఫ్లూకి ప్రతి ఏడాది వ్యాక్సిన్ తీసుకోవాలి. ముఖ్యంగా వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్న ముసలివారికి ఆరు నెలల కంటే ఎక్కువ వయసున్న పిల్లలకు ఇవ్వాలి..
- స్మోకింగ్ కారణమైతే మానేయాలి.
- మానలేకపోతే డీ ఎడిక్షన్ మందులు వాడి అయినా సరే స్మోకింగ్ మావేయాలి.



# ఆధ్యాత్మికం : మహా భారత యుద్ధంలో 13వ రోజు ఏం జరిగింది.. ఆ రోజు అర్జునుడికి శ్రీ కృష్ణుడు ఏం చెప్పాడు..!


మహాభారత యుద్ధంలో పదమూడే రోజు పద్మవ్యూహంలోకి ప్రవేశించిన అభిమన్యుడు ప్రాణాలు విడుస్తాడు. కన్నకొడుకు కన్ను మూశాడని అర్జునుడు తీవ్రంగా ఏడుస్తాడు. ఆవేశంతో తన కొడుకు చావుకి కారణమైన దుశ్శల భర్త జయద్రథుడ్ని చంపేస్తాడు. అయినా అర్జునుడి ఆవేదన తీరలేదు. అప్పుడు సర్వజ్ఞుడూ, సాక్షాత్తూ భగవానుడైన శ్రీకృష్ణుడిని ఆశ్రయిస్తాడు. కృష్ణా .. ఆనాడు గురుదేవులైన సాందీవుడి కుమారుడిని మీరు రక్షించారు కదా....నాకూ పుత్రబిక్ష పెట్టు గోవిందా.... అని ఏడుస్తూ వేడుకుంటాడు. యుద్ధం మొదలయ్యే ముందే పార్థునికి భగవద్గీత బోధించాను కదా..అన్నీ విన్నాడు...ఊ కొట్టాడు. అయినా పుత్రవాత్సల్యంతో విలవిలలాడుతున్నాడే అని ఆశ్చర్యపోతాడు శ్రీకృష్ణుడు. వెంటనే పుట్టినవారు గిట్టక తప్పదని జాతస్య హి ధ్రువే మృత్యుః మరోసారి గుర్తు చేస్తాడు

ఈ లోకంలో ఎవరూ శాశ్వతం కాదని ఎంత చెప్పినా.. కడుపు శోకం అర్జునుడు తన కర్తవ్యం మరిచిపోయేలా చేసింది. అభిమన్యూ .. అభిమన్యూ అని ఆపకుండా ఏడుస్తున్న అర్జునుడికి ప్రత్యక్షంగా పాఠం చెప్పాలనుకున్నాడు కృష్ణుడు. వెంటనే ఒక మాయ చేస్తాడు. సరే అర్జునా! నిన్న స్వర్గలోకానికి తీసుకెళ్తాను. నీ అభిమన్యుడిని నువ్వే ఈ భూలోకానికి తీసుకొచ్చుకో అన్నాడు. సంతోషంతో అంగీకరించి. కృష్ణుడితో కలిసి స్వర్గానికి వెళ్లాడు.

**ఎవరు నువ్వు?**

స్వర్గంలో యువరాజు కిరీటం పెట్టుకొని.. ఠీవీగా కూర్చొని రాచకార్యాల్లో మునిగి ఉన్నాడు అభిమన్యుడు. అది చూసిన అర్జునుడు ఆమితానందంతో కొడుకు దగ్గరికి పరిగెత్తుకెళ్లాడు. పుత్రా అభిమన్యూ ... భూలోకానికి వెళదాంరా అంటాడు. అభిమన్యుడు ఆశ్చర్యపోతూ ఎవరు నువ్వు... నేను నీతో భూలోకానికి రావడం ఏంటి? అన్నాడు. నేనవరో తెలియదా ? నేను నీతండ్రిని అంటాడు. నీవెవరో నా కసలు జ్ఞాపకమే లేదు.... ఎన్నో జన్మలు ఎత్తాను. ..నీవు ఏ జన్మలో తండ్రివో ? నేను పోషించిన పాత్రలు చాలు నీతో రాలేను... వెళ్లిపో అంటాడు. అప్పుడు అర్జునుడికి కనువిప్పు కలిగింది. మౌనంగా మాధవుడితో కలిసి భూలోకానికి పయనమవుతాడు.

**మన దారి వంటి?**




ప్రతీ మనిషి అర్జునుడిలాగే మమకారాల మాయలో పడి అసలు రహస్యాన్ని మరిచిపోతున్నాడు. అందుకే భజగోవిందం చెప్పేటప్పుడు ఆది శంకరాచార్యుడి శిష్యుడు సురేంద్రడు నువ్వెవరో ? నేనెవరో ? అని ప్రశ్నించుకోమంటాడు. నువ్వెవరు ? నేనెవరిని ? నేను ఎక్కడి నుంచి వచ్చాను ? నా తల్లి ఎవరు? నాతండ్రి ఎవరు? నిస్సారమైన కలలాంటి ఈ ప్రపంచాన్ని పక్కనపెట్టి ఆలోచించమంటాడు.

ఇదంతా ఒక పెద్ద కల అని.. నిజమేంటో తెలుసుకొని నడుచుకోమంటాడు. నేనేవరు! అని ప్రశ్నించుకుంటూ ముందుకు సాగిపోవడమే జీవితంలో అన్ని సమస్యలకు పరిష్కారం అని రమణ మహర్షి చెప్తుండేవారు. ఇలా ఎప్పటికప్పుడు అనుబంధాలను ఎలాంటి దాపరికం లేకుండా విశ్లేషించుకుంటూ పోతే, ఒక్కొక్కటి దారపు పోగుల్లా విడిపోయి వాటి అసలు స్వరూపం అర్థమవుతుంది. అప్పుడు ఈ కష్టసుఖాలు, రాగద్వేషాలు, జయాపజయాలన్న కాలంలో పుట్టి.. కాలంలో కలిసి పోయేవిగా ఓ కలలా తోస్తాయి. ఏకాంతంలోకి వెళ్లి కాసేపు ఈ ప్రపంచాన్ని పక్కన పెట్టి అసలు మనమేంటి? మనం నడుస్తున్న దారి ఏంటి? అని ఆత్మ పరిశీలన చేసుకుంటే చాలు... జీవితంలో ఏ అలజడి ఉండదు. దీనికి సాధనలేంచేయనక్కరలేదు. కేవలం కళ్ల ముందు జరుగుతున్న వాటిని చూసి అంతర్మథనం చేసుకుంటే చాలు.

**తిరిగే జీవనచక్రం**

చావు, పుట్టుకల ఈ జీవన చక్రం ఎందుకిలా తిరుగుతుందో.... అని ఎవరికీ వాళ్లు ప్రశ్నించుకోవడం లేదు. అసలు మనం ఎందుకు ఇన్ని బంధ'నాల్లో చిక్కుంటున్నాం అని అలోచించి అర్ధం చేసుకోవడం లేదు. ఇలా ఆలోచించడం మొదలు పెడితే ఈ మాత్రం ప్రశాంతంగా కూడా ఉండలేమేమో అనే భయంతో చాలామంది సంసార సాగరంలో కప్పల్లా ఈదుతూ ఏ తీరం చేరకుండా మునిగిపోతున్నారు. నిజంగా అలా ఆలోచిస్తూ పోతే తాము సాధించామనుకుంటున్నవన్నీ చిల్లిగవ్వల్లా అనిపిస్తాయన్న భయంతోనే అటువైపు ఆలోచన చేయడం మానేశారు. కానీ, ఎప్పుడో ఒకప్పుడు ఆ చిల్లిగవ్వను జారవిడుచుకోక తప్పదు. అలా ఏదో జరిగిపోయాక పశ్చాత్తాప పడి వైరాగ్యం పెంచుకోవడం కన్నా.. ముందే వివేకంతో మెలగడం మంచిదని భజగోవిందం బోధిస్తోంది.

**మరీమీరితే మనస్తాపం**

దురదృష్టవశాత్తూ ఈ ఆధునిక ప్రపంచంలో ... సుఖాలు ఏకాంతం నుంచి మనుషుల్ని దూరం చేస్తున్నాయి. ఎప్పుడూ ఏదో ఒక వ్యసనం లోనో, వ్యాపకంలోనో పొద్దుపుచ్చేలా చేస్తున్నాయి. తన నిజవాసనేమిటో? నిజ గమ్యమేమిటో తెలియకుండా కళ్లకు గంతలు కట్టి పరుగులు తీయిస్తున్నాయి. అశాశ్వతమైన అనుబంధాలు .. ఆనందం లాగా భ్రమలు కల్పిస్తున్నాయి. అల్పమైన వాటికోసం అపురూపమైనవి జారవిడుచుకునేలా ప్రలోభపెడుతున్నాయి. అందుకే గౌతమ బుద్ధుడు అల్పమైన సుఖాన్ని వదులుకోవడం. వల్ల అధికమైన సుఖం కలుగుతుంది అనుకున్నప్పుడు బుద్ధిమంతుడివై సుఖం మీద దృష్టితో అల్పసుఖాన్ని విడిచిపెట్టు అని అంటాడు.

**భగవంతుడే నిత్యం**

జీవితంలో భయంకరమైన విషయాల్ని చూసినప్పుడు వైరాగ్యం ఎవరైనా పొందుతారు. అది సహజమే అందులో గొప్పతనం ఏముంది? ఒకసారి దీని గురించి ఎవరికి వాళ్లే ఆలోచించుకోవాలి. కాలం అన్నింటినీ తనలో కలిపేసు కుంటుందనే సత్యాన్ని గుర్తుంచుకుని రోజూ ఆత్మీయుల విషయంలో అప్రమత్తంగా ఉండాలి.

అందుకే భగవంతుడే నిత్యం, మిగిలినవన్నీ అనిత్యం జీవులు, ప్రపంచం, ఇల్లూ వాకిలీ పిల్లాజెల్లా అన్నీ గారడీలే. అతడు కర్రతో డోలును వాయిస్తూ.. క్షూ.. క్షూ,,, మంత్రకాళీ! రండి.... .గారడీ చూడండి అంటూ ఉంటారు. రండి... ఈ కుండ మూత తీయండని ప్రేక్షకులతో అంటాడు. మూత తీయగానే కుండలో నుంచి చాలా పక్షులు ఆకాశంలోకి ఎగిరిపోతాయి. కానీ, గారడీ వాడే సత్యం.. నిత్యం .. వాడు చేసే గారడీ ఇంతా అనిత్యం. అనిత్యం అనేది అప్పటికప్పుడు ఉంటుంది. అంతలోనే మాయమవుతుంది అనేవారు రామకృష్ణ పరమహంస .

ప్రపంచంలో అందాలు ప్రేమలు, సుఖాలు అన్నీ ఈశ్వరచ్ఛాయలే. వాటితోనే ఆకర్షిస్తాడు. తనని గుర్తించేలా చేస్తాడు. ఆకర్షణలే మానవుడి అభివృద్ధికి అడ్డంకులవుతాయి. అదే మాయ గీతాంజలిలో విశ్వకవి కవీంద్రనాథ్ ఠాగూర్ అంటాడు. మాయని ఛేదించుకోవాలంటే మళ్లీ పరమ ప్రభువు పాదాలనే ఆశ్రయించాలి. విచారణ కన్నా ముందు ఆయనపై విశ్వాసాన్ని పెంచుకోవాలి అంటారు మహర్షులు.

ఎవరితోనూ మితిమీరిన మానసికానుబంధాన్ని పెంచుకోకూడదు. వాళ్లే లోకం అనుకోకూడదు. అలా దశరథుడు లేకలేక కలిగిన కొడుకు శ్రీరామచంద్రుడిపై విపరీతమైన మమకారాన్ని పెంచుకున్నాడు. కానీ, కాలం కైక రూపంలో మమకారంపై కాటేసింది. ఇలా పరిమితులు మించి ప్రేమ పరిధులు దాటుతున్న ప్రతి సందర్భంలోనూ నేనెవరు? వారెవరు? అని ప్రశ్నించుకుంటూ ఉండాలి. కోరికను పెంచుకున్న ప్రతి వ్యక్తినీ కనికరం లేకుండా వాళ్ల నుంచి లాగేసుకోవడమే కాలపురుషుడి పని! సముద్ర కెరటం హఠాత్తుగా వచ్చి, పసిపిల్లాడు తీరంలో ఇష్టంగా కట్టుకున్న ఇసుక గూటిని తనలో కలిపేసుకున్నట్టు, కాలం మనకు ఇష్టమైనవాటిని అన్నింటినీ నిర్దాక్షిణ్యంగా తనలో కలిపేసుకుంటుంది.

# మద్యం షాపుల్లోనూ... మహారాణులే...

**విజయవాడ, అక్టోబరు 15, పెన్ పవర్:** మహిళలు.. మహారాణులు.. మహిళలు అన్ని రంగాలలో రాణించాలన్నదే మహనీయుల లక్ష్యం. అందుకు తగ్గ రీతిలో మహిళలు నేటి కాలంలో అన్ని రంగాలలో రాణిస్తున్నారనే చెప్పవచ్చు. అయితే మద్యం మాట ఎత్తితే చాలు.. చాలా వరకు మహిళలు మా కుటుంబాలు బుగ్గి పాలవుతాయని అంటుంటారు. కానీ ఏపీ కొత్త మద్యం పాలసీ అమలులోకి తెచ్చేందుకు చేపట్టిన లాటరీలో మహిళలకు కూడా జాక్ పాట్ తగిలింది. ఇదొక వ్యాపార మార్గంగా చూస్తే ఆ మహిళలకు అదృష్టం వరించినట్లే.ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక.. నూతన మద్యం పాలసీ తీసుకొస్తామని హామీ ఇచ్చింది. అదే రీతిలో నూతన మద్యం విధానం కోసం దరఖాస్తులను ఆహ్వానించింది. అంటే ఆయా జిల్లాలలో మొత్తం ఎన్ని వైన్ షాపులు ఏర్పాటు చేస్తారో ప్రకటన జారీ చేసి.. ప్రతి ఒక్క దరఖాస్తుకు రూ. 2 లక్షలు చెల్లించాలని తెలిపి.. దరఖాస్తులను స్వీకరించింది. దీనితో 3396 మద్యం దుకాణాలకు మొత్తం 89,882 దరఖాస్తులు రాగా.. దరఖాస్తు ఫీజు ద్వారా ప్రభుత్వానికి రూ. 1797.64 కోట్ల ఆదాయం సమకూరింది. ఇక ముందుగా చెప్పినట్లుగా లాటరీ పద్ధతి ప్రకారం నేడు షాపుల ఎంపిక ప్రక్రియను కూడా అధికారులు పూర్తి చేశారు. ఈ లాటరీ పద్ధతిపై వైసీపీ నుండి పలు విమర్శలు వస్తుండగా.. వాటికి తావులేకుండా ప్రభుత్వం పటిష్ట ఏర్పాట్లు చేపట్టింది.కాగా దరఖాస్తు చేసుకున్న వారి ముందు ఒక్కొక్క లాటరీ తీసి.. ఎన్నికల్లో విజేతను ప్రకటించినట్లుగా.. అధికారులు కూడా ఆ షాప్ లాటరీలో ఎవరికి వరించిందో వారి గట్టిగా చెప్పారు. అయితే ఈ రెండు జిల్లాలలో మాత్రం పేర్లు పలికిన వెంటనే అందరూ షాక్ కు గురయ్యారు. దానికి కారణం ఎవరి పేరు తీసినా.. మహిళల పేర్లే. అదృష్టం అంటే వీరిదే.. అదే ఎన్ని దరఖాస్తులు వచ్చినా? అలా ఇలా కలియ తిప్పినా.. అక్కడ మహిళలకే అదృష్టం వరించింది.ఎన్టీఆర్ జిల్లాలో కూడా మద్యం షాపుల కోసం లాటరీ నిర్వహించారు అధికారులు. ఇక్కడ జరిగిన లాటరీ పద్ధతి ఎంపికలో ఏకంగా 16 మద్యం షాపులను మహిళలు దక్కించుకోవడం విశేషం. అంతేకాదు కృష్ణా జిల్లాలో ఏడు మద్యం షాపులను కూడా మహిళలే దక్కించుకున్నారు. దీనితో ఆ మహిళల ఆనందానికి అవధుల్లేవు. అయితే ఎన్టీఆర్ జిల్లాలో 16 షాపులు మహిళలకు కైవసం కావడం విశేషం కాగా.. లాటరీలో షాపులు దక్కని వారు సైలెంట్ అయ్యారు.ఇలా బిజినెస్ రూపంలో ఆలోచించిన మహిళలు.. మద్యం వ్యాపారంలో కూడా ముందడుగు వేయగా.. వారి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగాలని కోరుకుందాం అంటున్నారు అధికారులు. ఇది ఇలా ఉంటే ప్రకాశం జిల్లాలో మాత్రం ఓ వైపు లాటరీ పద్ధతి సాగుతుండగా.. మరో వైపు మద్యం నూతన పాలసీని రద్దు




చేయాలని నిరసన తెలపడం మరో విశేషం. చివరకు నిరసన తెలుపుతున్న వారిని పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా అదుపులోకి తీసుకున్నారు. చివరగా.. మద్యం షాపు దక్కించుకున్న మహిళలకు.. బెస్ట్ ఆఫ్ లక్ చెప్పేద్దాం.. తప్పేముంది వ్యాపార మార్గంగా ఆలోచిస్తే చెప్పండి !

**లాటరీల్లో పదనిసలు**

శ్రీకాకుళం జిల్లాలో లాటరీ సందర్భంగా గందరగోళం చోటు చేసుకుంది. అంబేడ్కర్ ఆడిటోరియంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పర్యవేక్షణలో లక్కీ డ్రా జరుగుతుండగా.. ఆమదాలవలస సర్కిల్ పరిధిలోని 42వ మద్యం షాపు విషయంలో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. ఈ దుకాణానికి సంబంధించిన డ్రాలో 9వ నెంబర్ వస్తే దాన్ని అధికారులు పొరపాటున 6వ నెంబర్ అని మైక్‌లో బహిరంగంగా అనౌన్స్ చేశారు. దీంతో 6వ నెంబర్ దరఖాస్తుదారుడు సంబరపడ్డాడు. అయితే, అది 6ను తిప్పితే 9 అవుతుందని.. దాన్ని క్రాస్ చెక్ చేయాలని అధికారులను కోరగా.. అది 9 అని తేలింది. దీంతో మళ్లీ అధికారులు వెంటనే 9వ నెంబర్ అని ప్రకటించారు. దీంతో 6వ నెంబర్ వ్యక్తి తీవ్ర నిరాశకు గురయ్యాడు.ఇదే క్రమంలో అధికారులు కావాలనే నెంబర్ మార్చేశారంటూ వారితో వాగ్వాదానికి దిగాడు. తోటి దరఖాస్తుదారులు సైతం అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్యం షాపుల కోసం ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నామని.. ఇలాంటి సమయంలో ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎలా అంటూ మండిపడ్డారు. అనంతరం అధికారులు ఆందోళనకారులకు జరిగింది వివరించి సద్దిచెప్పారు. దీంతో వారు శాంతించగా లాటరీ ప్రక్రియ యథావిధిగా సాగింది. అటు, రాష్ట్రవ్యాప్తంగా లక్కీడ్రా ప్రక్రియ విజయవంతంగా ముగిసింది. లాటరీల్లో దుకాణాలు దక్కించుకున్న వారు నగదు సమీకరించుకునే పనిలో పడ్డారు. ఈ లాటరీలో కొందరి పంట పండింది. బీజేపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు సందిరెడ్డి ఏకంగా 5 దుకాణాలను దక్కించుకున్నారు. పుట్టపర్తిలో కలెక్టర్ చేతన్ ఆధ్వర్యంలో లాటరీ తీయగా.. ధర్మవరం మున్సిపాలిటీ దుకాణం 1, 4.. ధర్మవరం రూరల్‌లో 12, ముదిగుబ్బ మండలంలో 19, బత్తలపల్లి మండలంలో 14వ నెంబర్ దుకాణాలు ఆయనకు వచ్చాయి. ఒకే వ్యక్తికి ఐదు దుకాణాలు రావడం నిజంగా అదృష్టమేనని అంతా చర్చించుకుంటున్నారు.అటు, రాష్ట్రంలో బుధవారం నుంచి కొత్త మద్యం విధానం అమల్లోకి రానుంది. లాటరీ కేంద్రాలు జన జాతరను తలపించాయి. దరఖాస్తు ఫీజు ద్వారా రూ.1797.64 కోట్ల ఆదాయం వచ్చింది. ఎక్కువ దుకాణాలు తిరుపతి జిల్లాలో ఉంటే అతి తక్కువ అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉన్నాయి. తిరుపతి 227 దుకాణాలకు అధికారులు నోటిఫికేషన్ ఇచ్చారు. అల్లూరి సీతారామారాజు జిల్లాలో 40 మాత్రమే దుకాణాలు ఉన్నాయి. పోటీ ఎక్కువ ఎన్టీఆర్ జిల్లాలో ఉంటే తక్కువ అనంతపురం జిల్లాలో ఉంది. డ్రాలో దుకాణం దక్కించుకున్న వ్యాపారులు 24 గంటల్లో లైసెన్స్ ఫీజు చెల్లించాలి. ఈ నెల 15న ప్రైవేట్ వ్యక్తులకు మద్యం దుకాణాలను అప్పగించనుంది. 16వ తేదీ నుంచి నూతన మద్యం విధానం అమల్లోకి రానుంది. రాష్ట్రంలో అన్ని బ్రాండ్ల బ్రాండెడ్ మద్యం అందుబాటులోకి రానుంది. రూ.99కే క్వార్టర్ మద్యం లభించేలా ఎమ్మార్పీలు నిర్ణయించారు.

# స్వరూపనంద భూములు వెనక్కి..?

**విశాఖపట్టణం, అక్టోబరు 15, పెన్ పవర్:** గత ఐదేళ్లలో మార్మోగిన పేరు స్వామి స్వరూపానంద. విశాఖ శారదా పీఠానికి చెందిన స్వరూపానంద గత ఐదేళ్ల కాలంలో రాజ గురువుగా మారిపోయారు. 2019లో జగన్ అధికారంలోకి రావడానికి స్వరూపానంద చేసిన యాగాలే కారణమని వైసిపి నేతలు విశ్వసించారు.గత ఐదేళ్లుగా శారదా పీఠానికి క్యూ కట్టారు. పర్వదినం నాడు జగన్ ఆగమేఘాలపై విశాఖ శారదా పీఠంలో వాలిపోయేవారు.అటు స్వామిజీ సైతం రాష్ట్ర ప్రభుత్వ ఆగమ సలహాదారుడిగా వ్యవహరించేవారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో చేర్పులు మార్పులు కూడా చేయించినట్లు ఆరోపణలు ఉండేవి. ఏడాదిలో రెండుసార్లు అయినా జగన్ విశాఖలోని శారదా పీఠాన్ని సందర్శించేవారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో విశాఖ శారదా పీఠానికి ఎంతో ప్రాముఖ్యత ఉండేది. అక్కడ జరిగే ప్రతి కార్యక్రమానికి రాష్ట్రంలో పేరు మోసిన వైసీపీ నేతలు వచ్చేవారు. అయితే ఎన్నికల్లో జగన్ ఓడిపోవడంతో స్వామిజీ కనిపించకుండా పోయారు. అయితే ఒకసారి మాట మార్చారు కూడా. తాను అభిమానించే నేతల్లో చంద్రబాబు ఒకరు చెప్పుకొచ్చారు. మంచి పాలనా దక్షుడిగా కొనియాడారు. అయితే ఇటీవల టీటీడీ లడ్డు వివాదం జాతీయ స్థాయిలో ప్రకంపనలు రేపింది. దేశంలో హిందూ ధార్మిక సంఘాల ప్రతినిధులు, స్వామిజీలు ఖండించారు. కానీ స్వరూపానంద మాత్రం ఎక్కడా కనిపించలేదుఅయితే స్వరూపానంద కేవలం ఏపీ ప్రభుత్వానికి మాత్రమే రాజ గురువు కాదు. తెలంగాణలో కెసిఆర్ కు సైతం రాజ గురువుగా వ్యవహరించారు. వాస్తవానికి 2014 ఎన్నికలకు ముందు కెసిఆర్ స్వరూపానంద నేతృత్వంలో యాగాలు చేశారు. అధికారంలోకి రాగలిగారు. 2018 ఎన్నికల్లో కూడా అంతే. ఎన్నికలకు ముందు స్వామిజీ యాగం చేశారు. రెండోసారి కెసిఆర్ అధికారంలోకి రాగలిగారు. అప్పుడే తన సన్నిహితుడు స్నేహితుడైన జగన్ కు విన్నవించారు కేసీఆర్. కెసిఆర్ ద్వారా స్వామిజీకి జగన్ దగ్గరయ్యారు. అయితే ఈ ఎన్నికల్లో ఇప్పుడు ఇద్దరూ ఓడిపోవడంతో స్వామిజీ కనుమరుగైపోయారు.అయితే ఆ మధ్యన చంద్రబాబుకు పొగడ్తల వెనుక విశాఖలో శారదా పీఠం భూములు ఉన్నట్లు తెలుస్తోంది. జగన్ హయాంలో భీమిలి బీచ్ సమీపంలో.. విశాఖ శారదా పీఠానికి 15 ఎకరాల భూమిని కేటాయించారు. అక్కడ వైదిక యూనివర్సిటీ ఏర్పాటుకు స్వామిజీ కోరడంతో భూమిని కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. కేవలం నామమాత్రపు ధరగా లక్ష రూపాయలు తీసుకొని 15 ఎకరాల భూమిని కేటాయింపులు చేశారు. బహిరంగ మార్కెట్లు ఆ భూముల ధర 225 కోట్లు గా ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై టిడిపి, జనసేన ఆందోళనలు కూడా చేశాయి. అయితే అప్పట్లో జగన్ సర్కార్ మొండిగా ముందుకెళ్లింది. దీనికి తోడు అదే భూమిని కమర్షియల్ గా మార్చుకుంటానని జగన్ సర్కార్ కు దరఖాస్తు చేసుకున్నారు స్వామిజీ. కానీ ఇంతలోనే ప్రభుత్వం మారిపోయింది. దీంతో చంద్రబాబుకు స్వామిజీ పొగడ్తల వెనుక కారణం అదేనని తెలుస్తోంది. కానీ త్వరలో చంద్రబాబు సర్కార్ స్వామిజీకి షాక్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఎంతో విలువైన ఆ భూమిని వెనక్కి తీసుకోనున్నట్లు సమాచారం. అదే జరిగితే స్వామిజీ ఎలా స్పందిస్తారో చూడాలి.

# షర్మిళ రాజకీయం షురూ...

**కడప, అక్టోబరు 15, పెన్ పవర్:** వైయస్ షర్మిళ అంటే తెలియని వారుండరు. నేటి రాజకీయాల్లో ఈమె మాట ఎప్పుడూ వినిపిస్తూనే ఉంది. ప్రస్తుతం ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఉన్న వైయస్ షర్మిళ .. తన రాజకీయ భవిష్యత్ కోసం వడివడిగా అడుగులు వేస్తున్నారనే చెప్పవచ్చు. అయితే పొలిటికల్ ఫ్యామిలీ నుండి వచ్చినా షర్మిళ గురి.. ఏకంగా సీఎం సీటు అయినప్పటికీ ఆ అదృష్టాన్ని



చెల్లెలిని రంగంలోకి దింపింది కాంగ్రెస్ అధిష్టానం. ఏపీ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ప్రకటించి.. ఆల్ పొలిటికల్ పార్టీస్ కి షాకిచ్చిందని చెప్పవచ్చు.ఇటీవల జరిగిన ఎన్నికల సమయంలో అన్ని నియోజకవర్గాలలో కాంగ్రెస్ అభ్యర్థులను నిలబెట్టడంలో షర్మిళ విజయవంతమయ్యారు. కడప ఎంపీగా బరిలో

పరిక్షించుకోవడానికి ఇంకా సమయం ఉంది. అప్పటిలోగా తాను బలాన్ని పెంచుకోవాలని, ఏపీలో నెంబర్-2 పార్టీగా కాంగ్రెస్ ఉండాలన్న భావనతో షర్మిళ ముందడుగు వేస్తున్నా.. అది ఫలించేనా లేదా అన్నది ఎన్నికల సమయంలో పరిస్థితులను బట్టి చెప్పవచ్చని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం.ఏపీలో కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేతబట్టిన షర్మిళ.. దివంగత ముఖ్యమంత్రి వైయస్సార్ కుమార్తెగా రాష్ట్ర ప్రజలందరికీ సుపరిచితమే. తన అన్న వైయస్ జగన్ వైసీపీని ఏర్పాటు చేసిన సమయంలో షర్మిళ బ్యాక్ బోన్ అని చెప్పవచ్చు. జగన్ అరెస్ట్ సమయంలో.. నేనున్నా అంటూ రాష్ట్ర పాదయాత్ర నిర్వహించారు ఆమె. ఆ సమయంలో వైసీపీ నెంబర్-2 నేత షర్మిళ అనుకున్నారు అంతా. కానీ పార్టీ అధికారంలోకి రాగానే ఆమె సైడ్ అయ్యారు అలాగే సైలెంట్ అయ్యారు.పొలిటికల్ గా రాణించాలని, ప్రజాసేవలో ఉండాలనే భావన ఉన్న షర్మిళ.. అనూహ్యంగా తెలంగాణలో కొత్త పార్టీ స్థాపించారు. మారిన రాజకీయ పరిణామాలతో ఆమె కాంగ్రెస్ వైపుకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక్కడే కాంగ్రెస్ వేసిన వ్యూహం ఫలించిందని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. ఏపీలో అధికారంలో ఉన్న జగన్, ఎదురుతిరిగి పార్టీ ఏర్పాటు చేసుకోగా.. అన్నకు పోటీగా నిలిచిన షర్మిళ దురదృష్టవశాత్తు ఓటమి చవిచూసినా.. గట్టిపోటీ ఇచ్చారని చెప్పవచ్చు. నెక్స్ట్ ఎలక్షన్స్ సమయానికి తనదైన శైలిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకొని.. తన బలం నిరూపించుకొనేందుకు షర్మిళ ఇప్పటి నుండే పావులు కదుపుతున్నారని పొలిటికల్ టాక్.11 స్థానాలకు పరిమితమైన వైసీపీ.. ప్రజల్లోకి వెళ్లేందుకు ఇప్పటి నుండే గ్రామాల బాట పట్టే అవకాశం ఉంది. దీనికి కారణం పార్టీ వలసల నివారణే అన్నది పొలిటికల్ విశ్లేషకుల అంచనా. వైసీపీ నుండి కాంగ్రెస్ లోకి వలసలు అంత ఈజీ కానప్పటికీ.. చాలా వరకు వైసీపీ నేతలు కాంగ్రెస్ వైపుకు చూస్తున్నారని, కానీ ఎన్నికలకు రెండేళ్లు ముందు పార్టీ తీర్థం పుచ్చుకొనే అవకాశం ఉందని కాంగ్రెస్ నాయకులే తెలుపుతున్నారు. అయితే ఇటీవల కూటమి, వైసీపీపై విమర్శనాస్త్రాలు సంధిస్తున్న షర్మిళ.. సైలెంట్ గా అన్ని నియోజకవర్గాల్లో పార్టీ క్యాడర్ బలం పెంచుకొనే పనిలో ఉన్నారట. ఎలాగైనా నెక్స్ట్ ఎన్నికల సమయానికి తాను అనుకున్న టార్గెట్ చేరుకోవాలని భావిస్తున్న షర్మిళ.. కోరిక నెరవేరుతుందా.. లేదా వేచి చూడాలి. అప్పటిలోగా రాజకీయ ముఖచిత్రంలో ఎన్ని మార్పులు జరుగుతాయో కదా..

# వాటాలు ఇవ్వాల్సిందే జేసీ ప్రభాకరరెడ్డి హుకుం

**అనంతపురం, అక్టోబరు 15, పెన్ పవర్:** టీడీపీ నేత, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పేకాట క్లబ్‌లు, ఇసుక వ్యాపారం చేసేవారు వారి సంపాదనలో 15 శాతం కమిషన్ ఇవ్వాలని హెచ్చరించారు. ఇదంతా నియోజకవర్గ అభివృద్ధికి వినియోగించాలన్నారు. తాడిపత్రి నియోజకవర్గ అభివృద్ధికి తాను 20 శాతం డబ్బులు ఖర్చు చేస్తానని, తనకు ఒక్క రూపాయి కూడా వద్దన్నారు. దశాబ్దాల నుంచి తాము రాజకీయాల్లో ఉన్నామని, ప్రజలు తమకు అండగా ఉన్నారని.. నియోజకవర్గ అభివృద్ధి ఇలాంటివి తప్పదన్నారు. వారితో పాటు మద్యం షాపు నిర్వాహకులు తనకు 35 శాతం కమిషన్ ఇవ్వాలని హుకూం జారీ చేయడంపై స్థానికంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్ర రాజకీయాల్లో తాడిపత్రి రాజకీయాలు వేరయా అంటున్నారు.ఓవైపు మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడ్రిపత్రిలోకి రాలేకపోతున్నారు. మరోవైపు జేసీ వర్గీయులు నియోజకవర్గంలో కొత్త రూల్స్ పెడుతున్నారు. రాజకీయ ప్రత్యర్థులు తాడిపత్రిలో లేకుండా ఉండాలంటూ గతంలోనే జేసీ ప్రభాకర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు అభివృద్ధి పేరుతో కమిషన్లు ఇవ్వాలని నేరుగా అడగడం నియోజకవర్గంలో హాట్ టాపిక్ అవుతోంది. కమిషన్లుగా తీసుకున్న డబ్బును తాడిపత్రి నియోజకవర్గ అభివృద్ధికి ఖర్చు చేయడం ఏంటని స్థానికులతో పాటు వైసీపీ శ్రేణులు ఆశ్చర్యపోతున్నాయి. అనంతపురం జిల్లాలోని 14 నియోజకవర్గాల్లో తాడిపత్రి నియోజకవర్గం కాస్త వెరైటీ అని చెప్పవచ్చు. అక్కడ రాజకీయాలు భిన్నంగా ఉంటాయి. టీడీపీకి చెందిన నాయకులు, తన అనుచరులే ఇసుక దోచుకుంటున్నారని తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి ఇటీవల ఓ వీడియో విడుదల చేశారు. పైగా ఆయన కుమారుడు ప్రస్తుత ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి కావడంతో ప్రభుత్వంపై విమర్శలు కూడా వచ్చాయి. గడిచిన అయిదేళ్లుగా తనకు అండగా నిలిచిన నాయకులు, ఇప్పుడు తాడిపత్రిలో ఇసుకను అక్రమంగా దోచుకుని జేబులు నింపుకుంటున్నారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వంలో ఇసుక తవ్వకాలపై చర్యలు తీసుకోవాలంటూ తాను గ్రీన్ ట్రైబ్యునల్, హైకోర్టులు, అధికారుల చుట్టూ తిరిగి పోరాటం చేస్తే.. ఇప్పుడు తన అనుచరులే ఇసుక దందా చేస్తున్నారని వీడియో రిలీజ్ చేశారు. తాడిపత్రి నియోజకవర్గంలో దాదాపు 2.5 లక్షల మంది ఉంటే, కేవలం 25 మంది ఇసుక దందా చేసి దోచుకుంటున్నారని జేసీ ప్రభాకకర్ రెడ్డి ఆరోపించారు. మీ దందా, ఇసుక అక్రమరవాణా మరెక్కడైనా చేసుకోండి, కానీ నా నియోజకవర్గంలో కనుక కనిపిస్తే మీ టిప్పర్ బండ్లు ఇక బయటకు కూడా రావని టిప్పర్ ఓనర్లను సైతం హచ్చరించారు. తాడిపత్రిలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న టిప్పర్లపై కేసులు పెట్టాలని ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి సీఐ లక్ష్మీకాంత్ రెడ్డికి ఫోన్ చేశారు. అయితే తమకు విషయం వదిలేస్తే, చట్టప్రకారం కేసులు నమోదు చేస్తామని, ఎప్పుడేం చేయాలేం మీరు చెబుతారా అని సీఐ అడగటంతో వివాదం మొదలైంది. అది చివరికి సీఐ వర్సెస్ ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డిగా మారింది. సీఐకి మద్దతు తెలిపాల్సిన పోలీసు ఉన్నతాధికారులు సైతం అందుకు భిన్నంగా సీఐతో ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డికి క్షమాపణలు సైతం చెప్పించారు. దాంతో రాష్ట్రంలో ఇది సపరేట్ నియోజకవర్గం అని తాడిపత్రిపై మరోసారి చర్చ జరుగుతోంది.

## మరో వివాదంలో కోనేటి

**తిరుపతి, అక్టోబరు 15, పెన్ పవర్:** సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంకు కాలం కలిసి రాలేదా? ఏదో విధంగా ఆయనను వివాదాలు చుట్టు ముట్టుతున్నాయా? మళ్లీ వార్తల్లోకి రావడానికి కారణమేంటి? తాజాగా ఆడియో టేప్‌లు ఏం చెబుతున్నాయి? దీనిపై మళ్లీ చర్చించుకోవడం ప్రజల వంతైంది.లేటెస్ట్‌గా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం.. ఓ మహిళతో మాట్లాడిన ఆడియో టేప్ వెలుగులోకి వచ్చింది. నువ్వు చాలా అందంగా ఉన్నావు.. పర్సనాలిటీ చాలా బావుందని వ్యాఖ్యానించారు సదరు ఎమ్మెల్యే. ఈ ఆడియో సోషల్ మీడియా లో వైరల్ అవుతోంది.నెల రోజుల కిందట ఎమ్మెల్యే ఆదిమూలం తనపై అత్యాచారం చేశాడంటూ ఓ మహిళ ముందుకొచ్చింది. అంతేకాదు ఏకంగా వీడియోలు విడుదల చేసింది. ఆ వివాదం ముగియకముందే మరో ఆడియోతో వెలుగులోకి వచ్చారు ఎమ్మెల్యే ఆదిమూలం.సత్యవేడుకు చెందిన టీడీపీకి చెందిన ఓ మహిళా కార్యకర్తను ఎమ్మెల్యే ఆదిమూలం లైంగిక వేధింపుల ఆరోపణలు రావడంతో ఆయనను టీడీపీ హైకమాండ్ సస్పెండ్ చేసింది. ఈ వ్యవహారంలో బాధిత మహిళను న్యాయస్థానం ముందు హాజరై స్వయంగా వివరణ ఇచ్చుకుంది. ఎఫ్ఐఆర్‌లో ప్రస్తావించిన అంశాలన్నీ అవాస్తమని పేర్కొంది. కొద్ది రోజుల కిందట సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తనను వేధిస్తున్నారంటూ టిడిపికి చెందిన ఓ మహిళ నేత ఆరోపించారు. అంతటితో ఆగకుండా తిరుపతిలోని ఓ లాడ్జిలో ఎమ్మెల్యే తనపై లైంగిక దాడి చేశారంటూ సీక్రెట్ కెమెరాతో తీసిన ఫోటోలు, వీడియోను బయటపెట్టారు. ఏకంగా టిడిపి అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన హై కమాండ్ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పై సస్పెన్షన్ వేటు వేసింది. అదే సమయంలో బాధిత మహిళ నేత ఫిర్యాదు మేరకు కేసు నమోదయింది. కోర్టులోకి చేరింది ఈ అంశంఅయితే ఈ కేసు విషయంలో రాజీ పడ్డారు బాధిత మహిళ. తనపై ఎమ్మెల్యే ఆదిమూలం ఎటువంటి వేధింపులకు పాల్పడలేదంటూ ఆమె తరుపు న్యాయవాది లిఖితపూర్వకంగా కోర్టులో తెలియజేశారు. దీంతో కేసు రాజీకి మార్గం ఏర్పడింది. అయితే ఇంతలో అదే ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గొంతుతో కూడిన ఆడియో హల్ చల్ చేస్తోంది. తెగ వైరల్ అవుతోంది. అయితే ఆ గొంతు ఎమ్మెల్యే ఆదిమూలానిదా? కాదా? అన్నది తేలాల్సి ఉంది.బాధితురాలితో తాము రాజీకి వచ్చామని కేసు అవసరం లేదని ఎమ్మెల్యే తరపు అడ్వకేట్ న్యాయస్థానం ముందు చెప్పిన విషయం తెల్సిందే

## కూటమిలో లుకలుకలు...

**విజయవాడ, అక్టోబరు 15, పెన్ పవర్:** కూటమిలో లుకలుకలు ప్రారంభమయ్యాయా? మూడు పార్టీల మధ్య సమన్వయం కొరవడుతోందా? విభేదాలకు దారితీస్తోందా? ఇదే పరిస్థితి కొనసాగితే పూర్తి ధర్మానికి విఘాతం కలగడం ఖాయమా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. ఈ ఎన్నికల్లో కూటమి గెలిచింది. ఏకంగా మూడు పార్టీలు కలిసి 164 అసెంబ్లీ సీట్లు సాధించాయి. మూడు పార్టీలు కలిసి ఉమ్మడిగా ప్రభుత్వాన్ని నడుపుతున్నాయి. జనసేనకు మూడు మంత్రి పదవులు, బిజెపికి ఒక క్యాబినెట్ మినిస్టర్ పదవి దక్కింది. అయితే మరో దశాబ్ద కాలం పాటు పొత్తు ధర్మం కొనసాగాలని చంద్రబాబుతో పాటు పవన్ భావిస్తున్నారు. ఇదే విషయాన్ని ఆ పార్టీల ఎమ్మెల్యేలకు, శ్రేణులకు హితబోధ చేస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లో మూడు పార్టీల శ్రేణుల మధ్య సమన్వయం లోపిస్తే.. అది అంతిమంగా వైసీపీకి ప్రయోజనం చేకూరుస్తుందని హెచ్చరించిన సందర్భాలు ఉన్నాయి. అయితే జనసేన ప్రాతినిధ్యం వహిస్తున్న చోట.. టిడిపి డీలా పడుతోంది. అక్కడ దశాబ్దాల కాలంగా జండా మోసిన టిడిపి శ్రేణులు ఉన్నాయి. వారిని జనసేన ఎమ్మెల్యేలు కలుపుకొని వెళ్లడం లేదన్నది ప్రధాన ఆరోపణ. ఈ తరుణంలో జనసేన ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న చోట ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయి. ఎప్పటికప్పుడు విభేదాలు వెలుగు చూస్తున్నాయి. తాజాగా ఈరోజు ప్రారంభమైన పల్లె పండుగలో రాష్ట్రవ్యాప్తంగా చాలా నియోజకవర్గాల్లో విభేదాల పర్వం బయటపడింది. ముఖ్యంగా కందుల దుర్గేష్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో అయితే టిడిపి శ్రేణులు నిలదీసినంత పని చేశారు. దీంతో ఒక్కసారిగా ఈ అంశం సంచలనంగా మారిందిఈ ఎన్నికల్లో చివరి నిమిషంలో నిడదవోలు నియోజకవర్గ టికెట్ దక్కించుకున్నారు కందుల దుర్గేష్. అటు టిడిపి శ్రేణులు సైతం ఆయన రాకను వ్యతిరేకించాయి. అయితే అధినేత చంద్రబాబు సర్ది చెప్పడంతో సమ్మతించాయి. అయితే అక్కడ టిడిపి శ్రేణులతో మంత్రికి గ్యాప్ ఉంది. ఈరోజు ప్రారంభమైన పల్లె పండుగ కార్యక్రమానికి టిడిపి శ్రేణులకు ఆహ్వానం లేదు. ఈ తరుణంలో నియోజకవర్గంలో పర్యటించిన మంత్రి కందుల దుర్గేష్ ను టిడిపి శ్రేణులు నిలదీసినంత పని చేశాయి. అయితే మరోసారి ఇలా జరగకుండా చూసుకుంటానని కందుల దుర్గేష్ వారికి సముదాయించడం విశేషం.మొన్న ఆ మధ్యన ధర్మవరంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ ను టిడిపి శ్రేణులు అలానే నిలదీసినంత పని చేశాయి. అయితే ఈ ఇద్దరే కాదు. రాష్ట్రవ్యాప్తంగాబిజెపి, జనసేన ప్రాతినిధ్యం వహిస్తున్న 29 అసెంబ్లీ స్థానాల్లో టిడిపి శ్రేణులు ఇదే దూకుడును కనబరుస్తున్నాయి. స్థానిక ఎమ్మెల్యేలతో విభేదిస్తున్నాయి. దీంతో ఒక రకమైన గందరగోళ వాతావరణం కొనసాగుతోంది. పరిస్థితి నివురుగప్పిన నిప్పులా మారుతోంది. రెండు దశాబ్దాల పాటు పొత్తు కొనసాగాలన్న అధినేతల ఆకాంక్షలకు తగ్గట్టు పరిస్థితి లేదు. ఇలానే కొనసాగితే ఇబ్బందికర పరిస్థితులు తప్పేలా లేవు. మరి పార్టీ అధినేతలు ఎలాంటి ఆదేశాలు ఇస్తారో చూడాలి.

## సీఐడి చేతికి హై ప్రొఫైల్ కేసులు

**గుంటూరు, అక్టోబరు 15, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లో సీఐడీ మరో సారి యాక్టివ్ అవుతోంది. వైఎస్ఆర్‌సీపీ హయాంలో సీఐడీ సోషల్ మీడియా కేసుల నుంచి ప్రభుత్వ పెద్దలకు అత్యంత ముఖ్యమైన మార్గదర్శి వంటి కేసుల వరకు అన్నింటినీ డీల్ చేసేది. దాదాపుగా అన్ని రాజకీయ పరమైన కేసులే. ఇతర కేసుల విచారణ సాధారణ పోలీసులు తీసుకునే వారు. ఈ కారణంగా అప్పటి




సీఐడీ చీఫ్‌లుగా పని చేసిన పీవీ సునీల్ కుమార్ తో పాటు సంజయ్ కు పోస్టింగ్‌లు లేవు. ఇద్దరిపై కేసులు నమోదయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలో తాజాగా ప్రభుత్వం మారిన తర్వాత కూడా అలంటి హై ప్రొఫైల్ కేసులు సీఐడీ వద్దకే వెళు న్నాయి. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు తెలుగుదేశం పార్టీ ఆఫీసుతో పాటు చంద్రబాబు ఇంటిపైనా దాడి జరిగింది. ఆ కేసులను అప్పట్లో పోలీసులు పట్టించుకోలేదు. కానీ ప్రభుత్వం మారిన తర్వాత దాడి జరిగింది తనపై కాబట్టి టీడీపీ నేతలు సీరియస్ గా తీసుకున్నారు. సీసీ ఫుటేజీలు, ఇతర సాంకేతిక ఆదారాలతో అరెస్టులు ప్రారంభించారు. చంద్రబాబు ఇంటిపైకి జోగి రమేష్ దాడికి వెళ్లిన కేసు కూడా వేగం పుంజుకుంది. తాజాగా హీరోయిన్ జత్వానీ కేసును కూడా సీఐడీకి అప్పగించారు.గత ప్రభుత్వ హయాంలో మద్యం , ఇసుకల పై భారీ స్కాం జరిగిందని ప్రస్తుత ప్రభుత్వం వెల్లడించింది. సీఐడీ ఈ మేరకు కేసులు పెట్టింది. మైనింగ్ వ్యవహారాలను తన చేతుల మీదుగా నడిపిన వీజీ వెంకటరెడ్డి అనే అధికారిని ?రెస్టు చేశారు. తదుపరి చర్యలు తీసుకోనున్నారు. లిక్కర్ స్కాంలో కీలకమని భావిస్తున్న మరో అధికారి వాసుదేవరెడ్డి పరారీలో ఉన్నారు. లిక్కర్ స్కామును ఇప్పటికే సీఐడీకి అప్పగిస్తున్నట్లుగా చంద్రబాబు ప్రకటించారు . ఇందులో పెద్ద ఎత్తున నగదు అక్రమ చెలామణి జరిగిందని అందుకే ఈడీకి కూడా సిఫారసు చేస్తామని చంద్రబాబు తెలిపారు. ప్రభుత్వం సీఐడీకి అప్పగిస్తున్న కేసులన్నీ రాజకీయ నేతలు, సివిల్ సర్వీస్ అధికారులకు సంబంధించినవే. వారే ప్రధాన నిందితులుగా ఉన్నారు. కనీసం పది మంది వరకూ సివిల్ సర్వీస్ అధికారులతో పాటు మాజీ సీఎం జగన్ దగ్గర నుంచి, పెద్దిరెడ్డి, మిథున్ రెడ్డి సహా పలువురు రాజకీయ నేతల పేర్లు వినిపిస్తున్నాయి. ఇవన్నీ సోషల్ మీడియా లాంటి చిన్నా చితకా కేసులు కావు. హై ప్రొఫైల్ కేసులు.. పవర్ ఫుల్ వ్యక్తులు నిందితులుగా ఉన్నారు. అందుకే సాధారణ పోలీస్ స్టేషన్లలో అయితే ఇతర కేసుల విచారణతో బిజీగా ఉండి పూర్తి స్థాయిలో దృష్టి పెట్టలేరని అందుకే సీఐడీని ఇన్వాల్వ్ చేస్తున్నారని అనుకోవచ్చు.

# కోహ్లీతో పోలుస్తూ బాబర్‌కు మద్దతు.. ఫకర్ జమాన్‌కు పాక్ క్రికెట్ బోర్డు షోకాజ్ నోటీసులు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లాండ్ తో జరగబోయే రెండు, మూడు టెస్టులకు స్టార్ బ్యాటర్ బాబర్ అజామ్ పేరు లేకపోవడం సంచలనంగా మారింది. బాబర్ ను ఎంపిక చేయకపోవడంతో పాకిస్థాన్ ఓపెనర్ ఫఖర్ జమాన్ పాకిస్థాన్ క్రికెట్ బోర్డుపై మండిపడ్డాడు. అతడిని ఎందుకు జట్టు నుంచి తప్పిస్తారని బాబర్ కు మద్దతుగా నిలిచాడు. భారత స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీతో పోలుస్తూ బాబర్ ను వెనకేసుకొచ్చాడు. దీంతో ఫఖర్ జమాన్ కు ఊహించని షాక్ ఇచ్చింది.

సెంట్రల్ కాంట్రాక్ట్‌లో ఉన్న ప్లేయర్ ఇలా సెలక్షన్ కమిటీ నిర్ణయాన్ని తప్పుబట్టడం నిబంధనల్ని ఉల్లఘించడమే అని పాక్ క్రికెట్ బోర్డు అతనికి షోకాజ్ నోటీసులు జారీ చేసింది. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు విధానాలు, ఎంపికను విమర్శించడం ద్వారా ఫఖర్ జమాన్ క్రమశిక్షణ ఉల్లఘించాడని నోటీసుల్లో పీసీబీ పేర్కొంది. ఏడు రోజుల్లోగా.. అంటే అక్టోబర్ 21లోగా ఆ నోటీసులకి సమాధానం ఇవ్వాలని ఫకార్‌ను పీసీబీ ఆదేశించింది.

ఈ నోటీసుల వ్యవహారం ఫఖర్ జమాన్, పీసీబీ మధ్య విభేదాలను మరింత పెంచే అవకాశం ఉంది. సెప్టెంబరులో కూడా ఒకసారి పీసీబీ డైరెక్టర్ తనపై వ్యవహరించిన తీరుపై ఫకార్ జమాన్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. టీ20 లీగ్ కోసం ఆటగాళ్లకు ఎన్‌వోసీలు ఇవ్వడంలో పీసీబీ ఇంటర్నేషనల్ క్రికెట్ ఆపరేషన్ డైరెక్టర్ ఉస్మాన్ వాహ్లా జాప్యం చేశారని ఫఖర్ మండిపడ్డాడు.

**ఇంగ్లాండ్‌తో రెండు టెస్టులకి పాక్ జట్టు**

షాన్ మసూద్ (కెప్టెన్), సౌద్ షకీల్ (వైస్ కెప్టెన్), అమీర్ జమాల్, అబ్దుల్లా షఫీక్, హసీబుల్లా (వికెట్ కీపర్), కమ్రాన్ గులాం, మహ్మద్ రిజ్వాన్ (వికెట్ కీపర్), నోమన్ అలీ, సైమ్ అయూబ్, సాజిద్ ఖాన్, ఆఘా సల్మాన్, జాహిద్ మహమూద్, మెహ్రాన్ ముంతాజ్, మీర్ హమ్జా, మహ్మద్ అలీ, మహమ్మద్ హురైరా

# బెంగళూరులో మ్యాచ్..న్యూజిలాండ్ క్రికెటర్‌కు సొంతగడ్డ

**హైదరాబాద్ పెన్ పవర్:** బెంగుళూరు లోని చిన్నస్వామి వేదికగా మంగళవారం(అక్టోబర్ 16) భారత్, న్యూజిలాండ్ మధ్య తొలి టెస్ట్ జరగనుంది. భారత్ స్వదేశంలో ఈ మ్యాచ్ ఆడనున్న సంగతి తెలిసిందే. అయితే ఈ మ్యాచ్ కివీస్ స్టార్ ఆల్‌రౌండర్ రచిన్ రవీంద్ర సొంత గడ్డ కావడం విశేషం. రచిన్ రవీంద్ర న్యూజీలాండ్ క్రికెట్ జట్టు తరపున ఆడుతున్నా.. ఇతడి జన్మ స్థలం బెంగళూరు. బెంగళూరు లో క్లబ్ లెవల్ క్రికెట్ కూడా ఆడాడు.ఈ మ్యాచ్ కు ముందు మీడియాతో మాట్లాడిన ఈ యువ ఆల్ రౌండర్ బెంగళూరుపై తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నాడు."నేను పుట్టి పెరిగిందంతా వెల్లింగ్టన్‌లోనే. న్యూజిలాండ్ కు చెందిన వ్యక్తి అయినప్పటికీ భారతీయ సంతతికి చెందినవాడిగా ఎంతో గర్వపడుతున్నాను. ఇప్పటికీ నా కుటుంబంలో చాలామంది ఇక్కడ ఉన్నారు. ఇక్కడ సంప్రదాయాలు, అలవాట్లు నాకు బాగా నచ్చుతాయి. చిన్న స్వామి స్టేడియంలో ఆడడం నాకు ఇదే తొలిసారి కాదు. ఐపీఎల్ లో చెన్నై సూపర్ కింగ్స్ తరపున ఆడుతున్నప్పుడు ఈ మైదానంలో ఆడాను. నా ఆట చూడడానికి మా నాన్న వెల్లింగ్ టన్ నుంచి ఇక్కడకి వస్తాడు. ఆ క్షణాలను తలచుకుంటే ఎంతో ఆనదంగా ఉంది". అని రవీంద్ర చెప్పుకొచ్చాడు.

రచీన్ నాన్న పేరు రవి కృష్ణ మూర్తి. ఇతనొక సాఫ్ట్ వేర్ ఆర్కిటెక్ట్. భారత నుంచి న్యూజిలాండ్ వలసవెళ్లిన వీరి కుటుంబం అక్కడే స్థిరపడ్డారు. క్రికెట్ మీద ఆసక్తితో రచీన్ రవీంద్ర బాగా ఆడి న్యూజిలాండ్ జాతీయ జట్టులో సెలక్ట్ అయ్యాడు. ప్రస్తుతం రచీన్ రవీంద్ర సూపర్ ఫామ్ లో ఉన్నాడు. భారత్ వేదికగా జరిగిన వన్డే వరల్డ్ కప్ లో సత్తా చాటిన



ఈ యువ ఆల్ రౌండర్ తన బ్యాటింగ్ తో తొలి సారి అందరి దృష్టిని ఆకర్షించాడు. ఈ క్రమంలో కివీస్ తరపున అన్ని ఫార్మాట్లలో చోటు దక్కించుకుని కీలక ప్లేయర్ గా ఎదిగాడు.

# నేడు భారత్-న్యూజిలాండ్ టెస్టు జరిగేనా?... ఐదు రోజులూ వర్షాలేనట!

### భారత్-కివీస్ మధ్య రేపు బెంగళూరులో తొలి టెస్టు ప్రారంభం

### నేడు,వర్షాలు కురిసే అవకాశం 90 శాతం ఉందన్న ఐఎండీ

### నిన్న వర్షం కారణంగా భారత జట్టు ప్రాక్టీస్ సెషన్ రద్దు



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత్-న్యూజిలాండ్ మధ్య (బుధవారం) బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ప్రారంభం కావాల్సిన తొలి టెస్టుకు వరుణుడు అడ్డంకులు సృష్టించేలా ఉన్నాడు. మ్యాచ్ జరిగే ఐదు రోజులూ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ పేర్కొంది. ఈ ఉదయం ప్రారంభమైన వర్షం కురుస్తూనే ఉండడంతో భారత జట్టు ప్రాక్టీస్ సెషన్ కూడా రద్దయింది.

మ్యాచ్ జరిగే మొదటి రెండు రోజులూ దాదాపు 90 శాతం వరకు వర్షం కురిసే అవకాశం ఉందని, మూడో రోజు 67 శాతం, శనివారం 25 శాతం, ఆదివారం 40 శాతం వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది.బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్ట్, టీ20 సిరీస్‌ను గెలుచుకుని మంచి ఊపుమీదున్న భారత జట్టు కివీస్‌ను కూడా సొంతగడ్డపై క్లీన్‌స్వీప్ చేయాలని ఉవ్విళ్లూరుతోంది. అదే జరిగితే ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్స్‌లో టీమిండియాకు చోటు ఖాయమవుతుంది. తొలి టెస్టు కనుక వర్షార్పణం అయితే మాత్రం ఈ విషయంలో భారత్‌కు కొంత ఇబ్బంది తప్పదు.



సురభి జ్యోతి ఈ డ్రెస్‌లో బోల్డ్ ఫ్యాషన్ స్టేట్‌మెంట్ ఇచ్చింది

# శ్రుతి హాసన్.. ఆ మూవీ నుంచి తప్పుకుందా?



ప్రగ్యా జైస్వాల్ ఈ డ్రెస్‌తో తన స్టైల్‌ని చూపించింది

**హైదరాబాద్ పెన్ పవర్:** స్టార్ హీరోయిన్ శ్రుతి హాసన్ గురించి అందరికీ తెలిసిందే. విలక్షణ నటుడు కమల్ హాసన్ వారసురాలిగా సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చినా.. తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. మొదట్లో సింగింగ్ లో తన టాలెంట్ ను నిరూపించుకున్న అమ్మడు.. ఆ తర్వాత హీరోయిన్ గా సత్తా చాటుతున్నారు. తెలుగులో పవన్ కళ్యాణ్ గబ్బర్ సింగ్ మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నారు. ఆ సినిమాలో శ్రుతి హాసన్ నటనకు విమర్శకుల నుంచి కూడా ప్రశంసలు వచ్చాయి. అయితే టాలీవుడ్ లో ఎంతో మంది స్టార్ హీరోలతో వర్క్ చేసిన శ్రుతి హాసన్.. చివరగా సలార్ మూవీలో కనిపించారు. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబోలో వచ్చిన ఆ సినిమాతో మరో హిట్ ను తన ఖాతాలో వేసుకున్నారు. ప్రస్తుతం ఆమె చేతిలో తెలుగు చిత్రాల పరంగా చూస్తే.. డెకాయిట్ మాత్రమే ఉంది. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ షనైల్ డియో తొలిసారి ఇండస్ట్రీకి దర్శకుడిగా పరిచయం అవుతున్న ఆ సినిమాలో అడవి శేష్ హీరోగా నటిస్తున్నారు. %ూశ్రీంశీ =ఝు౦% - 'సాహెూ' శ్రద్ధ పెళ్లి కబురు ఇప్పటికే ఆ సినిమా నుంచి రిలీజ్ అయిన టీజర్.. మంచి రెస్పాన్స్ అందుకుంది. మూవీపై పాజిటివ్ బజ్ క్రియేట్ చేసింది. అల్లర్లు జరిగిన ప్రాంతంలో తుపాకీ పట్టుకుని.. శ్రుతి గ్లింప్స్ లో కనిపించారు. అడవి శేష్, శ్రుతి ప్రేమించుకుని విడిపోయి మళ్లీ కలిసి దోపిడీలు చేయడం చుట్టూ సినిమా తిరుగుతున్నట్లు టీజర్ ద్వారా క్లారిటీ వచ్చింది. ఇంటెన్స్, లవ్ యాక్షన్ చిత్రంగా డెకాయిట్ తెరకెక్కిస్తున్నట్లు సమాచారం.



అయితే శ్రుతి ఆ మూవీ నుంచి తప్పుకున్నారని ప్రచారం సాగుతోంది. %ూశ్రీంశీ =ఝు౦% - తొలిప్రేమ దర్శకుడికి ఇన్నాళ్ళకు ఓ లక్కీ ఛాన్స్ డేట్స్ ఇష్యూ వల్ల శ్రుతి హాసన్ డెకాయిట్ ప్రాజెక్టు నుంచి బయటకు వచ్చినట్లు టాక్ వినిపిస్తోంది. డైరెక్టర్ షనైల్ డియో తన ఫ్యామిలీలో మెడికల్ ఎమర్జెన్సీ తలెత్తడం వల్ల రీసెంట్ గా అమెరికాకు వెళ్లారట. ఇప్పటికే ఫిక్స్ చేసుకున్న షూటింగ్ షెడ్యూల్స్ వాయిదా పడ్డాయి! దీంతో తన డేట్స్ అడ్జెస్ట్ చేసుకోలేక శ్రుతి హాసన్.. మూవీ నుంచి బయటకు వచ్చేశారని వార్తలు వినిపిస్తున్నాయి. మూవీ యూనిట్.. మరో హీరోయిన్ కోసం సెర్చ్ చేస్తున్నట్లు ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. %ూశ్రీంశీ =ఝు౦% - స్టార్ సిస్టర్స్ రాకతో ఆ షో సూపర్ హిట్ దీంతో ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ గా మారగా.. పలువురు నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. సగం షూటింగ్ అయ్యాక శ్రుతి హాసన్ మూవీ నుంచి తప్పుకుంటే నిర్మాణ ఖర్చు భారీగా పెరుగుతుందని చెబుతున్నారు నెటిజన్లు. దానికి తోడు ఆమెకు సరైన రీప్లేస్ మెంట్ దొరకడం కష్టమని అంటున్నారు. కాబట్టి శ్రుతి హాసన్ కోసం మేకర్స్ వెయిట్ చేయడమే కరెక్ట్ అని అభిప్రాయపడుతున్నారు. మరి డెకాయిట్ విషయంలో వస్తున్న వార్తలు నిజమో కాదో తెలియాల్సి ఉంది.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com